# దేవుడు తన వాక్యవిషయములో ఎన్నడైనా తన మనస్సు మార్చుకుంటాడా?

మనం మన తలలు వంచుకుందాము. ప్రియమైన ప్రభువైన యేసూ, ఒక పిలువబడిన జనముగా, లోకమునుండి ప్రత్యేకించబడినవారముగా, దేవునికి ప్రతిష్ఠించబడినవారముగా, మా స్థానమును మరియు స్థలమును, మరియు మా బాధ్యతలను మేము గుర్తించునట్లు చేయడానికి, దేవునియొక్క పురిగొల్పే శక్తియొక్క కుమ్మరింపు కొరకు గొప్ప ఎదురుచూపుతో మేము మరలా నీ నామమున కూడుకొనియున్నాము. ప్రభువా, నీ నామమునకు మహిమను మరియు ఘనతను తెచ్చునట్లు, మేము చేసే కార్యములలో లేదా మాట్లాడే సంగతులలో దేవునియొక్క ఆశీర్వాదములు మమ్మల్ని నిర్దేశించేలాగా మరియు మాకు మార్గదర్శకత్వము చేసేలాగా, ఈ రాత్రి, అనుగ్రహించుము. ఆమేన్.

2 ఈ రాత్రి తిరిగి సంఘములో ఉండుటకు మరియు ప్రియమైన ప్రజలైన మీతో ఉండుటకు నేను సంతోషిస్తున్నాను. మరియు ఇక్కడ వేడిగా ఉన్నదని నాకు తెలుసు, అయితే నేను ఇందాకే నా భార్యకు ఫోన్ చేశాను, మరి అక్కడ తొంభై ఎంతో ఉందని నేను అనుకుంటున్నాను, తొంభై-ఐదు లేదా తొంభై-ఆరు లేదా ఎంతో ఉన్నది, మరియు ఇక్కడికంటే అక్కడ ఇంకొంచెం ఎక్కువ వేడిగా ఉన్నది. కాబట్టి ఇప్పుడు నేను వేడి వాతావరణానికి అలవాటుపడుతున్నాను. అయితే, ఈ అద్భుతకరమైన ఈస్టరు సమయములో నేను ఇక్కడ ఆలయం వద్ద ఉన్నందుకు ఎంతో ఆనందిస్తున్నాను.

3 మరియు ఈ ఉదయం అంత పెద్ద, దీర్ఘకాల వర్తమానము నిమిత్తం నేను క్షమాపణ కోరుతానని నేను చెప్పలేను, అయితే నేను...అది, నేను మీ ఓపిక అయిపోయేవరకు ఉంచి మరియు పిదప ఈ రాత్రి కూడా మరలా దాని గురించి మాట్లాడాలని అనుకోలేదు—అనుకోలేదు. అయితే నేను—నేను ఆ వర్తమానమును మీకు అందజేయాలని కోరాను, మరి అది మీరు ఈ పునరుత్థానములో భాగమైయున్నారు అనే విషయమైయున్నది. చూశారా? మరియు దాని గురించి, ఇక ఎంతమాత్రము చింతించకండి, చూడండి. కేవలం దాని గురించి సంతోషించండి! దాని నుండి మిమ్మల్ని వేరు చేయగలిగేది, ఎక్కడా, ఏదియు లేదు; ఏదియు లేదు; దేవుని రాజ్యములో నిత్యత్వమునకు భద్రపరచబడియున్నాము. దేవుడు మీ మీద తన ముద్రను వేసినప్పుడే, మీరు గమ్యము వరకైయున్నారు.

4 ప్రభుత్వము ఒక పొట్లముపై ముద్రవేసినప్పుడే, రైల్వే అధికారులు తలుపు మీద ఒక ముద్ర వేస్తారు, ఆ గూడ్స్ బండి దాని గమ్యం చేరేవరకు ఎవ్వరు కూడా దాని జోలికిపోడానికి వీలులేదు.

దేవుడు ఒక మానవుడి మీద తన ముద్రను వేసినప్పుడు, మరి ఆ ముద్ర పరిశుద్ధాత్మయైయున్నాడు, ఆయన ఒక వ్యక్తిని ఆ విధంగా ముద్రించినప్పుడు, అతడు తన నిత్యమైన గమ్యమునకు వెళ్ళినట్లే. అతడు ఇకమీదట, అస్సలెన్నడూ, వెనుకకు వెళ్ళలేడు. ఎందుకనగా గుర్తుంచుకోండి, ఎఫెసీ 4:30 ఇట్లు చెప్తున్నది, “దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, ఆయన ద్వారా మీరు ఎప్పటికీ ముద్రించబడ్డారు.” చూశారా, మీరు ఎప్పటికీ ముద్రించబడియున్నారు. మీరు, పరిశుద్ధాత్మ ద్వారా, దేవుని రాజ్యములోనికి, నిత్యత్వమునకు ముద్రించబడియున్నారు. ఇప్పుడు దాని గురించి ఆలోచించండి!

5 పిదప, మీరు, దయ్యము మాటలతో మీపై దాడి చేస్తాడు, మరియు వాడు మీతో ఏవేవో చెప్తాడు, మరియు మీ మీద నేరము మోపుతాడు, మరియు—— మరియు మీరు అది కాదని మీరు అనుకునేటట్లు చేయడానికి ప్రయత్నిస్తాడు. కానీ మీరు వాడి మాటలను అస్సలు వినకండి.

6 ఇప్పుడు, మీరు మరణములోనుండి జీవములోనికి దాటియున్నారని మీకు తెలుసు. ఒకప్పుడు మీరు ప్రేమించినవాటిని, మీరు ఇకమీదట ప్రేమించడంలేదని మీకు తెలుసు. మీరు దేవునియొక్క ప్రతీ మాటను నమ్మియున్నారని మీకు తెలుసు. విఫలమవ్వకుండా...ఆయనే ఆ గొప్ప “**ఉన్నవాడు**” అనువాడైయున్నాడని విఫలమవ్వని ఋజువులతో దేవుడు సరిగ్గా మనమధ్య పనిచేయడాన్ని మీరు చూశారు. ఆయన నామములో చెప్పబడిన ఏదైనా, ఆయన నామములో ప్రవచింపబడిన ఏదైనా సరిగ్గా అది చెప్పబడిన విధంగానే జరుగడాన్ని మీరు గమనించారు. చిట్టచివరకు విజ్ఞానశాస్త్రము, వార్తాపత్రికలు, ఫోటోలు, కెమేరాలు, విలేకరులు, మిగతా ప్రతీది, దానిని గుర్తించవలసివచ్చింది. చూడండి, వారు గుర్తించగోరినా లేదా గుర్తించగోరకపోయినా, ఏలాగైనా, వారు దానిని చేసేటట్లు దేవుడు చేస్తాడు, చూశారా, అది తెలియజేయబడునట్లు చేస్తాడు.

7 ఇప్పుడు, మనం ఒక చిన్న గుంపైయున్నాము. గుర్తుంచుకోండి, ఆయన వచ్చేది ఒక పెద్ద గుంపు కోసము కాదు. “చిన్నమందా, భయపడకుడి; అది మీ తండ్రికి అభీష్టమైయున్నది...” చూశారా?

8 మనం ఒక సేవకుని అభిషేకించే విషయం కలిగియుండడానికి ముందు, నేను మీకు దిగ్భ్రాంతిని కలుగజేసే ఒక మాటను ఆనబెట్టాలనుకుంటున్నాను. మరియు ఇది చాలా షాకింగ్ విషయమైయున్నది, అయితే కేవలం మీరు తెలుసుకుంటారని చెప్తున్నాను. ఇప్పుడు, ఇది ఖచ్చితమైన సంఖ్య అని నేను చెప్పడంలేదు, అయితే నేను దీనిని మీకు ఆనబెట్టగోరుతున్నాను.

9 ఇక్కడున్న వారిలో ఎవరైనా ఎప్పుడైనా పశువులను సంకరము చేయడాన్ని చూశారో లేదో నాకు తెలియదు. మరి, అటువంటిది చేయబడాలని నేను నమ్మను, అయితే అది చేయబడుతుండగా నేను చూశాను. మరియు వారు మగదాని యొక్క వీర్యమును తీయడాన్ని నేను చూశాను, కేవలం ఒక చిన్న పంటిపుల్ల లాగా ఉన్న, ఒక చిన్న లోహముతో తాకడానికి చాలినంత తీసుకొని, మరియు దానిని ఒక చలువరాతి బిళ్ళ మీద పెట్టారు. మరియు దానిని పెద్దదిగా చేసి చూపించే ఆ అద్దాలను, వాటిని ఎన్నిరెట్లు హెచ్చించారో నాకు తెలియదు, ఆ వీర్యం కనబడేవరకు...మరి సహజమైన కన్నుతో, ఏ సాధారణమైన అద్దము గుండాయైనా మీకు అసలు ఏమీ కనబడదు. అయితే అది వంద రెట్లు లేదా నూట

యాభై రెట్లు, హెచ్చించబడినప్పుడు, ఆ ఒక్క చిన్న వీర్యపు చుక్కలో, బహుశా ఒక యాభై నుండి వంద వరకు చిన్న బీజకణములు చుట్టూరా తిరుగుతూ ఉండటాన్ని మీరు చూడగలుగుతారు. ఇంకా, వీర్యములో ఉన్నట్లే, ఆడదానిలో కూడా అంతే ఎక్కువ అండములు వస్తాయి. ఇప్పుడు, అవి ఒక దగ్గరకు తేబడినప్పుడు, ఇప్పుడు, ఏ రెండుయైతే మొట్టమొదట కలిసి మరియు అనుసంధానమవుతాయో...

10 మరి ఆ పదిలక్షలలో బ్రతుకబోవుచున్నది ఒక్కటి మాత్రమే. మీరెన్నడైనా దాని గురించి ఆలోచించారా? అవి ఒకే రకమైన బీజకణములైయున్నవి, మరియు ఒకే రకమైన అండములైయున్నవి, అవి ఒకే విధంగా ఉంటాయి, కానీ బ్రతుకబోవుచున్నది ఒకే ఒక్కటి ఉన్నది. మరియు మొట్ట మొదట ఏది అక్కడికి చేరుతుందో నిర్ధారించడం కుదరదు. ఎందుకనగా, కొన్నిసార్లు ఆ అండము, ఆ వెనుకాల ఉండవచ్చును, మరియు ఆ బీజకణము ఆ వీర్యముయొక్క మధ్య భాగములో ఉండవచ్చును, మరియు అవి ఒకదాని మీదుగా ఒకటి ప్రాకుతాయి. అది అబ్బాయా లేదా అమ్మాయా, ఎర్రని-జుట్టా, నల్లని-జుట్టా, లేదా ఇంకేమిటన్నది తెలుసుకోడానికి ఒక జ్ఞానము అవసరమౌతుంది. అది దేవునియొక్క ఎన్నికయైయున్నది. అది ఇంకొకటి అవ్వజాలదు. ఎన్నిక!

11 చివరికి ప్రకృతిసంబంధమైన జన్మలో కూడా, అది ఎన్నికయేయైయున్నది, ఆ బిడ్డ అబ్బాయా లేదా అమ్మాయా, లేదా ఎలా ఉండబోతుంది అనేదంతా ఎన్నికయేయైయున్నది. మరియు ఆ చిన్న బీజకణము ఈ చిన్న అండములోనికి ప్రాకినప్పుడు, మరియు ఆ చిన్న తోకలు రాలిపోయినప్పుడు, అది ఏమైయున్నదో దానియొక్క వెన్నుపూస తయారవుతుంది; అది ఒక జంతువో, లేదా ఒక బిడ్డయో, లేదా అదేమైయున్నదో దానిది ప్రారంభమౌతుంది. మరియు ఆ మిగతా లక్షలకొలది బీజకణములన్నీ...లక్షలకొలది అండములు, లక్షలకొలది బీజకణములు ఉన్నాయి, మరి ఒక్కటి మాత్రమే బ్రతుకుతుంది. అన్నీ ఒక్కటే రీతిగా ఉన్నాయి, కానీ ఏది బ్రతుకబోవుచున్నదో దేవుడు ముందుఏర్పాటు ద్వారా ఎన్నిక చేస్తాడు, మరియు మిగతావన్నీ చనిపోతాయి. పది లక్షలలో ఒక్కరు!

12 ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయటకు వచ్చినప్పుడు, వారందరూ ఒక్క ప్రవక్త వర్తమానమునే నమ్మారు. మోషే ద్వారా, దేవునియొక్క సూచనలను వారు చూశారు. వారిలో ప్రతియొక్కరూ వాటిని చూశారు. మరియు వారు ప్రతియొక్కరు ఐగుప్తులో నుండి బయటకు వచ్చారు, ఎర్ర సముద్రము గుండా నడిచివెళ్ళారు, మరియు మోషేను బట్టి బాప్తిస్మము పొందారు. అతడు ఆత్మలో పాడినప్పుడు, దేవుని శక్తి అతణ్ణి తాకడాన్ని ప్రతీ ఒక్కరూ చూశారు; మరియు మిర్యాము తంబురను వాయిస్తున్నప్పుడు, ఆ తీరమున అటు-ఇటు పరుగులు తీస్తూ ఉన్నారు. వారిలో ప్రతియొక్కరు, ప్రతీ రాత్రి, ఆకాశము నుండి కురిసిన తాజా, పరలోకపు మన్నాను తిన్నారు. వారిలో ప్రతీ ఒక్కరు కొట్టబడిన ఆ ఆత్మసంబంధమైన బండ నుండి త్రాగారు. మరి ఐగుప్తు నుండి బయలుదేరినది ఇరువై లక్షలమందియై యున్నారు. వాగ్దాన దేశమునకు ఎంతమంది చేరుకున్నారు? ఇద్దరు. పది లక్షలలో ఒక్కరు! వారందరూ ఏమైపోయారు? వారు నశించిపోయారని యేసు చెప్పాడు. "మీ పితరులు, ముప్పది సంవత్సరములు అరణ్యములో మన్నాను తిన్నారు, మరియు వారందరు చనిపోయారని నేను మీతో చెప్పుచున్నాను."

13 ఇప్పుడు, క్యాథలిక్కులను, ప్రొటెస్టెంటులను మరియు అందరినీ లెక్కిస్తే, ఈ రాత్రి దాదాపు ఐదువందల మిలియన్ల క్రైస్తవులుంటారు. యేసు గనుక ఆ ఎత్తబడుటలో వచ్చినట్లైతే, నేనిప్పుడే చెప్పినదాని ప్రకారంగా, ఈ రాత్రి, ఎత్తబడుటలో ఐదు వందలమంది కనబడకుండా పోతారు. మరియు దేశములన్నిటినీ పరిగణించి చెప్తున్నాను, ప్రతిరోజూ దాదాపు అంతేమంది కనబడకుండా పోతున్నారు, మరి అవి ఏమీ తేల్చబడని సంఘటనలైయున్నవి. కాబట్టి అది ఏ సమయములోనైనా కావచ్చును, చూడండి.

14 ఓ, క్రైస్తవులారా, మనము దేవునియొక్క సర్వాంగ కవచమును ధరించుకుందాము. ఆయనను సేవించడానికి, ఆయనను ప్రేమించడానికి మనకు తెలిసినదంతా చేద్దాము, మరియు ఆ గొప్ప సమయము కొరకు వేచియుందాము.

15 ఇప్పుడు, ఒక్క తరములో నుండి అనేక మిలియన్ల మంది మరియు అనేకమంది ప్రజలు బయటకు వచ్చి మరియు లోపలికి వెళ్ళబోవడంలేదు. అంతమంది——అంతమంది ఉండజాలరు.

ఇప్పుడు, గుర్తుంచుకోండి, ప్రతి దినము ఒక తరమును ముగిస్తుంది, ప్రతి దినము. "నోవహు దినములలో జరిగినట్లు, మనుష్యకుమారుని రాకడలో జరుగును, అక్కడ ఎనిమిది ఆత్మలు నీటి ద్వారా రక్షించబడ్డారు." అయితే ప్రతి దినము ఒకరికి, కొందరికి నలభై-సంవత్సరముల కాల వ్యవధిని ముగిస్తుంది. చూశారా? మరియు ప్రతి దినము, రాజ్యములో కొంతమంది ముద్రించబడుతున్నారు. ఒక దినము, ఆఖరి రోజు వస్తుంది.

మనము మన సరియైన మతిస్థిమితంలో ఉండగనే, ఇప్పుడే మనము నిశ్చయత చేసుకుందాము. మరియు సంఘములో, మరియు ప్రజల మధ్య, ఎక్కడైతే పరిశుద్ధాత్మ తననుతాను మనతో అంతగా గుర్తింపజేసుకున్నాడో అట్టి ఈ స్థలములో, ప్రతీది సరిగ్గా ఉన్నదని మనము నిర్ధారించుకుందాము, మరియు ఆయన యెదుట, సరిగ్గానే ఉండునట్లు సరిచూసుకుందాము.

16 మీరు అస్సలు ఆగకండి. ఆ పురిగొల్పే శక్తి మిమ్మల్ని లోకకార్యకలాపాల నుండి, దేవునియొక్క రాజ్యములోనికి తెచ్చేవరకు, రాత్రింబగళ్ళు, విశ్రాంతి తీసుకోకండి. మరియు నిజంగా దేవుని రాజ్యములోనికి తీసుకురాబడి మరియు దేవునియొక్క ఆత్మచేత పురిగొల్పబడినవారైన మీరు, అది ఎంత సంతోషము కదా! మనము రాత్రింబవళ్ళు ఆనంద భాష్పములతో మన మోకాళ్ళపై ఉండి, దేవుడు చేసినదానికి ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తూ ఉండవలసియున్నాము.

17 ఈ రాత్రి కూడికలో మనకు ఒక చిన్న మార్పు ఉన్నది. మనకిక్కడ ఒక చక్కని సహోదరుడు ఉన్నాడు, సహోదరుడు క్యాప్స్. అతడు నాజరీను సంఘము నుండి మన దగ్గరకు వచ్చాడు. మరియు అది సరియేనని నేను అనుకుంటున్నాను, సహోదరుడా క్యాప్స్ అంతేనా? ఈ రాత్రి చేతులుంచడం ద్వారా, మనచేత అభిషేకంచబడాలని అతడు ఆశపడుతున్నాడు.

18 ఎవరికైనా ఇవ్వడానికి మన దగ్గర పత్రములు లేవు, అయినను మనము గుర్తించబడినవారమే...మనము పత్రములను కలిగియుండవచ్చు, కానీ నిజంగా అభిషేకించబడిన ఒక దైవసేవకుడు, అతని పత్రములు పరలోకములో

ఉంటాయని మనం నమ్ముతున్నాము. చూశారా? మరియు దేవుడు అతని జీవితమును బైబిలు గ్రంథముతో గుర్తించినంత కాలం అతడు——అతడు బైబిలు ను బోధించడానికి హక్కును కలిగియుంటాడు. అదే అతని యోగ్యత పత్రములని మనము నమ్ముతున్నాము.

19 మరియు ఇప్పుడు, సహోదరుడు క్యాప్స్, నాజరీను సంఘములో అధికార పూర్వకముగా అభిషేకించబడ్డాడు, అయితే ఈ వర్తమానమును మోసుకొనివెళ్ళడానికి అభిషేకించబడుటకు, ఈ రాత్రి పెద్దలు, మరియు మొదలగువారు, అతనిపై చేతులు ఉంచాలని అతడు కోరుతున్నాడు. ఎంత ధైర్యవంతమైన కార్యము కదా!

20 నేను——నేను టుసాన్ కు వెళ్ళినప్పటి నుండి నేను సమాచారములు విన్నాను, మరి దయగలవాడైన మన నెవిల్ సహోదరునికి సహోదరుడు క్యాప్స్ సహకరిస్తున్నదాని గురించి, ఎంతో అద్భుతమైన సమాచారములు విన్నాను, మరి వారిద్దరూ ఎంతో ధైర్యవంతముగా ఆ వెలుగు క్రొవ్వొత్తిని పట్టుకొనియున్నారు. మనము సహోదరుడు నెవిల్ మీద మన చేతులు ఉంచాము, కానీ సహోదరుడు క్యాప్స్ మీద కాదు. మరియు దైవ సేవకులైనవారు, సహోదరుడు జాక్సన్ మరియు ఇతరులు, వారు ఇక్కడ ఉన్నట్లైతే, మరియు సహోదరుడు రడెల్ మరియు ఇక్కడున్న సంఘముయొక్క పెద్దలు, కేవలం కొద్ది నిమిషాలు ఇక్కడ పైకి రాగలిగినట్లైతే వచ్చి, సహోదరుడు క్యాప్స్ మీద చేతులు ఉంచాలని నేను కోరుతున్నాను. మరియు ఆ...

21 ఇప్పుడు బైబిలు గ్రంథములో, వారు దానిని ఆ విధంగానే చేశారని, మనము కనుగొంటాము, వారు వారిపై చేతులుంచి మరియు అప్పుడు వారిని వేరుగా ఉంచేవారు. మరియు తిమోతి విషయములో కూడా వారు ఆ విధంగానే చేశారు. ఇట్లు చెప్పబడినది, "నీలో ఉన్న ఈ వరము ద్వారా, మరి అది నీ అమమ్మయైన లోయి నుండి..." వారు దానిని, ఆ మనుష్యునిలో ఒక వరము ఉన్నదని గమనించారు, పెద్దలు చేతులుంచుట ద్వారా అతనికి ధృవీకరించారు.

22 ఇప్పుడు, ఎలాగైనా, కడవరి-దినపు సహోదరులు, కడవరి-దినపు-వర్షమునకు చెందిన సహోదరులు, దానిని, గందరగోళము చేశారు. ఆ విధంగా చేయడం ద్వారా, వారు అతనికి ఒక వరమును ఇచ్చారని వారు అనుకున్నారు. అలాగ కాదు, ఆ వరము ఎప్పుడో అతనిలో ఉన్నది, మరియు కేవలం దేవుడు ఎప్పుడో ఆ వరమును అతనిలో ఉంచాడని వారు నమ్మారన్నుటకు మంజూరుగా వారు అతనిపై తమ చేతులనుంచారు. మరియు చేతులుంచడం ద్వారా, దానిని వారు మంజూరు చేశారు.

23 మరియు ఎవరైతే తమ అంతరాత్మలో ఆయనయొక్క పురిగొల్పే శక్తిని కలిగియున్నారని నేను నమ్ముతున్నానో, ఈ సంఘములో అట్టి ఈ వ్యక్తులు; సహోదరులైన మీరు ఇప్పుడు ఒక్కసారి పైకి వస్తే బాగుంటుంది, సహోదరుడు రడెల్ మరియు ఇక్కడ సంఘములో ఉన్న మిగతావారందరూ, మరియు పెద్దలు మరియు చుట్టునున్న సహోదరి సంఘముల నుండి వచ్చినవారు కూడా, సహోదరుడు క్యాప్స్ పై చేతులుంచడానికి వస్తే బాగుంటుంది, తద్వారా మన మంజూరుతో, ఈ సభికుల యెదుట అతడు అభిషేకించబడి, మరియు

దేవుడతడిని పిలిచిన చోటుకెల్లా వెళ్ళి, ప్రభువైన యేసుయొక్క సువార్తను ప్రకటించడానికి పంపబడుటకైయున్నది. అతడు...

జన్మ ద్వారా, అతడు ఇదివరకే మనలో ఒకడైయున్నాడు. అతడు వర్తమానమును నమ్మాడు కాబట్టి అతడు మనలో ఒకడైయున్నాడు. అతడు వాక్యముయొక్క సత్యము కొరకు నిలబడుతున్నాడు గనుక అతడు మనలో ఒకడైయున్నాడు. మరియు చేతులుంచడం ద్వారా, సహోదరుడు క్యాప్స్, మనలో ఒకడని, మీ యెదుట, అధికారికంగా అభిషేకించబడాలని మేము కోరుతున్నాము.

మంచిది, సహోదరుడు రడెల్, సహోదరుడు క్యాప్స్, సహోదరుడు నెవిల్. సహోదరుడు జూనియర్ జాక్సన్, ఇంకా ఇక్కడున్న ఏ ఇతర దైవసేవకులైనా రండి, ఎంతమంది ఉన్నారో నాకు తెలియదు. నాకు...ఈ రాత్రి వారు వారి స్వంత కూటములను కలిగియున్నారని నేను అనుకుంటున్నాను. కాబట్టి సహోదరుడు క్యాప్స్, నేరుగా పైన ఇక్కడికి రా.

ఇప్పుడు న్యూయార్క్ నుండి వచ్చిన సహోదరుడు హంటర్ మరియు వారు ఎక్కడున్నారు, నేను...సహోదరుడు అంథోని ఎక్కడున్నాడు? వారు తిరిగి వెళ్ళారని నేను అనుకుంటున్నాను. [సహోదరుడు నెవిల్ ఇట్లు చెప్తున్నాడు, “అంథోనీ సహోదరుడు ఆ వెనుక ఉన్నాడు.”—సంపా.]

మాతో కలిసి, ఇక్కడున్న మీలో ఇంకెవరైనా గాని, ఏంటీ, మీరు ఇక్కడికి వచ్చి మరియు ఇప్పుడు మాతో కలిసి నిలబడితే మేము సంతోషిస్తాము, మనము నమ్ముతున్నామని గుర్తింపుగా అయ్యున్నది సహోదరుడు క్యాప్స్ ని...

ఇక్కడున్న మీలో సహోదరుడు క్యాప్స్ ఎంతమందికి తెలుసు? మీ చేతులను పైకెత్తండి. మంచిది, మీ చేతులను దించండి. అతడు దేవునియొక్క సేవకుడని ఎంతమంది నమ్ముతున్నారు? మీ చేతులను పైకెత్తండి. మన సహోదరునిగా, మనం అతణ్ణి ప్రేమిస్తున్నాము.

24 ఇప్పుడు అభిషేకించడం అని మనము చెప్పేదానికి ఇది ఒక ఖచ్చితమైన విధానము కాదు, అయితే ఈ జనసమూహము, నేను ఈ పాటను పాడలేను, కానీ నేను దానిని పాడటానికి ప్రయత్నించుటకు మీరు నాకు సహాయం చేయాలని నేను కోరుతున్నాను.

25 అదేమిటంటే, ఒక రోజు ఒక ప్రవక్త ఆలయంలో, బలిపీఠము దగ్గరకు వెళ్ళాడు. మరియు అతడు ఆలయంలో ఉండగా...మరి అతడు ఒక మంచి వ్యక్తిగా ఉన్నాడు, అయితే అతడు రాజైన ఉజ్జియాపై ఆనుకొనియున్నాడు, మరియు అతడు—అతడు మంచి వ్యక్తియే. కానీ అయినను, ఒక రోజు, అతడు దర్శనములోకి వెళ్ళినప్పుడు, ఆలయంలో, అతడు ముందెన్నడూ చూడని ఒకదానిని చూశాడు. అతడు, రెక్కలు కలిగియున్న దేవదూతలు, ఆలయమంతటిలో, ముందుకు వెనుకకు ఎగురుతూ, “సర్వశక్తిమంతుడైన ప్రభువైన దేవుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు!” అని కేకలు వేయడాన్ని చూశాడు. (సహోదరుడా, రండి. అవును. చూశారా?) “సర్వశక్తిమంతుడైన ప్రభువు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు!” (బెన్.)

26 మరియు అతడు చూసిన వెంటనే, ఆలయముయొక్క పునాదులు కదిలిపోయినవి. మరియు అతడు ఇట్లన్నాడు, "నాకు శ్రమ! ఏలయనగా నేను అపవిత్రమైన పెదవులు గలవాడను." అతడు ప్రవక్తయైనప్పటికినీ, అతడు తప్పు చేసినవాడని, దేవునియొక్క సన్నిధిలో అతడు గ్రహించాడు. అతడు ఇట్లన్నాడు, "నేను అపవిత్రమైన పెదవులు గలవాడను, మరియు నేను అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్య నివసించుచున్నాను."

27 మరియు దేవదూతలలో ఒకడు ఎగిరి వచ్చి, ఒక నిప్పును తీసుకొని అతని పెదవులను తాకి, "నరపుత్రుడా, ప్రవచించు!" అని అన్నాడు.

సహోదరి, నీవు కొద్దిగా, దానియొక్క రాగమునివ్వగలవా. ఈ పాట ఎంతమందికి తెలుసు? మనం, ఒక్క వచనము పాడుదాం. సరే.

నిప్పు ప్రవక్తను తాకినప్పుడు,
అది అతణ్ణి ఎంతో పవిత్రునిగా చేసినది,
"మా నిమిత్తము ఎవరు వెళ్తారు?" అని దేవుని స్వరము అడిగినప్పుడు,
అప్పుడు అతడు, "ఇదిగో ఇక్కడ నేనున్నాను, నన్ను పంపుము" అని జవాబునిచ్చాడు.

[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.]...మాట్లాడుము, నా ప్రభువా,
మాట్లాడుము, మరియు నేను త్వరగా నీకు జవాబునిస్తాను;
నా ప్రభువా, మాట్లాడుము, నా ప్రభువా మాట్లాడుము,
మాట్లాడుము, మరియు "ప్రభువా నన్ను పంపుము," అని నేను జవాబునిస్తాను.

ఇప్పుడు లక్షల కొలదిమంది పాపములో మరియు అవమానములో చనిపోవుచున్నారు,
వారియొక్క విచారకరమైన మహా రోధనను ఆలకించుము;
సహోదరుడా, త్వరపడు, వారిని కాపాడుటకు త్వరపడు;
"యజమానుడా, ఇదిగో నేను ఇక్కడున్నాను," అని త్వరగా జవాబునిమ్ము.

నా ప్రభువా, మాట్లాడుము, నా ప్రభువా మాట్లాడుము,
మాట్లాడుము, మరియు నేను త్వరగా నీకు జవాబునిస్తాను;
నా ప్రభువా, మాట్లాడుము, నా ప్రభువా మాట్లాడుము,
మాట్లాడుము, మరియు "ప్రభువా నన్ను పంపుము," అని నేను జవాబునిస్తాను.

ఇప్పుడు పెద్దలు నడచుకుంటూ వచ్చి సహోదరుడు క్యాప్స్ మీద చేతులుంచుతారు. ఇప్పుడు మనము మన తలలు వంచుకుందాము.

28 ప్రియమైన దేవా, ఆలయపు పునాదులు మరలా కదిలినవి, మరియు పులిగొల్పే జీవము యొక్క ఆత్మ మా సహోదరునిలో పనిచేయడాన్ని చూస్తున్నాము. అతడు తప్పక వెళ్ళాలని పైనుండి చెప్పబడుతున్నదని, అతడు దీనిని అనుభూతిచెందుతుండగా, దేవా, నేను ప్రార్థిస్తున్నాను. ప్రభువా,

నీయందలి పెద్దలుగా, మేము అతనిపై చేతులుంచి, మరియు అతనికి కుడిచేతి సహవాసమును ఇస్తున్నాము; మరియు మా చేతులను అతనిపై ఉంచి, దేవుని ఆశీర్వాదములను అతని మీదకు పంపుతున్నాము, తద్వారా నీవు అతని పెదవులను, అతని ఆలోచనను, అతని పూర్తి ఉనికిని అభిషేకించుటకైయున్నది. మరియు నీవు అతణ్ణి పిలిచిన ప్రతీ మూలకు మరియు ప్రతీ సందునకు అతడు ఈ సువార్తయొక్క వర్తమానమును తీసుకెళ్ళును గాక. ప్రభువా, దానిని అనుగ్రహించుము. యేసుక్రీస్తు నామములో, మేము మా సహోదరుడిని నీ సేవకునిగా, నీకు ఇస్తున్నాము. ఆమేన్.

29 నా యౌవన సహోదరుడా, "వాక్యమును ప్రకటించు." "సమయమందును ఆసమయమందును గద్దించుము; బుద్ధి చెప్పుము, సమస్తమైన దీర్ఘశాంతముతో బోధనను చేయుము." సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక.

30 [సహోదరుడు బెన్ బ్రయంట్ ఇట్లు చెప్తున్నాడు, "బ్రెన్హామ్ సహోదరుడా, నీవు నా మీద చేతులుంచుతావా? వారు నా మీద చేతులుంచగలరా? నేను అభిషేకించబడాలని కోరుతున్నాను."—సంపా.] నీవు...? నీవు అభిషేకించబడలేదని నాకు తెలియదు.

ఇక్కడ, సహోదరుడు బెన్, మన దగ్గరికి వచ్చాడు. అతడు కొంతకాలంగా బోధిస్తున్నాడని నేననుకుంటున్నాను. అయితే ఇంకను, అతడు (అతడు అభిషేకించబడ్డాడని నేను అనుకున్నాను; అందుకే నేను అతణ్ణి పైకి రమ్మని పిలిచాను.) అతడు అధికారికంగా అభిషేకించబడలేదు, లేదా అతనిపై చేతులుంచబడలేదు.

31 ఇప్పుడు, సహోదరుడు బెన్ యొక్క భార్య ఇక్కడే ఎక్కడో ఉన్నది, ఆమె ఒక ప్రియమైన వ్యక్తియైయున్నది. ఆమె ఇదివరకు ఒక స్త్రీ బోధకురాలిగా ఉన్నది. మరి ఆమెకు మరియు మన సహోదరునికి వివాహమైనప్పుడు, మరియు అతడు ఆమెను ఆలయమునకు తీసుకొనివచ్చాడు, ఆమె చూసి మరియు వాక్యమును వినినప్పుడు, మరి ఆమె చక్కని వ్యక్తిత్వముగల ఒక చిన్న స్త్రీయైయున్నది, మరైతే స్త్రీలు ఆ విధంగా చేయడం తప్పని ఆమె చూసినప్పుడు, ఆమె దానిని వదిలేసింది; మరియు అది ఆమె భర్త మీదకు వచ్చినట్లు అగుపిస్తున్నది. అది సరియైన విషయమైయున్నది. అది అపొస్తలుల ప్రకారముగా ఉన్నది. అది ఆ విధంగానే ఉండవలసియున్నది.

32 నాకు తెలిసినంతవరకు, సహోదరుడు బెన్, తన భార్యతో కలసి టేపులు తీసుకెళ్తుంటాడు. వారు మారుమూ-...ఎక్కడో-ఉన్న-స్థలాలకు వెళ్తారు, ఆ లోపల పర్వత స్థలాలలోకి, అడవులలోకి వెళ్తారు, మరి అక్కడ వారు ఈ టేపులను వినిపించి మరియు టేపులపై వివరణ ఇస్తారు. అనేకసార్లు వారు తరిమివేయబడుతున్నారు, త్రోసివేయబడుతున్నారు, వెళ్ళగొట్టబడుతున్నారు. అది జరుగుతుందని మనకు తెలిసిన విషయమే. "ఏలయనగా క్రీస్తుయేసునందు సద్భక్తితో జీవించువారందరు హింస పొందుదురు."

33 సహోదరుడు బెన్ ఇక్కడున్నవారిలో ఎంతమందికి తెలుసు? అతడు దేవుని సేవకుడని ఎంతమంది నమ్ముతున్నారు, అతని కొరకు మేము దేవుడిని అడిగే ఈ ఆశీర్వాదమునకు అర్హుడని ఎంతమంది నమ్ముతున్నారు? చూశారా, అతడొక

క్రొత్త వ్యక్తి కాదు. అతడు సంవత్సరాల తరబడి మనతో ఉన్నాడు. నాకు అతడు ఒక దీనమనస్సు గల వ్యక్తిగా తెలుసు. అతడు నావంటి వాడైయున్నాడు; అతడు చాలా పొరపాట్లు చేస్తాడు. మనమందరమూ చేస్తాము. అయితే సహోదరుడు బెన్ లో నాకు నచ్చేది ఏమిటంటే, దానిని సరిచేసుకోడానికి అతడు తన మోకాళ్ళ మీద సమీపించడానికి సిద్ధమనస్సు కలిగియుంటాడు.

మరియు అతడు, ఈమధ్యనే ఒక రోజు, *వివాహము మరియు పరిత్యాగము* పై విన్నప్పుడు, అతడు మరియు అతని భార్య విడిపోడానికి సిద్ధపడ్డారు, ఎందుకంటే అతడు ఆమెను ప్రేమించాడు, మరియు ఆమె అతణ్ణి ప్రేమించినది, కానీ వారు దేవుని వాక్యముతో సరితూగాలని కోరుకున్నారు. వాక్యము ఏమి చెప్పినదో, అదే వారికి కావాలనుకున్నారు. దేవుడు తన సేవ కొరకు, బెన్ ని మరియు అతని భార్యని ఆశీర్వదించాలని నేను ప్రార్థిస్తున్నాను.

మన సహోదరునిపై మన చేతులనుంచుదాము.

34 ప్రియమైన దేవా, మేము అతణ్ణి ప్రేమిస్తున్నామనుటకు సూచనగా, మేము మా సహోదరునిపై మా చేతులను ఉంచుతున్నాము. మరియు ప్రభువా, మేము నమ్ముతున్నది ఏమిటంటే, అతడు నీ కొరకు పని చేయడానికి, ఈ టేపులతో బయటకు పంపబడటానికి ఇష్టపడుతున్నాడు, దూర స్థలములలో కొండ ప్రజల మధ్య వాటిని వినిపించడానికి ఇష్టపడుతున్నాడు బహుశా అటువంటి స్థలములకు మాలో అనేకులు ఎన్నడూ వెళ్ళలేకపోవచ్చును, మరైనను వర్తమానము ప్రపంచమంతటికీ వెళ్ళవలసియున్నది. నీవు మా సహోదరుణ్ణి ఆశీర్వదించి, మరియు నీ ఆత్మను అతనికి దయచేయాలని మేము ప్రార్థిస్తున్నాము, మరియు అది అతని మీదకు వచ్చును గాక. మరియు ఎక్కడైతే బహుశా ఆ ఒక్క అంతరాత్మ ఆ బయట ఉండియున్నదో అటువంటి స్థలములకు వెళ్ళునట్లు అతనికి మార్గదర్శకత్వము చేయును గాక, మరియు అతడిని మరియు అతని భార్యని నిర్దేశించును గాక, మరియు ఆ ఒక్క గొర్రె లోపలికి తేబడువరకు తలుపులు మూయబడజాలవు. తొంభై తొమ్మిదితో నీవు తృప్తిచెందలేదు. ఆ... గ్రంథములో ఉన్న ప్రతీ పేరు లోపలకు తీసుకురాబడవలసియున్నది. ప్రభువా, అతణ్ణి మా సహోదరుడిగా గుర్తిస్తూ, మేము అతని మీద చేతులుంచుతుండగా, వారికి సహాయము చేయుము. అలాగే మా సహాయము మరియు అతని కొరకైన మా ప్రార్థన, అతనితో కూడా వెళ్తాయి. మరియు ప్రభువా, అతడు వెళ్ళిన ప్రతి చోటా, నీవు అతణ్ణి ఆశీర్వదించాలని మేము ప్రార్థిస్తున్నాము. యేసు నామములో. ఆమేన్.

సహోదరుడా బెన్, నిన్ను దీవిస్తున్నాను! సేవక సహోదరులుగా, మేము నీకు కుడిచేతి సహవాసాన్ని అందిస్తున్నాము. సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక.

35 [సహోదరుడు ఎర్ల్ మార్టిన్ ఇట్లు చెప్తున్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, నీవు నా మీద చేతులుంచి, ఒక సంఘకాపరిగా పనిచేయడానికి నన్ను అభిషేకిస్తావా?"—సంపా.] జాన్ మార్టిన్...["ఎర్ల్."] ఎర్ల్.

ఎర్ల్ మార్టిన్ ఎంతమందికి తెలుసు? అతడు క్రీస్తుయొక్క సేవకుడని ఎంతమంది నమ్ముతున్నారు? అతడు మన దగ్గరికి ఒక...అతడు అసలైతే,

పెంతెకొస్తు గుంపు నుండి వచ్చాడని, నేను నమ్ముతున్నాను, మరియు ఇప్పుడు అతడు సంఘకాపరిగా ఉంటూ స్వతంత్రంగా సేవచేస్తున్నాడని నేను అనుకుంటున్నాను.

36 సహోదరుడు ఎర్ల్ క్రీస్తుయొక్క ఒక నిజమైన సేవకుడిగా నాకు తెలుసు. సహోదరుడు ఎర్ల్ తో జరిగిన ఒక్క కార్యమును, మరి అనేకమైనవి జరిగాయి, కానీ ఈ ఒక్క కార్యమును మాత్రము నేను ఎన్నడూ మర్చిపోలేను. నాకు గుర్తున్నది, ఒక రాత్రి నేను టెక్సాస్ లోని డెల్లాస్ లో ఉన్నప్పుడు వారు అతనికి ఫోన్ చేశారు; లేదా అదెక్కడని నేను—నేను నమ్ముతున్నానంటే, కాదు, అది...[ఒక సహోదరి, “బ్యూమాంట్” అని చెప్పినది.—సంపా.] బ్యూమాంట్, టెక్సాస్, అవును. సహోదరి. మరియు వారు—వారు...అతని బిడ్డ మరణమౌతూ, అక్కడ ఉన్నది, మరియు ఆ బిడ్డ ఇదివరకే మరణించిందని వారనుకున్నారు. అది ఇక ఎంతమాత్రము శ్వాస పీల్చుకోవడంలేదు. మరియు ఎర్ల్ నా గదికి వచ్చాడు, నేను పడక మీద ఉండగా, అతడు ఒక తండ్రిగా, భుజములు వంచి, నా ఎదుట వంగియున్నాడు. నేను పడక మీద నుండి లేచాను; అతడు నన్ను కౌగిలించుకొని మరియు ఇట్లన్నాడు, “సహోదరుడా, నీవు దేవుని ప్రవక్తవని నేను నమ్ముతున్నాను. నేను ఎల్లప్పుడూ దానిని నమ్మాను. మరియు నీవు మాట మాత్రం పలికితే చాలు, నా బిడ్డ చనిపోయినప్పటికినీ, బ్రతుకుతుంది.” మరియు అతని బిడ్డ తిరిగి ప్రాణం పొందుకున్నది, ఇప్పుడు సజీవముగా ఉన్నది.

37 ఈ విశ్వాసులయొక్క కుడిచేతి సహవాసానికి అతడు యోగ్యుడని మీరు నమ్ముతున్నారా? [సంఘము “ఆమేన్,” అని చెప్పింది.—సంపా.]

సహోదరులారా, మనం అతని మీద చేతులుంచుతుండగా, మనం ప్రార్థించుదాము.

38 కృపగల పరలోకపు తండ్రీ, మేము మరలా, మా సహోదరుడైన మార్టిన్ మీద, చేతులుంచుతున్నాము. ప్రభువా, అతడు ఎక్కడికి వెళ్ళాలని నీవు నిర్ణయించావో అట్టి సుదూర ప్రాంతాలకు, మేము అతణ్ణి పంపుతున్నాము; అది ఎక్కడైనా గానీ, ఎక్కువమందియైనా కొద్దిమందియే అయినా, ప్రక్కదారులైనా, రాజమార్గములైనా, అవసరమైతే, కంచెలైనా, అది ఎక్కడైనా, ప్రభువా నీ ఆశీర్వాదములు అతనితో ఉండును గాక. అతనికి శుభమని చెప్పి మరియు అతనికి మా ఆశీర్వాదములను ఇస్తుండగా, మాపై ఉన్న ఆత్మ, ప్రభువా, అతనితో కూడ వెళ్ళి, మరియు కంచెలలోనూ రాజమార్గములలోనూ ఉన్న తప్పిపోయిన ఆత్మల వద్దకు అతడిని నడిపించి మరియు నిర్దేశించాలని మేము మా చేతులను అతని మీద ఉంచుతున్నాము. యేసుక్రీస్తు నామములో, మేము అతణ్ణి పంపుతున్నాము. ఆమేన్.

సహోదరుడా మార్టిన్, దేవుడు నిన్ను దీవించును గాక. ఇప్పుడు వెళ్ళుము, మరియు ప్రభువు నీకు తోడైయుండును గాక.

39 అదే ఉద్దేశ్యము కొరకా? [సహోదరుడు రిచర్డ్ సహోదరుడు బ్రెన్హామ్ గారితో మాట్లాడుతున్నాడు—సంపా.] నీ పేరు రిచర్డ్ కదా? [“అవును. రిచర్డ్ బ్లెయిర్.”] రిచర్డ్ బ్లెయిర్ ఎంతమందికి తెలుసు? అతడు దేవుని సేవకుడని ఎంతమంది నమ్ముతున్నారు? అతడు యునైటెడ్ పెంతెకొస్తు సంఘపు గుంపు నుండి వచ్చాడు.

మరియు సహోదరుడు, సహోదరుడు బ్లెయిర్, అతని కొరకైన గొప్ప పిలుపు, నాకు జ్ఞాపకమున్నది. సహోదరుడు బ్లెయిర్ నన్ను నమ్మనటువంటి సమయము, నన్ను నమ్మడానికి ఇష్టపడని సమయము నాకు గుర్తున్నది, ఎందుకంటే అతనిలో ఒక ఆత్మ పనిచేస్తూ, నేను ఒక అబద్ధికుడనని అతనికి చెప్తూ ఉన్నది. మరియు అతడు సరిగ్గా కూటములో కూర్చొనియుండగనే, పరిశుద్ధాత్మ వచ్చి మరియు దానిని బయటకు చెప్పాడు. మరియు అతడు అప్పటికే మానసిక ఒత్తిడికి లోనై కుప్పకూలిపోయే స్థితిలో ఉన్నాడు, మరియు అదే అతణ్ణి ఆ స్థితికి తెచ్చినది.

మరియు ఒక రోజు అతని ప్రియమైన భార్య నాకు ఫోన్ చేయడం నాకు గుర్తున్నది. "సహోదరుడా బ్రెన్హామ్, రిచర్డ్ చనిపోతున్నాడని నేను నమ్ముతున్నాను," అని ఆమె చెప్పింది. మరియు ఆమె దగ్గర, ఒక శాలువా ఉందని, నేను నమ్ముతున్నాను. నేను ఆమెకు చెప్పగా, ఆమె వెళ్ళి దానిని అతని మీద పెట్టినది, మరియు ప్రార్థించినది. ఇదిగో ఇప్పుడతడు ఇక్కడ ఉన్నాడు.

40 ఒక చిన్న బిడ్డ రోడ్డు ప్రమాదమునకు గురయ్యాడు, లేదా, [సహోదరుడు బ్లెయిర్, "నా కుమారుడే" అని చెప్తున్నాడు.—సంపా.] అతని కుమారుడే, రోడ్డు ప్రమాదమునకు గురయ్యాడు, మెదడుకు తీవ్రంగా గాయమవ్వడంతో, వారు ఆ బిడ్డ విషయంలో ఆశలు లేవని చెప్పారు. మరియు, ఫోనులో ప్రార్థన చేయబడటం ద్వారా కూడా, ఆ బిడ్డ బాగయ్యాడు.

సహోదరుడు బ్లెయిర్ క్రీస్తుకు ఒక నిజమైన సాక్షియని మీరు నమ్ముతున్నారా? [సంఘము, "ఆమేన్" అని చెప్తున్నది.—సంపా.] మీ ఆశీర్వాదములు అతనితో కూడ వెళ్ళాలని మీరు ప్రార్థించండి.

సహోదరులారా, అతనిపై మీ చేతులుంచండి.

41 ప్రియమైన దేవా, మా ఆదర్శవంతమైన గౌరవప్రదమైన సహోదరుణ్ణి గుర్తించడానికి చేతులుంచుతున్నాము, అతడు నీ సేవకుడైయున్నాడు, వెలుగులో నడవడానికి తన స్వంత గుంపును సైతం విడిచి వచ్చాడు. తండ్రీ, నీవు మా సహోదరుడైన బ్లెయిర్ ను దీవించాలని మేము ప్రార్థిస్తున్నాము, నీవు అతణ్ణి ఎక్కడికి పిలిచినా గానీ, ప్రభువా, అది ఏ పని కొరకైనా గానీ, అతనిపై మా చేతులుంచడం ద్వారా, మా ఆశీర్వాదములతో మరియు ఆమోదముతో మేము అతణ్ణి పంపుతున్నాము. నీ ఆత్మ సహోదరుడు బ్లెయిర్ తో కూడ వెళ్ళును గాక. ఈ లోకములో తప్పిపోయి మరియు నశించిపోతున్నవారి దగ్గరకు అతని మార్గమును నిర్దేశించుము మరియు అతడిని నడిపించుము, తద్వారా అతడు ఆ తప్పిపోయిన గొర్రెను కనుగొనుటకు సహాయపడి, అతడు దానిని తిరిగి మందలోకి చేర్చుటకైయున్నది. అది ఎక్కడైనా గాని, నీవు అతని కొరకు ఏమి కలిగియున్నా గాని, ప్రభువా, నీ ఆత్మ అతడిని నడిపించి మరియు అతని జీవిత ప్రయాణమంతటిలో అతని మార్గమును నిర్దేశించాలని మేము అడుగుతున్నాము. మేము అతని సహోదరులమైయున్నాము. అతనికి కుడిచేతి సహవాసమును అందిస్తూ, అతనితో వెళ్ళాలని మేము నిన్ను కోరుతున్నాము, యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

కుడిచేతి సహవాసము! సహోదరుడా బ్లెయర్, దేవుడు నిన్ను దీవించును గాక. మేము, వందశాతం నీతో నిలబడుతున్నాము, నీ కొరకు ప్రార్థిస్తాము

మరియు మార్గములో నీకు సహాయము చేయడానికి మేము చేయగలిగే దేనినైనా చేస్తాము. దేవుడు నిన్ను దీవించును గాక.

42 [సహోదరుడు మెర్లిన్ ఆంథోన్ ఇట్లు చెప్తున్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, నాకు కూడా అంతే, అభిషేకించబడటం కొరకైయున్నది."—సంపా.] ఏమంటున్నారు? ["అభిషేకించడం."] నీవు ఎవరవు? ["మెర్లిన్ అంథోన్."] మెర్లిన్ అంథోన్. ["నేను చర్చిలో ఉన్నాను."] ఎక్కడ? ["ఇక్కడ చర్చిలో."] చర్చిలోనా. సహోదరుడు మెర్లిన్ అంథోన్ ఎవరికైనా తెలుసా? అతడు నాకు, క్రొత్తవాడు. ["రక్షణ సైన్యముతో ఉన్నాను. నన్ను గుర్తుపట్టలేదా?"] ఓ, అవును. సహోదరుడా, నన్ను మన్నించు.

రక్షణ సైన్యము నుండి, అది నిజము, నాకు అతడు గుర్తున్నాడు. నిశ్చయంగా, ఇప్పుడు నాకు అతడు గుర్తుకొచ్చాడు. నేను...సరిగ్గా ఇందాక, ఈ సమయములో నాకు అతని ముఖము అంతగా పరిచయము ఉన్నట్లు అనిపించలేదు. అతడు ఒక దైవజనుడని ఎంతమందికి తెలుసు? [సంఘము "ఆమేన్," అని చెప్పింది.—సంపా.] దేవుడు అతనితో పనిచేస్తున్నాడని ఎంతమంది నమ్ముతున్నారు? మీ చెయ్యి పైకెత్తండి. ["ఆమేన్."] మీరు అతని కొరకు ప్రార్థన చేస్తారా? ["ఆమేన్."]

43 ఇప్పుడు, సహోదరుడా, నీవు ఒక గొప్ప ప్రజల గుంపు నుండి వస్తున్నావని, రక్షణ సైన్యము నుండి వస్తున్నావని మాకు తెలుసు, వారు గొప్ప ప్రజలైయున్నారు. అయితే, మరియు, అయితే రక్షణ సైన్యము వీధిలో గొప్ప పనినే చేస్తుంది. నాజరీనువారికైనా, పెంతెకొస్తు సంఘానికైనా, లేదా రక్షణ సైన్యముకైనా, లేదా వారిలో ఎవరికైనా వ్యతిరేకముగా మనము ఏమీ చెప్పలేము; వారు మన సహోదరులైయున్నారు. అయితే, మీరు చూడండి, సాక్ష్యాత్తు మనము జీవిస్తున్న ఈ ఘడియ కొరకైన ఈ ఘనమైన వర్తమానమును మోసుకొనిపోయే సాధనములుగా మనము ఉన్నామని మనము నమ్ముతున్నాము. మాతో కలసి నీవు దానిని చేయాలనుకుంటున్నావా? [సహోదరుడు ఆంథోన్, "ఆమేన్" అని చెప్తున్నాడు.—సంపా.]

మనము మన సహోదరుని మీద చేతులు ఉంచుతుండగా మన తలలు వంచుకుందాము.

44 ప్రియమైన పరలోకపు తండ్రి, పిలచువాడవు నీవే. వారు నమ్మగలుగునట్లు, వాక్యమును పురిగొల్పేవాడవు నీవే. మరియు నీవు అతనితో ఉన్నావని మరియు అతనికి సహాయము చేస్తావని మేము నమ్ముతున్నట్లుగా ఆమోదము తెలుపుతూ, మేము మా సహోదరుని మీద మా చేతులను ఉంచుతున్నాము. మేము అతనితో మా ఆశీర్వాదములను పంపుతున్నాము, మేము మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని మరియు ఇప్పుడు దేవునియొక్క కృప ద్వారా, మా హృదయాలలో పురిగొల్పే శక్తిని కలిగియున్నామని నమ్ముతున్న మేము, మేము మా సహోదరునిపై మా చేతులనుంచి మరియు మా ఆశీర్వాదములతో అతణ్ణి పంపుతున్నాము, తద్వారా ప్రభువా, అతడు ఎక్కడికి వెళ్ళడానికి నీవు నిర్ణయించావో భూమి మీదనున్న అట్టి ప్రతీ సందుయొద్దకు, నీవు అతణ్ణి నడిపించి మరియు మార్గదర్శకత్వము చేసి మరియు మార్గమును నిర్దేశించుటకైయున్నది. నీ ఆత్మ అతనితో కూడా వెళ్ళి అతనికి ఆరోగ్యమును మరియు బలమును, మరియు

అతని పరిచర్యలో జయమును అనుగ్రహించును గాక, ఏలయనగా యేసుక్రీస్తు నామములో మేము అతణ్ణి పంపుతున్నాము. ఆమేన్.

45 సహోదరుడా, దేవుడు నిన్ను దీవించునుగాక. అదే కుడిచేతి సహవాసమైయున్నది, మీకు తెలుసు కదా, సహోదరులారా అతనితో కరచాలనము చేయండి, సహోదరులారా ఆ విధంగా చేయండి. కావున అది మీ...మంచిది, ప్రభువు మీ అందరినీ దీవించును గాక.

46 [సహోదరుడు క్యారెల్ ఇట్లు చెప్తున్నాడు, "నేను——నేను అసలు, అధికారికంగా ఎన్నడూ అభిషేకించబడలేదు. వారికి చేసినట్లే, యేసు నామములో, మీరు నాపై చేతులు ఉంచాలని నేను కోరుతున్నాను."——సంపా.] మీరు, మీరు కోరినట్లే. మరియు మీది...["అభిషేకించబడవలసిన సమయమిది, మరియు వారికి చేసినట్లే చేయండి."] ఇప్పుడు మీ పేరు ఏమిటి? ["సహోదరుడు క్యారెల్, సిన్సినాటి నుండి వచ్చాను."] సహోదరుడు క్యారెల్.

[సహోదరుడు క్యారెల్ ఇట్లు చెప్తున్నాడు, "నేను ఒక అభిషేకించబడిన సేవకుడను, కానీ స్త్రీలను బోధకులుగా అభిషేకిస్తున్న ఆ సహోదరునితో నేను ఏకీభవించలేకపోయాను, మరియు నేను దానినుండి విడిపోవలసి వచ్చినది."——సంపా.]

ఇతడు సిన్సినాటి నుండి వచ్చిన సహోదరుడు క్యారెల్ అయ్యున్నాడు. సహోదరుడు క్యారెల్ ఎవరికైనా తెలుసా, పైకెత్తండి...సిన్సినాటి నుండి వచ్చాడు గనుక, ఎవరికైనా తెలుసని, నేను అనుకోవడంలేదు. అతడు ఇదివరకు ఒక గుంపుతో ఉన్నాడని, మరియు ఆ గుంపువారు స్త్రీ బోధకులను అభిషేకిస్తారని అతడు చెప్తున్నాడు. అతడు దానిని సహించలేకపోయాడు, మరియు అతడు వారినుండి విడిపోవలసివచ్చింది.

మిషినరీ బ్యాప్టిస్టుల నుండి నేను సరిగ్గా అలాగే విడిపోయాను. డాక్టర్ రాయ్ E. డేవిస్, అతని గురించి ఎంతమంది విన్నారు? నిశ్చయంగా, మీరు విన్నారు, చూడండి. అతడు కొందరు స్త్రీ బోధకులను అభిషేకించగోరాడు, మరియు నేను ఇట్లు చెప్పాను, "లేదు, అయ్యా. ఒక పెద్దగా," నేను ఇట్లన్నాను, "విషయం ఎరిగియుండి, నేను దానిని చేయలేను. అది దేవుని వాక్యమునకు వ్యతిరేకమైయున్నది."

47 సహోదరుడా క్యారెల్, నీవు నాకు తెలియదు. అయితే నీ సాక్ష్యమును బట్టి మరియు నీవు నిలబడిన సత్యమును బట్టి...ఆ స్త్రీలకు వ్యతిరేకంగా మనకేమీ లేదు. వారు సహోదరీలైయున్నారు. మనము వారిని ప్రేమిస్తున్నాము. అయితే వారి స్థానము వారికి ఉన్నది, మరియు వారు అక్కడే ఉండాలని మనము నమ్ముతున్నాము. చూశారా? మరియు వారు తమ పురుషునికి ప్రియమైనవారని, ఒక సాటియైన సహాయమని మనము నమ్ముతున్నాము. మరియు ఏ విధంగా కూడా...దేవుడు ఒక పురుషునికి ఇచ్చినవాటిలో, రక్షణ తర్వాత, వారే అత్యంత గొప్ప బహుమానమైయున్నారని మనము అనుకుంటున్నాము. కానీ దేవుని వాక్య ప్రకారముగా, వేదిక మీద ఆమెకు ఎటువంటి స్థానము లేదు. దానిని ఆధారము చేసుకొని, మరియు దేవునియందు నీకున్న విశ్వాసమును బట్టి, ఒక సహవాసముగా, మాతో కలసి వచ్చుటకు, మేము నీ మీద చేతులుంచుతున్నాము.

మన చేతులను అతని మీద ఉంచుదాము.

48 మా ప్రియమైన పరలోకపు తండ్రి! ఈ యవ్వనస్థుడు, సరిగ్గా ఇతనికి ఎలా అనిపిస్తుందో నేను ఊహించగలను. ఒక నిజమైన సత్యము కారణముగా అతడు త్రోసివేయబడ్డాడు. అదేమిటంటే, "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, ప్రతి మాటవలన జీవించును." కాబట్టి మేము అతని మీద చేతులను ఉంచి, అతని మీద మా ఆశీర్వాదములు ఉంచుతున్నాము. ప్రభువా, నీవు అతణ్ణి ఎక్కడికి పంపుతావో అక్కడికి అతని జీవిత ప్రయాణమంతటిలో, అతణ్ణి నీ ఆత్మ నడిపించి, అతనికి మార్గదర్శకత్వము చేసి మరియు అతని మార్గమును నిర్దేశించును గాక. మేము అతని కొరకు ప్రార్థిస్తున్నామని, మరియు అతనికి సహాయకరంగా ఉంటామని, మరియు అతడు సత్యము కొరకు నిలబడినంతకాలం అతనికి సహకరిస్తామని అతడు తెలుసుకొనును గాక. ప్రభువా, దానిని అనుగ్రహించుము. యేసుక్రీస్తు నామములో, మేము అతణ్ణి పంపుతున్నాము. ఆమేన్.

సహోదరుడా క్యారెల్, దేవుడు నిన్ను దీవించును గాక.

నీపై వివిధమైన వారు, చేతులుంచారు. మీరందరు దాని నిమిత్తం కుడిచేతి సహవాసముగా మీ చేతులను అందించండి.

49 ఇక్కడున్న, సహోదరుడు రడెల్, ఇక్కడ సంఘములో ఎన్నడూ అధికారికంగా అభిషేకించబడలేదు. చేయగలరా...సహోదరుడు రడెల్ ఎంతమందికి తెలుసు? [సంఘము "ఆమేన్," అని చెప్తున్నది.—సంపా.] అతడు మనందరికీ తెలుసు. అతడు ఒక దైవజనుడని ఎంతమందికి తెలుసు? ["ఆమేన్."]

ప్రియమైన పరలోకపు తండ్రీ, లోతైన, బురద నీళ్ళగుండా వెళ్ళిన ఈ సహోదరునిపై నీ పెద్దలుగా చేతులుంచుతున్నాము. అతని సంఘ సమూహము పడిపోవడాన్ని అతడు చూశాడు. అటువంటి ప్రతీది జరుగడాన్ని అతడు చూశాడు, మరైనను నమ్ముతున్నాడు. అయినా గాని...?...మేము మా చేతులను అతనిపై ఉంచి, మరియు మా ఆశీర్వాదములను అతనికి అందజేస్తున్నాము. ప్రభువా, వాక్యముతో, అతణ్ణి బలముగా అభిషేకించి, మరియు ప్రభువా, భూమి మీదనున్న ప్రతీ మూలకు అతణ్ణి పంపించుము!...?...అతనిపై ఉండి మరియు అతనికి సహాయం చేయుము. మరియు యేసుక్రీస్తు నామములో, అతణ్ణి పంపించుము. ఆమేన్.

50 సహోదరుడా రడెల్, నీకు ఎల్లప్పుడూ మా కుడిచేతి సహవాసము ఉన్నది. సహోదరుడు రడెల్ నాకు తెలుసు. నా స్వంత కుమారుని లాగానే—లాగానే అనిపిస్తాడు. అతని తండ్రి మరియు నేను, ఇంకా అతని తల్లి, ఎంతో కాలంగా ఒకరినొకరము ఎరిగియున్నాము. మరియు సహోదరుడు రడెల్ ఒక దేవుని సేవకుడని నాకు తెలుసు. నేను అతనితో కలిసి సేవ చేశాను. సహోదరుడా రడెల్, దేవుడు నిన్ను దీవించును గాక.

51 అతని పేరు ఏమిటి? సహోదరుడా, నీవు ఎవరవు? [ఎవరో ఇట్లు చెప్తున్నారు, "సహోదరుడు మార్టిన్ కి బావ-మరిది."—సంపా.] సహోదరుడా మార్టిన్, నీకు అతడు తెలుసా, సహోదరుడా మార్టిన్?

నీ పేరు ఏమిటి? [ఆ సహోదరుడు, "రివరెండ్. మెక్ కోమస్" అని చెప్పాడు.—సంపా.] సహోదరుడు మెక్ కోమస్. అతడు ఇక్కడ ఎవరికీ

తెలియదని నేను అనుకుంటున్నాను, కానీ అతడు ఒక...అవును, ఇక్కడున్న ఈ వ్యక్తికి, సహోదరుడు టైలర్ కి అతడు తెలుసు. మరియు అతడు... అతడు సువార్తను మోసుకొనిపోవు సాధనముగా ఉండునట్లు, అతనిపై చేతులుంచబడాలని అతడు వచ్చాడు. సహోదరుడు మెక్ కోమస్, నీవు ఎక్కడ నుండి వచ్చావు, సహోదరుడా మెక్ కోమస్? [రాక్ ఫోర్డ్, ఇల్లినాయిస్."] రాక్ ఫోర్డ్, ఇల్లినాయిస్. ["మీరు గడచిన వారము, లేదా పోయిన సోమవారము రాత్రి, మా యింటికి ఫోన్ చేసి, మరియు నా భార్య కొరకు ప్రార్థించారు."] ఓ, అది నిజమేనా? టుసాన్ నుండి కదా. ["ఆరిజోనాలోని, టుసాన్."] ఓ, ఇప్పుడు నాకు ఆ ఫోను గుర్తుకొచ్చినది. ["మరుసటి ఉదయమున ఆమె లేచినది."] ప్రభువుకు స్తోత్రము!

[సహోదరుడు మార్టిన్ సహోదరుడు బ్రెన్హామ్ గారికి ఏదో చెప్పాడు—సంపా.] ఏమంటున్నారు? ["ఆమె నా చిన్న చెల్లియైయున్నది."] నీ చెల్లి. ["ఇప్పుడు ఆమె ఇక్కడున్నది. ఇదివరకు పక్షవాతముతో ఉన్నది."] అయితే, ఆమె ఇప్పుడు ఇక్కడ ఉన్నది, ఈ మధ్యనే ఒక రాత్రి, టూసాన్ నుండి, ఫోన్ ద్వారా, ఆమెకు ప్రార్థన చేయబడినది. ["పక్షవాతముతో ఉన్నది."] పక్షవాతం...["ఆమె పక్షవాతముతో ఉండియున్నది, మరియు ఆమె ఇప్పుడు ఇక్కడున్నది."] కొన్ని రాత్రుల క్రితము, ఆమె పక్షవాతముతో ఉన్నది, మరియు ఇప్పుడు ఆమె ఇక్కడ ఉన్నది. స్నేహితుడా, సహోదరుడు మార్టిన్ కు అది తెలుసు. అతడు వర్తమానమును మోసుకెళ్ళాలని అనుకోవడంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు!

మన సహోదరునిపై మనము చేతులుంచుదాము.

52 ప్రియమైన దేవా, ఈ మిగతావారితో కలసి, నీ సేవకునిపై, నేను చేతులుంచుతున్నాను, మరియు అతనికి కుడిచేతి సహవాసమును ఇస్తున్నాను, దేవునియొక్క ఆశీర్వాదముల కొరకు ప్రార్థిస్తున్నాను...?...తద్వారా నీవు అతడిని నియమించిన చోటుకు అతడు వెళ్ళును గాక. నీ ఆశీర్వాదములు అతనిపై ఉండి, అతనికి మార్గదర్శకత్వము చేసి మరియు అతని మార్గమును నిర్దేశించును గాక, యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

నా సహోదరుడా నీకు, మరియు నీతో ఉన్నవారికి, కుడిచేతి సహవాసమును అందిస్తున్నాము. దేవుడు నీకు తోడైయుండును గాక.

53 [ఎవరో ఇట్లంటున్నారు, "సహోదరుడా బ్రెన్హామ్?"—సంపా.] చెప్పండి, సహోదరుడా? ["దీనిని కోరుకుంటున్న మరొక్కరు ఉన్నారు."] మంచిది, అయ్యా. ఇతడు ఎవరని నేను అనుకుంటున్నానంటే...["సహోదరుడు డారిస్."] సహోదరుడు డారిస్. నాకు...["సహోదరుడు ఎర్ల్ మరియు సహోదరుడు బ్రూయర్ నాకు తెలుసు."] ఈ వ్యక్తి సహోదరుడు డారిస్ అయ్యున్నాడు. సహోదరుడా, నీవు ఎక్కడనుండి వచ్చావు? ["బ్లాక్ రాక్, ఆర్కాన్సాస్."] బ్లాక్ రాక్, ఆర్కాన్సాస్. సహోదరుడా...["సహోదరుడా, అతడు నాకు తెలుసు."]...అతడు తెలుసు. ఇక్కడ ఇంకెవరో తెలుసని, చెప్పాడని, నేను నమ్ముతున్నాను...సహోదరుడు బ్రూయర్. ఈ ఉదయం, నేను వారిని కలిసానని నేను అనుకుంటున్నాను. మరియు—మరియు సహోదరి వేల్, సహోదరుడు వేల్ అని నేను అనుకుంటున్నాను, మరియు అతణ్ణి ఎరిగినవారిని, మరియు అతణ్ణి దైవజనుడిగా, దేవుని సేవకునిగా ఎరిగినవారిని కలిశాను. అద్భుతం!

54 మంచిది, ఇప్పుడు, నా ప్రియమైన సహోదరుడా, వర్తమానమును మోసే సాధనముగా ఉండడానికి, మేము నీ వెనుక నిలబడతామని, మేము చేయగలిగిన ప్రతిదానిని చేస్తామని నీవు తెలుసుకోవాలని మేము కోరుతున్నాము. దేవుడు నీవు ఎక్కడికి వెళ్ళడానికి నియమించాడో అట్టి భూదిగంతముల వరకు నీవు కూడా ఈ వర్తమానమును మోసుకొనివెళ్ళాలని, మేము నీ కొరకు ప్రార్థిస్తూ ఉంటాము.

మన సహోదరుడైన డారిస్ పై మన చేతులుంచుదాము.

ప్రియమైన దేవా, కుడిచేతి సహవాసమును అతనికి అందిస్తూ, మేము మా సహోదరునిపై మా చేతులను ఉంచుతున్నాము, మరియు నీవు అతణ్ణి అభిషేకిస్తావని, యేసుక్రీస్తు నామములో అతడిని పంపుతున్నాము. మరియు...?...కుడిచేతి సహవాసమును అతనికి ఇస్తున్నాము!...?...మరియు నీ ఆత్మ అతనితో కూడా వెళ్ళి, మరియు యేసుక్రీస్తు నామములో అతనికి మార్గదర్శకత్వము చేసి మరియు అతని మార్గమును నిర్దేశించును గాక. ఆమేన్.

సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక.

55 ఇప్పుడు, సహోదరుడు అంథోని, అని నేను అనుకుంటున్నాను. సహోదరుడు అంథోని మీలో చాలా మందికి తెలుసు. ఇక్కడ మనతో అతడు చాలాకాలము నుండి ఉన్నాడు. స్వయంగా నేను కూడా, అతణ్ణి క్రీస్తుయొక్క సేవకునిగా ఎరిగియున్నాను. అతడు సమర్పణగల యౌవనస్తుడని నేను నమ్ముతున్నాను. అధికారికంగా అతనిపై ఎన్నడూ చేతులు ఉంచబడలేదు. స్నేహితులారా, ఇది జరుగుతుందని అతనికి తెలియదు. చూశారా? అయితే ఇప్పుడిది మరెప్పటివలెనే అనుకూల సమయమైయున్నది. కాబట్టి మనము సహోదరుడు అంథోని పైన చేతులుంచి మరియు అతనికి కుడిచేతి సహవాసమును ఇవ్వబోతున్నాము. అభిషేకించడమనేది దేవుడే చేయవలసియున్నది. ఇది కేవలం అతనికి, మరియు మీకు తెలియజేయడానికై యున్నది, అదేమిటనగా మేము ఈ సహోదరుణ్ణి నమ్ముతున్నాము మరియు ఇతణ్ణి ప్రేమిస్తున్నాము, మరియు వర్తమానములో, అతడు మనలో ఒకడైయున్నాడు. దేవుని ఆశీర్వాదములను అతడు పొందుకోవాలని మేము కోరుతున్నాము, మరియు దానినే అతని కొరకు మేము అడుగుతున్నాము. సహోదరుని పైన, మనము మన చేతులను ఉంచుతుండగా, మనము ప్రార్థించుదాము.

56 ప్రియమైన దేవా, ఇటలీకి చెందిన, నీయొక్క దీనమైన ఈ చిన్న సేవకుడు, ప్రభువా, అతనిపై చేతులుంచబడుటకు, ఈ రాత్రి వస్తున్నాడు, మరియు సంఘము నుండి, అధికారికంగా కుడిచేతి సహవాసము అతనికి అందించబడినది. ప్రభువా, నీ గొప్ప శక్తి ఈ యవనస్థుడిని భూమిలో నీవు అతడిని పిలచిన భాగమునకు మరియు సందు సందుకు పంపును గాక. మరియు అతడు వెళ్ళి ఆ ప్రజలను పాపము నుండి మరియు వ్యాధి నుండి విడిపించును గాక, మరియు ప్రభువా, అతని జీవిత దినములన్నిటను, నిన్ను సేవించును గాక. నీవు అతడిని నడిపించి, మార్గము చూపించుదువు గాక. మేము అతణ్ణి పంపుచుండగా, మా ఆశీర్వాదములు అతనితో ఉండును గాక, యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

దేవుడు నిన్ను దీవించును గాక.

57 [ఎవరో బ్రెన్హామ్ సహోదరుడితో మాట్లాడుచున్నారు—సంపా.] హహ్? ఓ, నాకు తెలియదు. మనము టెలిఫోను అనుసంధానములో ఉన్నాము; ఒక నిమిషముకు యాభై సెంట్లు. కోరినవారు ఇంకెవరైనా ఉన్నారా...

సహోదరులారా, పైకి వచ్చి మీరెవరని, మీ పేరులను చెప్పండి, సరిగ్గా పైన ఇక్కడున్న మైక్రోఫోన్ లో చెప్పండి. వారితో చెప్పండి. [ప్రతీ సహోదరుడు తన పేరును చెప్తున్నాడు, "ప్యాట్ టైలర్," "క్లాడ్ బోగస్," "డేల్ పాటర్," "...?... హేనసే," "జేమ్స్ హ్యూమ్స్," "ఎర్ల్ హార్నర్."—సంపా.] వారేనా? [ఎవరో ఇట్లు చెప్పారు, "అవును."] నా సహోదరులు.

ఈ మనుష్యులు, ఈ వర్తమానము దేవుని వాక్యము నుండియైన సత్యమని మీరు నమ్ముతున్నారా? [ఆ సహోదరులు "ఆమేన్" అని చెప్పుచున్నారు.—సంపా.] మీరు మీ హృదయమంతటితో దానిని నమ్ముతున్నారా? ["ఆమేన్."] మంచిది. మీకు ఆశ ఉన్నదా, మరియు మేము మీ మీద చేతులుంచితే...మేము మీతో ఉన్నామని మీరు తెలుసుకోవాలని మేము కోరుతున్నాము, మరియు మీకు సహాయము చేయడానికి మేము చేయగలిగిన దేనినైనా మేము చేస్తాము.

మరియు ఇప్పుడు నేను వారిమీద కూడా చేతులుంచడానికి, సహోదరులైన మీరు, సరిగ్గా ఇక్కడ పైకి రావాలని నేను కోరుతున్నాను. మనము వారి మీద చేతులను ఉంచుతుండగా, మనమందరము తలలు వంచుదాము.

ప్రియమైన దేవా, ఇక్కడ ఒక గుంపు పురుషులు ఉన్నారు. దేవుని కుమారుడైన, యేసుక్రీస్తు నామములో, నేను వారిలో ప్రతి ఒక్కరిపై నా చేతులను ఉంచుతున్నాను. మరియు సేవకులుగా ఉండటానికి వారిని పిలిచిన నీవు, ప్రభువా, వారి జీవితమంతా, వారు దానిని బోధించులాగున, మరియు...?... సర్వసృష్టికి సువార్తను ప్రకటించులాగున చేయుదువు గాక. మేము వారికి కుడిచేతి సహవాసమును ఇస్తున్నాము, మరియు ప్రభువా, నీ దీవెనలు వారితో ఉండాలని, మేము వారిని దీవిస్తుండగా, మా దీవెనలను పంపమని మేము ప్రార్థిస్తున్నాము. వారిని ఎక్కడికి వెళ్ళడానికి నీవు పిలిచావో భూమి మీదనున్న అట్టి ప్రతీ మూలకి అవి వెళ్ళును గాక. నీవు వారిని పిలిచిన పరిధిలో వారు పనిచేసి నిన్ను సేవించుదురు గాక. వారు ధైర్యముగా మరియు నిజమైన దేవుని సేవకులుగా ఉందురు గాక. ప్రభువా, దానిని అనుగ్రహించుము. మరియు మేము దీనిని యేసుక్రీస్తు నామములో అడుగుతున్నాము.

58 సహోదరులారా, మీలో ప్రతియొక్కరిని, దేవుడు దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. సహోదరుడా హ్యూమ్స్, దేవుడు నిన్ను దీవించును గాక. మీలో ప్రతియొక్కరికి, ప్రభువు తోడైయుండును గాక.

క్రైస్తవ ప్రేమలో మన హృదయాలను
కట్టియుంచే బంధము దీవించబడును గాక;
ఒక్క రకమైన స్వభావము గలవారి సహవాసము
ఆ పైనున్న దానివలె ఉంటుంది.

59 ఆయన అద్భుతమైనవాడు కాడా? ఈ రాత్రి వారిపై చేతులుంచబడటానికి ఇక్కడ ఎంతమంది సేవకులు ఉన్నారో, అసలు ఆలోచించండి!

60 మనము ఈ టెలిఫోను అనుసంధానములో ఉన్నామని నాకు తెలియదు. దాని విషయమై అక్కడున్నవారు నన్ను క్షమించగలరు; నాకు అది తెలియదు. చూశారా? వారు ఈ రాత్రి ఈ చిన్న వర్తమానముకు ఫోన్ అనుసంధానము ఇవ్వబోతున్నారని నాకు తెలియదు. అయితే మనము...

61 ఇప్పుడు మనము వాక్యమును చదివి ప్రార్థన చేద్దాము, మరియు నేను దేనిని మీకు అందించాలని పరిశుద్ధాత్మ కోరుతున్నాడని నాకు అనిపిస్తున్నదో నేరుగా అట్టి ఈ వర్తమానములోకి వెళ్దాము.

62 మరియు ఇప్పుడు మనము...పాఠ్యాంశము కొరకు తీస్తుండగా, ఒక్క క్షణములో నేను దానిని ప్రకటన చేస్తాను. మనము సంఖ్యాకాండము 22వ అధ్యాయము, 31 వ వచనమునకు త్రిప్పుదాము, సంఖ్యాకాండము 22:31, ఒక అంశము కొరకైయున్నది. మీరు దానిని తీస్తుండగా, మీరు చదవాలనుకుంటే, దానిని చదవండి, లేదా దానిపై గురుతు పెట్టుకోండి.

63 నేను మరలా మిమ్మల్ని చూసేంతవరకు, మీరు నన్ను జ్ఞాపకముంచుకోవాలని నేను కోరుతున్నాను, అది ప్రభువు చిత్తమైతే, ఈ ఎండాకాలంలో అవుతుందని, నేను ఆశపడుతున్నాను. మరియు ఏదైనా జరిగి, నేను విదేశాలకు వెళ్ళనట్లైతే, నేను తిరిగి వస్తాను. అయితే ఇదంతా జరిగిన విధానమును బట్టి, మమ్మల్ని ఏ మార్గంలో పంపాలని స్వయంగా తానే ఎన్నుకున్నాడో, ఆ మార్గములోనే పరిశుద్ధాత్మ మమ్మల్ని పంపబోతున్నాడని మేము నమ్ముతున్నాము. మరియు ఆ విధంగానే మనము దానిని చేయగోరుతున్నాము. ప్రభువు దీవించును గాక!

64 తండ్రీ, మేము నీ వాక్యమును చదవబోతున్నాము. మా గ్రహింపు కొరకు నీవు దీనిని ఆశీర్వదించి మరియు అభిషేకించవా, యేసుక్రీస్తు నామములో మేము అడిగాము. ఆమేన్.

65 సంఖ్యాకాండము, 22వ అధ్యాయము 31వ వచనము.

> *మరియు **యెహోవా** బిలాము కన్నులు తెరచెను గనుక, దూసిన ఖడ్గము చేతపట్టుకొని, త్రోవలో నిలిచియున్న **యెహోవా** దూతను అతడు చూచి: తలవంచి, సాష్టాంగ నమస్కారము చేసెను.*

66 ఇప్పుడు, ఈ పఠనములో, మరి దీని చుట్టూ ఒక సందర్భ విషయమును కట్టడానికి, నేను ఈ అంశమును తీసుకొనగోరుతున్నాను: *దేవుడు తన వాక్యవిషయములో ఎన్నడైనా తన మనస్సు మార్చుకుంటాడా?*

67 మరి అది ఒక కీలకమైన పాఠ్యభాగమైయున్నది, మరియు అది మనము గ్రహించవలసిన ఒక గొప్ప సత్యమైయున్నది. దేవుడు ఏదైనా చెప్పి మరియు పిదప, "నేను దానిని చెప్పినందుకు నన్ను మన్నించండి," అని చెప్పగలడా? దేవుడు దానిని పలికిన తర్వాత, తన మాటను వెనుకకు తీసుకోగలడా?

68 ఇప్పుడు, ఇక్కడ ఈ వాక్యభాగము, నేను ఈ వాక్యభాగమును ఎన్నుకోడానికి కారణమేమిటంటే, ఇది బైబిలు గ్రంథములోని ఎటువంటి ఒక ప్రకటన అంటే, దేవుడు తన మనస్సు మార్చుకుంటాడని చూడటానికి, లేదా చెప్పడానికి ప్రయత్నిస్తున్న, ఒక పాఠకునికి; బైబిలు గ్రంథములో నాకు తెలిసిన వేరే ఏ చోటు కంటే, ఇదియే ఆయన తన మనస్సు మార్చుకున్నాడు అన్నట్లుగా ఉండే చోటుయైయున్నది, ఎందుకనగా బిలాముతో ఆయన ఒక విషయమును చెప్పి

మరియు తర్వాత అతనితో మరొకటి చెప్పాడు. మరియు ఇప్పుడు, అనేకులు బిలామును కేవలం, ఓ, ఒక సోదెగాడిగానో లేదా మరొకటిగానో చేయడానికి ప్రయత్నించారు. అయితే బిలాము ఒక సోదె చెప్పువాడు కాదు. అతడు ప్రభువుయొక్క ప్రవక్తయైయున్నాడు.

69 ఇప్పుడు, మనము మొదటిగా, వర్తమానముయొక్క క్లుప్త వివరణలను చూస్తాము. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి, పాలస్తీ-...పాలస్తీనాకు వెళ్తూ, తమ ప్రయాణములో ఉన్నారు. మరియు ప్రభువు వారితో ఉన్నాడు, మరియు వారు...ఇశ్రాయేలీయులకు ఎదురొచ్చిన ప్రతీ శత్రువు మార్గములో నుండి తీసివేయబడ్డారు, ఏలయనగా వారు ఆయన ఆజ్ఞకు విధేయులై నడచినంతకాలం, వారికి ముందుగా పెద్ద కందిరీగలను పంపి శత్రువును తరిమివేస్తానని దేవుడు చెప్పాడు. ఆ పని ఎన్నడూ కష్టముగా అనిపించలేదు. ఆ దినపు ఉన్నత దేహులైన, అమాలేకీయులు, ఇశ్రాయేలీయులకు అసలు లెక్కకు రాలేదు. మరి వీరు శరీరరూపములో చిన్నవారైయున్నారు, అయినా గాని వారు **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అనేదానిలో నడుస్తూ ఉన్నారు. కాబట్టి ఎదురున్నది ఏమైనప్పటికినీ, దేవుడు ఆయనయొక్క వాగ్దాన వాక్యములు ఎన్నడూ ఇశ్రాయేలీయులను విఫలపరచకుండా చూసుకున్నాడు.

70 మరియు పాత నిబంధనలోని ఇశ్రాయేలు క్రొత్త నిబంధనలోని వధువుకు ఒక సాదృశ్యముగా ఉన్నది, లోకములో నుండి బయటకు వచ్చి, కనాను దారిన కవాతు చేస్తున్నది, లేదా మనము వెళ్ళే కనానుయైన, వెయ్యేండ్లపాలనలోనికి కవాతు చేస్తున్నది.

71 ఇప్పుడు, ఇక్కడ మోయాబు సంఘమునకు పోలికగా ఉన్నదని మనం ఇప్పుడు గమనిస్తాము. మరియు మోయాబు...మరి వారు అప్పుడే కొంతమంది రాజులను చంపి మరియు శత్రువులను నిర్మూలము చేసి, ప్రతిదానిని చంపి, దేశమును స్వాధీనపరచుకున్నారు, మరియు మోయాబు వద్దకు వచ్చారు. ఇప్పుడు, మోయాబు ఏ విధంగా కూడా ఒక అన్య దేశము కాదు. మోయాబు ఇశ్రాయేలీయులు సేవిస్తున్న అదే దేవుడిని సేవించే దేశమైయున్నది. మరియు మోయాబు దేశము, వాస్తవానికి లోతుకు తన స్వంత కుమార్తెవలన పుట్టిన తన కుమారుని ద్వారా ప్రారంభమైనది. మరియు అతడు, ఈ దేశమును స్థాపించినవాడైయుండగా, మరి అతనియొక్క ప్రఖ్యాతి గాంచినవారిని మరియు మొదలగువాటిని సంస్థాగతము చేసుకున్నాడు, మరియు దానిని ఒక గొప్ప దేశముగా తయారుచేశాడు, మరియు వారు అభివృద్ధిచెంది ఆ విధంగా కొనసాగుతున్నారు.

72 మరియు, ఇప్పుడు, ఇశ్రాయేలీయులు అబ్రాహాము సంతానమైయున్నారు, లోతు సంతానము కాదు. ఇశ్రాయేలీయులు ఇస్సాకు, యాకోబుల నుండి వచ్చారు. మరియు ఇశ్రాయేలీయులు యాకోబు నుండి వచ్చిన ఆ పన్నెండు గోత్రముల నుండి పుట్టినవారైయున్నారు, మరి తర్వాత అతడు "ఇశ్రాయేలు" అని పిలువబడ్డాడు, ఎందుకనగా అతడు ప్రభువుతో పోరాడినాడు. మరియు ఇక్కడ మోయాబు...

73 ఇప్పుడు, దీనిలో, మరియు బయట టెలిఫోన్లలో వింటున్న మీకు కూడా, నేను మొదటిగా ఏమి చెప్పాలనుకుంటున్నానంటే, నేను—నేను

విమర్శనాత్మకంగా ఉండాలనుకోవడంలేదు, మరియు నేను ఆ విధంగా లేనని నేను ఆశపడుతున్నాను. కానీ, నాకు ఇవ్వబడిన వర్తమానము, నేను ఆ వర్తమానమునకు నమ్మకంగా ఉండవలసియున్నది, లేదంటే నేను ఒక వేషధారిని అవుతాను. చూశారా? నేను ఏమి చెప్పడానికి పంపబడ్డానో అది కాకుండా నేను వేరే ఏదియు చెప్పలేను.

మరియు ఈనాడు క్రైస్తవ సమాజమునకు పెద్ద శత్రువు సంస్థాగతమైన సంఘములే అని నేను——నేను అనుకుంటున్నాను. చివరకు అది మృగముయొక్క ముద్రగా రూపుదిద్దికుంటుందని నేను నా హృదయమంతటితో నమ్ముతున్నాను, మరి నేను దానిని, దేవుని సహాయముచేత బైబిలు ద్వారా నేను దానిని నిరూపించగలనని నేను అనుకుంటున్నాను. నేను ఇదివరకే నిరూపించాను. అదేమిటంటే, సంఘములయొక్క సమైఖ్యలో, అది మృగముయొక్క ముద్రగా రూపుదిద్దుకుంటుందని నిరూపించాను. ఎందుకనగా, దేవుడు ఎన్నడును, ఏ సమయంలోనూ, ఒక నియమించబడిన సంఘమును, సంస్థాగతమైన సంఘమును ఎన్నడూ గుర్తించలేదు. ఆయన ఎన్నడూ అలా చేయలేదు.

మరియు మానవుడు ఒక సంఘసంస్థను తయారుచేసిన ప్రతీసారి, దేవుని ఆత్మ దానిని విడిచివెళ్ళి మరియు మరలా ఎన్నడూ తిరిగి రాలేదు. ఏ చరిత్రకారుడినైనా అడగండి, లేదా స్వయంగా మీరే చదివియుండవచ్చును. ఎన్నడూ లేదు! వారు దానిని సంస్థాగతము చేసినప్పుడు, దేవుడు దానిని షెల్ఫులో పెట్టాడు, మరియు అది అక్కడికే వెళ్ళినది; అప్పటినుండి, అది అక్కడే ఉండిపోయినది. సంఖ్యలో వారు అభివృద్ధి చెందారు, కానీ ఆత్మయొక్క మేల్కొల్పును ఎన్నడూ పొందుకోలేదు; మరెన్నడూ, లేదు.

74 ఇక్కడ, మోయాబు, అటువంటిదానికి పోలికయైయున్నది, ఎందుకనగా వారు ఒక——ఒక సంస్థాగతమైన దేశమైయున్నారు; వారి స్వంత సంఘశాఖలో అన్నట్లు, వారి స్వంత దేశములో ఉన్నారు. మరియు అక్కడ వారి స్వంత మతములను కలిగియున్నారు, మరి వారి మతము ఇశ్రాయేలీయులు కలిగియున్న అదే మతమైయున్నది. వారు మోయాబీయులైయున్నారు మరియు యెహోవా దేవుడిని నమ్మియున్నారు, కానీ వారు ఒక సంస్థాగతమైన గుంపైయున్నారు.

75 మరియు, ఇప్పుడు, వారు ప్రకృతిసంబంధమైన సంఘమును సూచిస్తుండగా, ఇశ్రాయేలు దాని ప్రయాణములో ఆత్మసంబంధమైన సంఘమును సూచిస్తున్నది. ఇప్పుడు, ఇశ్రాయేలు ఒక సంస్థాగతమైన దేశము కాదు. వారు దేవుడిని వెంబడించినంతకాలము, వారు స్వతంత్రులైయున్నారు. వారు ప్రయాణిస్తూ వస్తున్నారు, యాత్రికులైయున్నారు, వెళ్ళడానికి ఏ స్థలము లేదు. అగ్నిస్తంభము ఎక్కడికి వెళ్తే, దానితో వారు అక్కడికి వెళ్ళారు. వారు ఒక సంస్థాగతమైన దేశము కాదు. వారు వారి మధ్య ఒక క్రమమును కలిగియున్నారు, ఎందుకంటే దేవునిచేత ఇవ్వబడిన ఆజ్ఞ ద్వారా సున్నతి వారికి దానిని ఇచ్చినది, కానీ ఆ సమయములో వారు ఒక సంస్థాగతమైన దేశము కానే కాదు. ఆఖరికి వారు ఒక సంస్థాగతమైన దేశముగా మారినప్పుడు, మరి అక్కడే వారు పడిపోయి వారి మెస్సీయాను తృణీకరించారు.

76 మరియు ఇప్పుడు మనము ఇట్లు కనుగొంటాము, అదేమిటంటే ఎల్లప్పుడూ, ఈ ప్రకృతిసంబంధమైన మరియు ఆత్మసంబంధమైన, సంఘముల యొక్కయు

సంఘసంస్థల యొక్కయు, ఆత్మలు కలిసినప్పుడు, ఎప్పుడు కూడా ఒక ఘర్షణ జరుగుతుంది. అది ఆ విధంగా జరుగకుండా ఎన్నడూ ఆగలేదు. అవి ఎల్లప్పుడూ ఢీ కొంటాయి. ఎందుకంటే, అక్కడ ఒక అసూయ ఉంటుందని మనము కనుగొంటాము. మరియు అక్కడ, ఈ అసూయలో, అది ప్రకృతిసంబంధమైన పోలికలను, అనుకరణలను కలుగజేస్తుంది. మరియు అది అప్పుడున్నట్లే, ఈనాడు కూడా ఉండటాన్ని మనము కనుగొంటాము. ఒక వ్యక్తికి దేవుడు ఏదైనా చేసినప్పుడు, సరిగ్గా దేవుడు ఆ వ్యక్తికి చేసినట్లుగానే ప్రతి యొక్కరు దానిని అనుకరించడానికి ప్రయత్నిస్తారు. చూశారా, అది ఒక పోటీని కలుగజేస్తుంది, మరియు అది శరీరసంబంధమైనదానిని ఉత్పత్తి చేస్తుంది. మరియు పిదప వారు, అనగా ఆ వ్యతిరేకమైనవారు, ఆత్మసంబంధమైన ఫలితములను పొందుకోలేకపోతే, అప్పుడు వారు రాజకీయపరమైన అధికారము ద్వారా దానిని సాధిస్తారు, లేదా ప్రజల మనస్సులను నిరాశపరచడానికి, శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవాలని, ఏదో ఒక ప్రత్యామ్నయమును ప్రవేశపెడతారు.

77 ఆదియందు ఖచ్చితంగా అదే జరిగినది; కయీను మరియు హేబెల్, ఆ ఇద్దరు అబ్బాయిలు ఇక్కడ భూమి మీద ఉన్నారు. మరియు హేబెలు దేవునికి కయీను కంటెను మరి శ్రేష్ఠమైన బలిని అర్పించినప్పుడు, మరియు దేవుడు, దిగివచ్చి హేబెలు అర్పణను స్వీకరించడం ద్వారా అతణ్ణి నిర్ధారించినప్పుడు, అది కయీనులో అసూయను పుట్టించింది, ఎందుకంటే అతడు తన సహోదరుని మీద అసూయపడి, మరియు తన సహోదరుణ్ణి చంపాడు.

78 అది ఆదిలోనే ప్రారంభమైనది, ఎప్పుడైతే ప్రకృతి సంబంధమైనది మరియు ఆత్మ సంబంధమైనది...మరైనను కయీను మరియు హేబెలు ఒకే దేవుడిని ఆరాధించారు, వారిద్దరూ ఒకే రకమైన బలిపీఠములను కట్టారు, మరియు వారిద్దరూ ఒకే సంఘము వద్ద, ఒకే బలిపీఠము వద్ద, ఒకే దేవుడిని ఆరాధించారు. అయితే కయీను, శరీరసంబంధమైన హేతువాదముతో, పొలములోని ఫలాలను తీసుకొనివచ్చి మరియు వాటిని ఒక బల్యర్పణగా బలిపీఠం మీద పెట్టాడు, ఇది ఒక ప్రాయశ్చిత్తంగా ఖచ్చితంగా దేవునికి అంగీకారముగా ఉంటుందని అనుకుంటూ అట్లు చేశాడు. కాబట్టి "పాపమును కలుగజేసినది, ఆదాము మరియు హవ్వ తినిన యాపిల్ పండ్లేనని," ఈనాడు ప్రజలు అనుకుంటున్న విధంగా, అతడు వాటిని తెచ్చియుండవచ్చును. మరియు, ఇంకేమిటో, ఇప్పుడు వారు దానిని ఒక "దానిమ్మపండు" లేదా మరొకదాని వరకు తెచ్చారని నేను అనుకుంటున్నాను. ఈ మధ్యనే, వారిలో కొందరు, అది ఇంకేదో అని చెప్పారు.

79 మరియు, అయితే హేబెలు సరియైన బల్యర్పణను కలిగియున్నాడు. దానిని చేసినది రక్తమేనని అతనికి తెలుసు, కావున అతడు ఒక గొర్రెపిల్లను తెచ్చాడు. మరియు దేవుడు అతని అర్పణను స్వీకరించినప్పుడు, ఇప్పుడు, హేబెలు, విశ్వాసము ద్వారా, ప్రత్యక్షత ద్వారా దానిని చేశాడు, వేరే ఏ మార్గమూ లేదు. అప్పటికి ఏ బైబిలు గ్రంథము వ్రాయబడలేదు. కాబట్టి, మీరు గమనించండి, నీతికి ఆరంభము దేవునియొక్క బయలుపరచబడిన సత్యమైయున్నది, మరియు జీవముగల దేవునియొక్క సంపూర్ణ సంఘము దాని మీదనే కట్టబడినది.

80 యేసు, ఒక దినమున, కొండ దిగి వస్తూ, ఆయనయొక్క శిష్యులతో ఇట్లన్నాడు, "మనుష్యకుమారుడనైన నేను ఎవరినని జనులు

చెప్పుకుంటున్నారు?"

"ఒకరు నీవు మోషేవని అన్నారు, మరొకరు నీవు ఏలీయావని, మరియు నీవు యిర్మీయావని, లేదా ప్రవక్తలో ఒకడవని చెప్పుకుంటున్నారు."

అందుకాయన ఇట్లన్నాడు, "కానీ మీరైతే నేను ఎవరినని చెప్పుకుంటున్నారు?"

81 మరప్పుడే అపొస్తలుడైన పేతురు, దేవునిచేత ప్రేరేపించబడినవాడై, ఆత్మ ద్వారా పురిగొల్పబడినవాడై, ఆ మహత్తరమైన ప్రకటనను చేశాడు, "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన, క్రీస్తువు."

82 ఈ ప్రకటనను గమనించండి. "సీమోను, బర్ యోనా, నీవు ధన్యుడవు, రక్తమాంసములు దీనిని నీకు బయలుపరచలేదు. నా పరలోకపు తండ్రి దీనిని నీకు బయలుపరిచాడు. నీవు సీమోనువు. ఈ బండ మీద..."

ఏ బండ? ఇప్పుడు, "పేతురు అనే బండ మీద, ఆ చిన్న రాయి మీద," అని క్యాథలిక్కులు అంటారు. మరియు, "క్రీస్తు అనే బండ మీద," అని ప్రొటెస్టెంట్లు అంటారు.

భిన్నంగా ఉండాలని కాదు; కానీ అది ఆయన ఎవరైయున్నాడని, పేతురు కలిగియున్న ప్రత్యక్షత మీదయైయున్నది. "నా తండ్రి వానిని ఆకర్షిస్తేనే గాని," అని యేసు అన్నాడు, "ఎవడును నా యొద్దకు రాలేడు. మరియు తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వస్తారు."

"నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన, క్రీస్తువు."

83 "యోనా కుమారుడవైన, సీమోను, నీవు ధన్యుడవు; రక్తమాంసములు దీనిని నీకు బయలుపరచలేదు గానీ, పరలోకమందున్న నా తండ్రి బయలుపరిచాడు. ఈ బండమీద నేను నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు." దేవునియొక్క ఆత్మసంబంధమైన బయలుపరచబడిన వాక్యము!

84 గమనించండి, హేబెలు, దేవునియందున్న విశ్వాసము ద్వారా, మరి శ్రేష్ఠమైన బలిని అర్పించాడు. మరియు శరీరసంబంధియైన విశ్వాసి తన స్వంత చేతి క్రియలను, అనగా, అతడు తెచ్చిన ఫలములు మరియు అతడు తెచ్చిన అందమైన అర్పణను దేవుడు గుర్తిస్తాడని అనుకున్నాడు, మరియు అది ఒక ఘర్షణను కలుగజేసినది.

అబ్రాహాము మరియు లోతుకు ఒక ఘర్షణ కలిగినదని మనము కనుగొంటాము.

85 అటువంటి ఘర్షణే మోషేకు మరియు——మరియు కోరహు, దాతానులకు జరిగిందని మనం కనుగొంటాము.

మోషే, ప్రభువుయొక్క వాక్యముతో అభిషేకించబడిన ప్రవక్తయైయుండి, ఆ ఘడియకు వారి నాయకుడిగా ఉండటానికి ఎన్నుకోబడినాడని నిర్ధారించబడి, మరియు అబ్రాహాము ఈ సంగతులన్నిటినీ వాగ్దానము చేసియుండగా, మరియు ఏమి జరుగుతుందని దేవుడు చెప్పాడో, మోషే ఇక్కడ సరిగ్గా దానినే చేశాడు.

మరియు కోరహు, శరీరసంబంధియైయుండి, వారి మధ్య ఒక సంఘుసంస్థను ప్రారంభించాలనుకున్నాడు. అతడు ఒక గుంపు ప్రజలను పోగుచేయాలనుకున్నాడు. మరియు దేవుడు ప్రజలతో ఆ విధంగా వ్యవహరించడు. సరిగ్గా అక్కడే, ఆ లేఖనములోనే, అది ఈనాటి ప్రయాణమునకు ఒక పోలికను చూపిస్తున్నది, అదేమిటనగా దేవుడు సంఘుసంస్థను ఎన్నడూ నియమించడు. ఏలయనగా, కోరహు ఆ విధంగా చేసిన వెంటనే, అతడు మోషేతో ఇట్లన్నాడు, "నీవు ఎక్కువ పెత్తనం చేస్తున్నావు." మరో మాటలో చెప్పాలంటే, "సమాజమంతా పరిశుద్ధులే! ఏంటీ, నీవు ఒక్కడవే పరిశుద్ధుడవని నీవు చెప్తున్నావు. అటువంటిదానిని చేయడానికి నీకు ఎటువంటి హక్కులేదు. నిన్ను నీవు ఏదో గొప్పవాడిగా చేసుకోడానికి ప్రయత్నిస్తున్నావు. మేమందరము పరిశుద్ధులమే. మేమంతా దేవుని పిల్లలమే."

86 మరియు మోషే తన తలను త్రిప్పుకొని వెళ్ళిపోయాడు. అతడు ఇట్లన్నాడు, "ప్రభువా, నేను ఏమి చేయాలి?"

87 దేవుడు, "అతడి నుండి నిన్ను నీవు వేరుచేసుకో. నేను ఇక సహించలేను," అని చెప్పాడు. మరియు ఆయన భూమి అతణ్ణి మ్రింగివేయునట్లు చేశాడు.

88 చూశారా, అక్కడ ఒక ఘర్షణ జరిగినది. శరీరసంబంధి మరియు ఆత్మసంబంధి ఎదురుపడినప్పుడు, అక్కడ ఎల్లప్పుడు ఒక ఘర్షణ జరుగుతుంది. యూదా మరియు యేసు ఎదురుపడినప్పుడు, ఒక ఘర్షణ జరిగింది: ఒకరు దేవుని కుమారుడైయున్నాడు; మరొకరు, సాతాను కుమారుడైయున్నాడు. కయీను మరియు హేబెలు వలెనే ఉన్నది, వారు ఎదురుపడినప్పుడు ఒక ఘర్షణ జరిగినది. వారిలో ఒకరు ఖజానాదారుడైయున్నాడు, మరియు ఇంకొకరు సంఘుకాపరియైయున్నాడు. మరియు ఇప్పుడైతే, ఈ దినములో కూడా, మనము మళ్ళీ అదే స్థితికి వచ్చాము. శరీరసంబంధమైన సంఘుశాఖ మరియు క్రీస్తుయొక్క ఆత్మసంబంధమైన వధువు ఎదురుపడినవి. క్రీస్తుయొక్క ఆత్మసంబంధమైన వధువు శరీరసంబంధమైన సంఘుశాఖలకు ఎంతో భిన్నంగా ఉన్నది, ఎంతగా అంటే వాటికి అసలు ఎటువంటి పోలిక లేదు.

89 ఇప్పుడు గమనించండి, ప్రకృతిసంబంధి ఎల్లప్పుడూ ఆత్మసంబంధికి పోలికగా ఉండటానికి ప్రయత్నిస్తాడు. అయితే, యాకోబు మరియు ఏశావు లాగానే, అది పనిచేయదు. అది పనిచేయదు. ఇప్పుడు, మంచి పనులు చేసే విషయానికి వస్తే, మనుష్యుల దృష్టిలో, ఏశావు నిజంగా యాకోబుకంటే మెరుగైనవాడిగా ఉన్నాడని నేను——నేను అనుకుంటున్నాను. ఒక ప్రవక్తయైయుండి, గ్రుడ్డివాడైనటువంటి; తన తండ్రి గురించి అతడు శ్రద్ధ వహించడానికి ప్రయత్నించాడు. మరియు అతడు చేయడానికి ప్రయత్నించిన ఈ విషయములన్నీ ఉన్నాయి, కానీ అయినను ఏశావు అవి కేవలం శరీరసంబంధమైన కార్యములని అనుకోలేదు. అతడు చేసినవాటితో అతడు ప్రవేశించగలడని అతడు అనుకున్నాడు, ఎవరికో ఏదో మంచి చేయడం ద్వారా ప్రవేశించవచ్చు అనుకున్నాడు, మరి అది మంచిదే. కానీ యాకోబు, అతని అంతరంగమంతా ఆ జ్యేష్ఠత్వపుహక్కును పొందుకోడానికే పరితపించినది, మరియు దేవుడు దానినే అతనిలో ఆత్మసంబంధమైనదిగా గుర్తించాడు.

90 గమనించండి, మరియు అది ఎల్లప్పుడూ ప్రకృతిసంబంధి ఆత్మసంబంధిని ద్వేషించడానికి కారణమైనది. అది కయీను హేబెలును ద్వేషించుటకు కారణమైనది. అది కోరహు మోషేను ద్వేషించుటకు కారణమైనది. అది యూదా యేసును ద్వేషించుటకు కారణమైనది. మరియు అది అలాగే కొనసాగుతున్నది. ఆదిలో ఎవరి అర్పణనైతే దేవుడు అంగీకరించాడో, అట్టి హేబెలును కయీను ద్వేషించినట్లే, ప్రకృతిసంబంధులు ఆత్మసంబంధులను ద్వేషించి, మరియు వారిని నాశనము చేయడానికి ప్రయత్నించుటకు అది కారణమౌతుంది.

చివరకు వారు పలుకుబడిని కూడా నాశనము చేయడానికి ప్రయత్నిస్తారు. వారు ప్రతిదానిని నాశనము చేయడానికి ప్రయత్నిస్తారు, ఎందుకనగా అది అసూయ తప్ప మరేమీ కాదు. అది కయీనులో ప్రారంభమైనది మరియు అది అసూయేనని ఋజువు చేయబడినది, మరి ప్రకృతిసంబంధి (అనగా శరీరసంబంధి) మరియు ఆత్మసంబంధి ఎదురుపడినప్పుడు, ఇంకను ఈనాడు కూడా అది ఆ విధంగానే ఉన్నది. అది సాతానుడని అది ఋజువుచేస్తుంది, వేరే ఏ దారి లేదు, ఎందుకనగా అసూయ సాతానుడి నుండే వస్తుంది. మరియు పిదప అది సత్యముయొక్క అనుకరణ మొదలవ్వడానికి కారణమౌతుంది, ఎవరో ఒకరు తాము కానిదానివలె చేయడానికి, తాము నియమించబడని ఒక కార్యమును అనుకరించడానికి ప్రయత్నించుటకు కారణమౌతుంది. ఈ అంత్యదినములలో దానిని మనమెంతగా చూశాము కదా! ఓ, మై, దానిని ఎంతగా చూశాము కదా!

91 కాబట్టి దేవుడు తనయొక్క అసలైన వాక్యవిషయములో ఎప్పు-...ఎన్నడూ తన మనస్సు మార్చుకోడని మనము చూస్తున్నాము. అయితే, ఆయన ఎవరిని పిలుస్తాడో, వారినే ఆయన నియమిస్తాడు. ఆ స్థానమును ఎవ్వరూ తీసుకోలేరు. మోషే స్థానమును ఎవ్వరూ తీసుకోలేకపోయారు. ఎంతమంది కోరహులు లేచినా, మరియు ఎంతమంది దాతానులు లేచినా లెక్కలేదు; ఏది ఏమైనప్పటికినీ, దేవుడు పిలచినది, మోషేనేయైయున్నది.

92 అయితే, మరి ప్రజలు ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తములో నడవనట్లైతే, మీరు నడవడానికి ఆయన అనుమతించే, ఒక అనుమతిపూర్వకమైన చిత్తమును ఆయన కలిగియున్నాడు. గమనించండి, ఆయన దానిని అనుమతిస్తాడు, అది సరియే, అయితే ఆయన తన పరిపూర్ణమైన చిత్తములోని, తన మహిమార్థమై దానిని సరిగ్గా పనిచేయునట్లు చేస్తాడు. ఇప్పుడు మీరు కోరితే...

93 సరిగ్గా ఎలాగంటే, ఆదిలో, భూమి మీద పిల్లలు లైంగిక చర్య ద్వారా పుట్టాలన్నది దేవునియొక్క పరిపూర్ణమైన చిత్తము కాదు. కాదు, అయ్యా. దేవుడు నేలమంటితో నరుని సృజించాడు, అతనిలోనికి జీవవాయువును ఊదాడు, మరియు అతడు జీవించు ప్రాణి అయ్యాడు. ఆయన ఆ నరునిలో నుండి ఒక సాటియైన సహాయమును తీసి, మరియు అతనికి ఒక భార్యను చేశాడు. అదే దేవునియొక్క మొట్టమొదటి అసలైన చిత్తమైయున్నది. కానీ పాపము ప్రవేశించి మరియు అది చేసినటువంటి కార్యమును అది చేసినప్పుడు, అప్పుడు చట్టబద్ధముగా, నరుడు ఒక భార్యను పెళ్ళి చేసుకొని, మరియు ఆమె ద్వారా పిల్లల్ని కనడానికి ఆయన అనుమతించాడు. “మీరు దానిని ఆ విధంగానే చేయబోతున్నట్లైతే, సరే, అభివృద్ధిచెంది విస్తరించి భూమిని నింపండి.” కానీ, మీరు చూడండి, అది ఎన్నడూ ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తము కాదు.

94 కావున, ఆరంభమును కలిగియున్న ఈ కార్యములన్నీ అంతమును కలిగియుండవలసియున్నవి. పాపమంతా కూడా సర్వనాశనముకు రావలసియున్నది. సమస్త పాపము నిర్మూలము చేయబడవలసియున్నది. కాబట్టి, ఆ గొప్ప వెయ్యేండ్లపాలనలో పునరుత్థానము వచ్చునప్పుడు, మనము మరలా మన తల్లిదండ్రుల ద్వారా జన్మించాల్సిన అవసరం ఉండదు, కానీ దేవుడు తాను ఆదిలో చేసినట్లే మానవుణ్ణి, మరియు అతనితోపాటు అతనియొక్క సాటియైన సహాయమును భూమియొక్క ధూళి నుండి పిలుస్తాడు. అది నిజము. ఆదిలో ఆయన దానిని ఆ విధంగానే చేశాడు.

95 కాబట్టి, దేవుడు దేని గురించి కూడా తన మనస్సును ఎన్నడూ మార్చుకోడు, కానీ నీవు కొనసాగడానికి ఆయన నీకు అనుమతిస్తాడు. ఇప్పుడు, దీని గురించి నేను ఇక్కడ చెప్పాలనుకున్న విషయానికి రావడానికి నేను కొంచెం సుదీర్ఘముగా మాట్లాడుతున్నాను. అయితే, మరియు, అయితే, అది, మీరు...మీరు దానిని గ్రహించాలని నేను కోరుతున్నాను. చూశారా? ఏదో ఒక కార్యమును చేయడానికి దేవుడు నీకు అనుమతిస్తాడు, మరియు దానిని చేయడంలో నిన్ను ఆశీర్వదిస్తాడు కూడా, కానీ ఇంకనూ అది ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తము కాదు.

96 నిర్గమకాండము 19వ అధ్యాయములో, దేవుడు ఇశ్రాయేలీయులకు ఒక ధర్మశాస్త్రమును తీసుకోడానికి అనుమతించాడు. కృప వారికి ముందుగానే ఒక ప్రవక్తను, అగ్నిస్తంభమును, ఒక బల్యర్పణ గొర్రెపిల్లను, ఒక విడిపించే శక్తిని అనుగ్రహించినది, కానీ వారు ఒక ధర్మశాస్త్రము కొరకు కేకలు పెట్టారు. అది దేవునియొక్క చిత్తముకాదు, అయితే మానవుడు దానిని కోరుకున్నందున అది జొప్పించబడినది. మరియు అతడు కోరుకున్న ఆ ధర్మశాస్త్రము ద్వారానే అతడు శపించబడ్డాడు.

97 దేవుని చిత్తమును కలిగియుండటమే ఉత్తమము. ఆయన మనకు బోధించినది అదేయైయున్నది. “నీ చిత్తము నెరవేరును గాక. నీ రాజ్యము వచ్చును గాక. నీ చిత్తము నెరవేరును గాక.” మనము ఆయనయొక్క చిత్తమునకు మరియు ఆయనయొక్క వాక్యమునకు మనల్ని మనము అప్పజెప్పుకోవలసియున్నది. దానిని ప్రశ్నించవద్దు. దానిని నమ్మండి. దాని చుట్టూరా ఇంకొక మార్గమును కనుగొనడానికి ప్రయత్నించకండి. సరిగ్గా అది ఉన్నట్లుగానే దానిని స్వీకరించండి.

అనేకులు దాని చుట్టూ తిరిగి, మరొక మార్గమును తీసుకోడానికి ప్రయత్నిస్తుంటారు. మరియు నీవు ఆ విధంగా చేసినా గాని, నీవు ముందుకు కొనసాగడాన్ని నీవు కనుగొంటావు, దేవుడు నిన్ను దీవించడాన్ని నీవు కనుగొంటావు, కానీ నీవు ఆయనయొక్క అనుమతి పూర్వకమైన చిత్తములో పనిచేస్తున్నావే గాని ఆయనయొక్క పరిపూర్ణమైన, దైవికమైన చిత్తములో కాదు.

98 నేను చెప్పినట్లుగా, ఆయన దానిని అనుమతిస్తాడు, అయితే ఆయన—ఆయన దానిని ఆయనయొక్క పరిపూర్ణచిత్తముగా ఉండనివ్వడు; కానీ ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తమును ఘనపరచి మరియు మహిమపరచునట్లు ఆయన దానిని పనిచేసేటట్లు చేస్తాడు. మరియు లైంగీకముగా, పిల్లలను కనడమనేది, అటువంటివాటిలో ఒకటైయున్నది.

99 ఇప్పుడు గమనించండి, మోయాబు, అసలు ముందే, అది ఒక

అక్రమసంతానపు దేశమైయున్నది. అది ఒక—ఒక విశ్వాసియైన తండ్రి మరియు ఒక విశ్వాసురాలైన కూతురు వలనైనప్పటికినీ, అది అక్రమముగానే ప్రారంభమైనది.

ఖచ్చితంగా అంతే, మీరు దానిని పోల్చి చూసి మరియు ఒక ఆత్మసంబంధమైన మనస్సును ఉపయోగించినట్లైతే, మిగతావాటివలెనే ఎంతో తేటగా, ఆ స్థానములో సంఘశాఖ నిలబడియుండటాన్ని మీరు చూడగలుగుతారు. ఖచ్చితంగా. చూడండి, అసలు విషయం మొత్తం తప్పైయున్నది. మరియు, చూడండి, అది ఉత్పత్తి చేయబడి, ఆ విధంగా ప్రారంభమైనప్పుడు, అది ఎన్నడూ...అది, అది ఒక మంచుబంతి వలె ఉంటుంది, అది ఇంకా ఇంకా మరియు ఇంకా అతుక్కుంటూ దొర్లుతూనే ఉంటుంది. మీరు ఒక తప్పు చేసి, మరియు ఆ తప్పు దగ్గర మొదలుపెడితే, మరియు మీరు కేవలం ఒకదాని తర్వాతా ఒకటి చేస్తూనే వెళ్తారు, మరియు ఒకదానిలాగా మరొకదానిని, ఒకదాని వెంట మరొకదానిని చేస్తూనే ఉంటారు.

100 మరియు సంఘము ఆ విధంగానే ప్రారంభమైనది. రోములో, నైసియా వద్ద అది ఆ విధంగానే ప్రారంభమైనది, ఎప్పుడైతే రోమన్ క్యాథలిక్ సంఘము...అసలు ప్రప్రారంభములో, అది వచ్చినది, పెంతెకొస్తు వద్ద నుండియైయున్నది. కానీ వారు దానిని సంస్థాగతము చేసి ప్రసిద్ధిగాంచినవారిని, సంఘములోకి తెచ్చినప్పుడు, వారు ప్రార్థనలు చేయడం, మరియు పూసలు లెక్కబెడుతూ జపమాల వల్లించడం, మరియు—మరియు చనిపోయినవారి కొరకు ప్రార్థించడం, మరియు ఈ మిగతావన్నీ చేయడం మొదలుపెట్టారు. మరియు అప్పుడు అది, ఒక తప్పునుండి మరొక తప్పునకు, ఒక తప్పునుండి మరొక తప్పునకు అతుకుతూ దొర్లుకుంటూ రావడం మొదలైంది, చివరికి అది ఇప్పుడు ఏ స్థితికి వెళ్ళిందో చూడండి. దానిలో పెంతెకొస్తును ప్రతిబింబించేది, అసలు ఒక్కటి కూడా లేదు. చూశారా? అది ఒక తప్పు మరొక తప్పును, మరొక తప్పును అతుక్కొని దొర్లడమైయున్నది. చేయడానికి ఒకే ఒక్కటి ఉన్నది, అదేమిటంటే, అసలు మొత్తమును శుభ్రము చేసి మరలా ఆరంభమునకు వెళ్ళడమే.

101 మార్టిన్ లూథర్ నీతికరణతో ప్రారంభించినప్పుడు...ఇది, మరింత ముందుకు వెళ్ళిన లూథరన్ సంఘమైయుండవలసి యున్నది. చూశారా? ఒకవేళ...లూథర్, అతడు సంస్థగా మారినప్పుడు, అతడు వెస్లీయొక్క శుద్ధీకరణను తీసుకోలేకపోయాడు, ఎందుకనగా అతడు సంస్థాగతమైపోయాడు; మరియు ఆ మనుష్యులు దాని పక్షమున నిలబడలేదు, కాబట్టి ఆత్మ దానిలోనుండి బయటకు వెళ్ళిపోయాడు.

102 ఇప్పుడు, ఇక్కడ లోతు గుంపు; లేదా, మోయాబు లోతు కుమార్తెయొక్క కుమారుడైయున్నాడు, అసలు ముందుగానే అక్రమ సంతానమైయున్నాడు. ఇప్పుడు గమనించండి, ప్రకృతిసంబంధమైన సంఘము, మోయాబు, ప్రకృతిసంబంధమైన సంఘశాఖకు సాదృశ్యముగా ఉన్నది.

ఇశ్రాయేలు ఆత్మసంబంధమైన సంఘముకు సాదృశ్యముగా ఉన్నది. ఇశ్రాయేలు, ఒక నిజమైన సంఘముగా ఉన్నది, ఆ దినముయొక్క వధువైయున్నది, ఐగుప్తునుండి బయటకు పిలువబడి, సత్యమని నిర్ధారించబడినది.

103 వారు, ఆ ఇద్దరు ఎదురుపడినప్పుడు గమనించండి. వారిద్దరూ ఒకే అర్పణ అర్పించారు, ఇద్దరూ ఏడు బలిపీఠములు కట్టారు, ఏర్పాటుచేశారు, ఇద్దరు పవిత్రమైన అర్పణలు అర్పించారు, ఎద్దులను అర్పించారు. మరియు చివరికి ఒక మెస్సీయా రాబోవుచున్నాడని సాక్ష్యమిస్తూ, వారు పొట్టేళ్ళను కూడా అర్పించారు. ప్రాథమికంగా, వారిద్దరూ సరిగ్గా ఒకే విధంగా ఉన్నారు. ఇశ్రాయేలువారు, ఇక్కడ దిగువున లోయలో ఉన్నారు; మోయాబువారు, పైన కొండ మీద ఉన్నారు. మరియు మోయాబువారు ఏడు బలిపీఠములు కలిగియున్నారు; ఇశ్రాయేలువారు ఏడు బలిపీఠములు కలిగియున్నారు. మోయాబువారు ఏడు ఎద్దులు కలిగియున్నారు; ఇశ్రాయేలువారు ఏడు ఎద్దులు కలిగియున్నారు. మోయాబువారు, రానున్న మెస్సీయా గురించి పలుకుతున్న, ఏడు పొట్టేళ్ళను కలిగియున్నారు; ఇశ్రాయేలువారు ఏడు పొట్టేళ్ళను కలిగియున్నారు.

వారి మధ్య తేడా ఏముంది? నియమబద్ధంగా ఇద్దరూ సరిగ్గానే ఉన్నారు. అయితే, మీరు గమనించండి, మోయాబీయులు వారితో దేవునియొక్క నిర్ధారణను కలిగిలేరు; వారు కేవలం ఒక దేశముగా ఉన్నారు, ప్రఖ్యాతిగాంచినవారి గుంపైయున్నారు. కానీ ఇశ్రాయేలీయులు తమతో ఒక ప్రవక్తను కలిగియున్నారు. వారు తమతో ఒక కొట్టబడిన బండను కలిగియున్నారు. వారు ఒక అగ్నిస్తంభమును కలిగియున్నారు. స్వస్థత కొరకు, వారు ఒక ఇత్తడి సర్పమును కలిగియున్నారు. వారితో కదిలివెళ్తున్న దేవుని ఆశీర్వాదములను వారు కలిగియున్నారు, మరియు వారు బయటకు-పిలువబడిన దేవుని పిల్లలైయున్నారు.

104 ఇప్పుడు ఈనాటి సంఘములలో ఇక్కడ అది ఎంతో పరిపూర్ణముగా చూపించబడటాన్ని మనము కనుగొంటాము. ఏలయనగా, మోయాబువారు ఆ విధంగా లేరు. అయితే ఇశ్రాయేలీయులు యాత్రికులుగా ఉన్నారు, ఒక స్థలము నుండి మరొక స్థలమునకు; ఆ అగ్నిస్తంభము ఎక్కడికి వెళ్తే, వారు కూడా దానితోపాటు అక్కడికి వెళ్ళారు. మోయాబీయులు, ఆ విధంగా లేరు; వారు తమ స్వంత సంఘశాఖలో, తమ స్వంత దేశములో స్థిరపడ్డారు. వారు కదలలేదు, వారు సరిగ్గా అక్కడే ఉండిపోయారు. వారు వారియొక్క ప్రఖ్యాతిగాంచినవారిని కలిగియున్నారు. వారు చేయవలసిన విధంగా వారు సమస్తమును నియమించారు, మరియు వారు తమ యోధులను కలిగియున్నారు, వారు తమ వీరులను కలిగియున్నారు, వారు తమ రాజును కలిగియున్నారు, వారు అక్కడనుండి తమ ఆదేశాలను పొందుకుంటారు, మరియు మొదలగునవి ఉన్నాయి.

105 కానీ వారు కలిగిలేనటువంటి దేనినో ఇశ్రాయేలీయులు కలిగియుండటాన్ని మోయాబీయులు చూశారు. వారు ఇశ్రాయేలీయుల మధ్య ఒక బలమైన శక్తిని చూశారు, అది ఒక ప్రవక్తయైయున్నాడు. మరియు ఆ ప్రవక్త మోషేయైయున్నాడు. మరియు యుద్ధము ఓటమి దిశగా వెళ్తున్నప్పుడు, వారు కేవలం అతని చేతులను పైకెత్తి వాటిని అలాగే పట్టుకొనియుండేవారు, మరప్పుడు యుద్ధ పరిస్థితి మారిపోయేదని వారికి తెలుసు. అయితే వారికి అటువంటిదేదీ లేదు, కావున వారు రాజకీయాలతో, ఒక రాజకీయ పలుకుబడి ద్వారా దానితో సరితూగడానికి ప్రయత్నించారు. వారు మరొక దేశమునకు కబురు పంపి మరియు ఒక ప్రవక్తను

అద్దెకు తెచ్చుకున్నారు, తద్వారా వారు కూడా ఒక ప్రవక్తను కలిగియుండి, మరియు సరిగ్గా ఇశ్రాయేలీయులు తమ మధ్య కలిగియున్నట్లే వారి మధ్య కూడా శక్తిని కలిగియుండుటకైయున్నది.

106 శరీరసంబంధమైన పోలికను మీరు చూస్తున్నారా? ఈనాడు శరీరసంబంధమైన సంఘమును మీరు చూడగలుగుతున్నారా? అది కూడా సరిగ్గా అదే కార్యమును చేసినది.

107 గమనించండి, ఇప్పుడు, వారిద్దరూ ప్రవక్తలను కలిగియుండబోతున్నారు. ఒకే ఒక్క తేడా ఏమిటంటే, మోషే, దేవునియొక్క ప్రవక్త, మరి అతని రాజు దేవుడేయైయున్నాడు. అక్కడినుండే, ప్రభువుయొక్క వాక్యమునుండే, అతడు తన ఆదేశాలను పొందుకున్నాడు. మరియు బిలాము, అతడు కూడా, అతడు కూడా ఒక రాజును కలిగియున్నాడు, మరియు ఆ రాజు బాలాకైయున్నాడు, అతడు మోయాబు రాజైయున్నాడు, మరి అక్కడనుండే అతడు తన ఆదేశాలను మరియు అతని ఆశీర్వాదాలను పొందుకున్నాడు. కావున మోయాబు బాలాకుతో, "ఇక్కడికి రమ్ము," అని చెప్పాడు, లేదా బిలాముతో, ఇట్లన్నాడు, "ఇక్కడికి వచ్చి మరియు నా కొరకు ఈ ప్రజలను శపించుము, ఏలయనగా వారు భూతలమును కప్పియున్నారు. వారు వచ్చి ఎద్దు బీటి పచ్చికను నాకివేయునట్లు సమస్తమును నాకివేయుచున్నారు." ఇంకా ఇట్లన్నాడు, "ఇప్పుడు ఇక్కడికి రా. మరియు నీవు శపించగలవనియు, ఆశీర్వదించగలవనియు, నీవు ఏది చేసినా అది గుర్తించబడుతుందనియు నేను గ్రహిస్తున్నాను."

108 ఇప్పుడు, ఈ మనుష్యుడు దేవునిచేత అభిషేకించబడిన ప్రవక్త అని మనము గమనించాలి, కానీ అతడు రాజకీయ లాభముల కొరకు తన జ్యేష్ఠత్వపుహక్కులను అమ్ముకున్నాడు. సరిగ్గా ఈనాడు సంఘము, అనగా లూథర్, వెస్లీ, పెంతెకొస్తు, మరియు ఆ గుంపంతయు చేసినట్లే చేశాడు, వారి మతసంస్థల పలుకుబడి కొరకు దానిని అమ్ముకున్నారు. మోషే, దేవుని క్రింద ఉన్నాడు; బిలాము, బాలాకు క్రింద ఉన్నాడు. మరైనను, ఆ ఇద్దరు ప్రవక్తలు కూడా దేవుని-చేత పిలువబడిన వ్యక్తులైయున్నారు, మరియు ఇద్దరు కూడా ఆత్మసంబంధులైయున్నారు. తేడాను గమనించండి. ఇద్దరూ చెరొక శిరస్సును కలిగియున్నారు: మోషేయొక్క శిరస్సు దేవుడు, బిలాముయొక్క శిరస్సు బాలాకు.

109 ప్రకృతిసంబంధమైనది తప్పని నిరూపించడానికి, ఆత్మసంబంధమైనది ఏ విధంగా అన్వయించబడినదో ఇక్కడ గమనించండి. మోషే, దేవుని ద్వారా పంపబడి, విధి నిర్వహణలో ఉండగా, దేవునియొక్క మరొక ప్రవక్త అతణ్ణి ఎదుర్కొని అతణ్ణి సవాలు చేశాడు. మీరు దానిని ఊహించగలరా! మోషే, దేవుని ద్వారా పిలువబడినవాడు, దేవునిచేత నియమించబడినవాడు, దేవునియొక్క విధినిర్వహణలో నిలబడి; ఈ చల్లబడిన, నామకార్థ గుంపు వద్దకు చేరుకున్నప్పుడు, దేవునియొక్క మరొక ప్రవక్త ద్వారా సవాలు చేయబడ్డాడు, మరి అతడు దేవుడు ఆశీర్వదించి మరియు అభిషేకించినవాడైయున్నాడు. మీరు ఆ తేడాను ఎలా కనుగొనగలుగుతారు? వారిరువురూ ప్రవక్తలను కలిగియున్నారు. దేవుడు ఆ ప్రవక్తలిద్దరితో మాట్లాడినాడు.

110 మరియు కొందరు, "దేవుడు, 'దీనిని చేయమని,' చెప్పాడు. దేవుడు, 'దానిని చేయమని,' చెప్పాడు" అని అంటారు. ఇప్పుడు, నేను దానిని ప్రశ్నించడంలేదు,

కానీ అది గనుక దేవుని వాక్య వరుసకు వెలుపల ఉన్నట్లైతే, ఆ ప్రవక్త, అతడు ఒక ప్రవక్తయైనా లెక్కలేదు, అతడు ఆ వరుసకు వెలుపల ఉన్నట్లే. అనేకమంది ప్రజలు ఆ విధంగా మోసపోతుంటారు. "ఓ, ఈ సహోదరుడు దీనిని చేయగలడు, మరియు ఈ సహోదరుడు దానిని చేయగలడు," పిదప వాక్యమును తృణీకరిస్తారా?

111 "మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాట్లాడినా గాని, కొండలను పెకిలింపగల వరములను, నేను కలిగియున్నా గాని, బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినా గాని, నేను వ్యర్థుడనే."

"ఆ దినమున అనేకులు నా యొద్దకు వచ్చి, 'ప్రభువా, ప్రభువా, నేను నీ నామమున ప్రవచింపలేదా? నేను, నీ నామమున, దయ్యములను వెళ్ళగొట్టి మరియు గొప్ప కార్యములు చేయలేదా?' అని అడుగుతారు. అప్పుడు నేను, 'తొలగిపోండి, మీరు...అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి తొలగిపోండి. నేను మిమ్మల్ని ఎన్నడును ఎరుగను' అని వారితో చెప్తాను." వారు దానిని చేశారని చెప్పుకుంటూ వచ్చిన్నా గాని, మరి అయినను వారు అక్రమము చేయువారని యేసు చెప్పాడు. అక్రమము అంటే ఏమిటి? మీరు దానిని చేయాలని ఎరిగియుండి కూడా, దానిని చేయడం సరియైనదని ఎరిగియుండి కూడా, మరైనను మీరు దానిని చేయకపోవడమేయై యున్నది. అంత్యదినములలో అది ఏ విధంగా ఉండబోతుందో చూస్తున్నారా?

112 ఈ విషయమంతా పూర్తిగా వినండి! ఈ రాత్రి నా ఉద్దేశ్యం అదేయైయున్నది. నేను తొమ్మిది గంటలకు ముగిస్తానని చెప్పాను, అయితే బహుశా, అంతకంటే కొంచెం ఎక్కువ సమయం పట్టవచ్చును. చూడండి, దేవుని వాక్యము ద్వారా, ఈ విషయాన్ని మీకు చూపించడమే, నా పూర్తి ఉద్దేశ్యమైయున్నది, చూడండి, అది——అది ఏమిటంటే, దేవుడు తాను దేవుడిగా ఉండటానికి తన వాక్యమును నిలబెట్టుకోవలసియున్నది.

113 ఇప్పుడు, వీరిద్దరూ ఆత్మసంబంధమైన వ్యక్తులేనని, ఇద్దరు కూడా ప్రవక్తలేనని, ఇద్దరూ పిలువబడినవారేనని మనము గమనిస్తాము. మరియు మోషే, సరిగ్గా విధినిర్వహణలో ఉన్నాడు, అనుదినము అతని యెదుట ఒక తాజా అగ్నిస్తంభమును కలిగియుండి, అతనిపై దేవునియొక్క ఆత్మను కలిగియుండి, విధినిర్వహణలో ఉన్నాడు. మరి ఇదిగో దేవునియొక్క మరొక సేవకుడు, దేవునిచేత పిలువబడినవాడు, దేవునిచేత అభిషేకించబడినవాడు, దేవునియొక్క వాక్యము ఎవరి యొద్దకు వస్తుందో అటువంటి ఒక ప్రవక్త వచ్చాడు. ఇక్కడే ప్రమాదపు గీత ఉన్నది. ఆ మనిషి దేవునికి——దేవునికి చెందియున్నాడనే విషయమును ఎవ్వరూ తిరస్కరించలేరు, ఎందుకనగా దేవుని ఆత్మ అతనితో మాట్లాడినదని బైబిలు చెప్పినది, మరియు అతడు ఒక ప్రవక్తయైయున్నాడు. కానీ, మీరు చూడండి, అతడు దేవుని యొద్ద నుండి నిజమైన జవాబును పొందుకున్నప్పుడు, అతడు దానిని పాటించలేదు. అతడు దానిని గమనించలేదు, అప్పుడు అతడు మోషేను సవాలు చేయడానికి వెళ్ళాడు.

114 ఇప్పుడు, బిలాము తన హృదయమంతటితో, దేవునియొక్క చిత్తమును వెదికాడు. ఇప్పుడు, ఈ గొప్ప వ్యక్తులు అక్కడికి వచ్చి మరియు ఇట్లు చెప్పారు, "బిలామూ! నీవు వెంటనే అతని దగ్గరకు వచ్చి మరియు ఈ ఇశ్రాయేలు

ప్రజలను శపించాలని, రాజైన బాలాకు కబురు పంపాడు, ఎందుకనగా వారు భూతలమంతటినీ కప్పియున్నారు, మరియు ఇప్పుడు వారు నాకు వ్యతిరేకముగా దండుకట్టారు. మరియు వారి చుట్టూ ఉన్న, వారి క్రింద ఉన్న ప్రతి రాజ్యమును వారు తుడిచిపెట్టారు. మరియు ఇప్పుడు నీవు వచ్చి ఈ ప్రజలను శపించాలని మేము కోరుతున్నాము. ఎందుకనగా, నీవు ఎవనినైనా శపిస్తే, వాడు శపించబడతాడు అని నేను గ్రహిస్తున్నాను." ఇప్పుడు, మీరు చూడండి, అతడు దేవునియొక్క మనుష్యుడైయున్నాడు. "నీవు దేనిని దీవిస్తావో, అది దీవించబడుతుంది." అతడు ఒక దేవుని సేవకుడైయున్నాడు.

115 మరియు ఇప్పుడు బిలాము, ఒక ప్రవక్తయైయుండి ఇట్లనుకున్నాడు, "నేను చేయవలసినది ఒకే ఒక్కటి ఉన్నది, మరి అది దేవునియొక్క చిత్తమేమిటో వెదకడమేయైయున్నది."

116 అతడు గనుక ఒక ప్రవక్తగా ఉండటానికి పిలువబడియుంటే, అది ఒక ప్రవక్తయొక్క కర్తవ్యమైయున్నది. మొదటిగా, ఒక ప్రవక్త ఏమి చేయాలి? దేవునియొక్క చిత్తమును, అనగా దేవునియొక్క వాక్యమును వెదకవలసియున్నది. అతడు తప్పక దానిని చేయవలసియున్నది. ఎందుకనగా, ఒక ప్రవక్తయైయుండగా, దేవునియొక్క వాక్యము అతని యొద్దకు వస్తుంది. ఆ-- వారు, "సరే, నీవు ఒక వేదపండితుడవు కాదుగా" అని అంటారు. దేవునియొక్క వాక్యము ఒక వేదపండితుని యొద్దకు వస్తుందని బైబిలు ఎన్నడూ చెప్పడంలేదు. మరి దానిని గందరగోళం చేసేది వారేయైయున్నారు. వాక్యము దేవునియొక్క ప్రవక్త వద్దకు వస్తుంది.

117 మరియు ఇదిగో దేవునియొక్క ప్రవక్తయైన ఒక మనుష్యుడు ఇక్కడ ఉన్నాడు. మరియు అతడు అద్దెకు తేబడినప్పుడు, వచ్చి మరియు దేవుని ప్రజలను శపించడానికి అద్దెకు తీసుకోబడనైయున్నప్పుడు, గమనించండి, అతడు దేవుని చిత్తమును వెదకడానికి వెళ్ళాడు. మరియు అతడు ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తము ఏమిటో తెలుసుకొనగోరాడు, మరియు ఆ విషయంలో దేవుడు తనయొక్క పరిపూర్ణమైన చిత్తమును అతనికి తెలియజేశాడు. ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తము అతనికి తెలియజేయబడినది. ఆయనయొక్క చిత్తము ఏమిటి? "నీవు వెళ్ళవద్దు!" అది దేవునియొక్క మొదటి మాటయైయున్నది. "వారితో వెళ్ళవద్దు. నా పరిపూర్ణమైన మార్గములలో నడుస్తున్న నా ప్రజలపై దాడి చేయడానికి, నీవు ప్రయత్నించవద్దు."

118 ఈనాడు కూడా అది ఆ విధంగానే ఉన్నది కదా, దేవునియొక్క ఆత్మ మీ మధ్యన పనిచేయడాన్ని వారు చూసినప్పుడు, వారు గొడవపడగోరుతారు, వాదించగోరుతారు, మరియు ప్రతీది చేయగోరుతారు. మరియు వారు ప్రయత్నిస్తున్నారు, దానిని అణచివేయడానికి, సంవత్సరాలుగా వారు ప్రయత్నించారు. కానీ దానిని అణచివేయడానికి వారు ఎంతగా ప్రయత్నిస్తారో, అది అంత గొప్పగా ఎదుగుతుంది. దేవుడు ఆశీర్వదించినదానిని మీరు శపించలేరు. మీరు అసలు ఆ విధంగా చేయలేరు. మీరు దానిని అసలు చేయలేరు.

119 కాబట్టి, మీరు చూడండి, వారు దేవుని ప్రజలైయున్నారు. ఇప్పుడు, ఆ ప్రవక్త, అతడు అక్కడ ఉన్నాడు మరియు రాజుచేత అద్దెకు తీసుకోబడినాడు,

ప్రఖ్యాతిగాంచినవారి మధ్యన పనిచేశాడు, మరియు మొదలగు విషయములున్నవి. మరియు దేవునియొక్క వాక్యము అతని యొద్దకు వచ్చినది. అతడు దేవుని చిత్తాన్ని వెదికాడు, మరియు దేవునియొక్క చిత్తము తిరిగి అతనితో మాట్లాడి, మరియు "ఈ ప్రజలను శపించవద్దు. నేను వారిని ఆశీర్వదించాను," అని చెప్పింది.

120 ఇప్పుడు మనము ప్రకటిస్తున్న ఈ వర్తమానము ఖచ్చితంగా కాలమునకు తగిన దేవుని వాక్యమైయున్నదనే విషయాన్ని తృణీకరించగల, ఒక్క వేదపండితుడు కూడా ఆకాశముల క్రింద ఎక్కడనూ లేడు. చెప్పబడిన ప్రతిదానిలోను చేయబడిన ప్రతిదానిలోనూ దేవుడు నిర్ధారించబడినాడు, అది సత్యమని ఆయన ఋజువుచేశాడు. ఇప్పుడు, ఏ వేదపండితుడైనా, ఏ బైబిలు పాఠకుడైనా, ఏ ప్రవక్తయైనా, ఆ వాక్యములో చూసినప్పుడు, అతడు గనుక ఒక ప్రవక్తయైతే, అతడు కూడా అదే కార్యమును చూస్తాడు. అయితే అతడు గనుక అదే విషయాన్ని చూడనట్లైతే, ఏదో తప్పున్నదని అది చూపిస్తుంది. ఎందుకనగా...

121 "సరి, ఓ, నేను అవతలివైపు కూడా అలాగే ఆలోచించవచ్చును," అని మీరంటారు. బాలాకు, బిలాము కూడా అలాగే ఆలోచించవచ్చును. చూశారా? కానీ దేవుడు మోషేను గుర్తించాడు.

మరియు అలాగైతే ఋజువేంటి? దేవునియొక్క వాక్యము. మరి అతడు దేవునియొక్క తేటతెల్లమైన, ఖచ్చితమైన నిర్ణయమును విన్నాడు, "నీవు వెళ్ళవద్దు. నేను దీవించినదానిని శపించడానికి ప్రయత్నించవద్దు. వారు నా ప్రజలైయున్నారు."

అయితే ఏమిటో మీకు తెలుసా? ముందునుండే, బిలాము ఆ ప్రజలను ఇష్టపడలేదు. ఓ, ఎటువంటి ఒక...ఈనాడు ప్రపంచంలో ఎంతమంది బిలాములు ఉన్నారు కదా! ఆరంభము నుండే, అతడు ఆ గుంపువారిని ఇష్టపడలేదు.

122 ఇప్పుడు, "నీవు వెళ్ళవద్దు," అని అతడు దేవునియొక్క ఖచ్చితమైన నిర్ణయమును పొందుకున్న తర్వాత, అయితే, మీరు చూడండి, దానిని చేయడానికి బదులుగా, కయీను విషయములో వలెనే, కోరహు విషయములో వలెనే అది జరిగినది, అతడు అసూయపడ్డాడు, మరియు ఎలాగైనాసరే, వెళ్ళడానికి, అతడు——అతడు ఒక కారణము కొరకు చూశాడు.

123 గమనించండి, అతనియొక్క సంఘశాఖ ప్రధానకార్యాలయము, అతడు, "లేదు, నేను అక్కడికి వెళ్తానని నేను అనుకోవడంలేదు. వారితో నేను చేసేది ఏదైనా ఉన్నదని నేను అనుకోవడంలేదు. నేను ఆ ప్రజలతో వాదించను, ఎందుకనగా వారు ఆయన ప్రజలని దేవుడు నాకు చెప్పాడు, మరియు నేను వెళ్తానని నేను అనుకోవడంలేదు," అని చెప్పి తిరిగి వెనుకకు పంపాడు. అతడు గనుక దానితోనే నిలిచియుంటే బాగుండేది!

కానీ, అతని హృదయ అంతరంగములో, వారంటే అతనికి ఇష్టము లేదు. చూశారా? వారు అతని గుంపుకు చెందినవారు కారు. మరియు అతని గుంపునకు చెందనిది ఏదైనా, "అసలు అది ముందే, సరియైనది కానట్లే." చూశారా? మరియు అతడు దిగువున వారివైపు చూసి, ఇట్లన్నాడు, "ఆ ప్రజలు చేసిన కొన్ని నీచమైన కార్యములు ఉన్నాయి. అటువంటి ఒక జనమును ఒక

పరిశుద్ధుడైన దేవుడు నిశ్చయంగా శపిస్తాడు. వారు——వారు పామరులు. మనవలె వారు విద్యావంతులు కారు. మనము తెలివిగల ప్రజలము. ఓ, వారు దేవుడిని సేవిస్తున్నామని చెప్పుకుంటున్నారు, కానీ, వారిని చూడండి, అసలు వారు ఏపాటివారు? ఒక గుంపు, ఏమిటీ, ఒక బానిసల గుంపైయున్నారు, బురద-పని చేసేవారైయున్నారు, ఐగుప్తీయులచేత అక్కడికి తరమబడిన ప్రజలైయున్నారు. ఇంకేంటీ, అటువంటి ఒక మురికి గుంపుతో దేవుడెన్నడూ ఎటువంటి వ్యవహారమును కలిగియుండడు!"

124 ఆ కొట్టబడిన బండను మరియు ఆ ఇత్తడి సర్పమును, ఆ అగ్నిస్తంభమును చూడటంలో అతడు విఫలమయ్యాడు. అతడు ఒక నైతిక దృష్టి నుండి వారికి తీర్పు తీర్చడానికి ప్రయత్నించాడు. దేవునియొక్క ఉన్నత పిలుపును చూడటంలో అతడు విఫలమయ్యాడు. కృప ద్వారా, ఎన్నిక ద్వారా, వారు ఆ వరుసలో ఉన్నారు, మరియు దేవుని వాక్యముతో ఉన్నారు. మరియు అతడు వారిని శపించగోరినప్పుడు, "నీవు దానిని చేయవద్దు. వారు నా వారు. వారి జోలికి పోకు. నీవు వారిని ముట్టకు సుమీ," అని దేవుడు అన్నాడు.

125 ఇప్పుడు, కాబట్టి ఆ మనిషి వెనుకకు తిరిగి, వెళ్ళిపోయాడు. ఇప్పుడు అతడు తిరిగి వెళ్ళినప్పటికి కూడా, అతనియొక్క సంఘశాఖ ప్రధాన కార్యాలయమును గమనించండి. వారు మరింత పలుకుబడిగల ఒక గుంపును పంపించారు. ఈసారి బహుశా కొందరు, కేవలం సాధారణ సంఘసభ్యులకు బదులుగా, ఈసారి దైవజ్ఞాన పండితులు వెళ్ళియుండవచ్చును. వారు బహుశా బిషప్పులు, లేదా రాష్ట్ర ప్రెస్బిటర్లు కావచ్చును, మొత్తానికి...అతడు ఒక——ఒక——ఒక ఉన్నతమైన గుంపును, మరింత పలుకుబడి గలవారిని, మరింత విద్యావంతులైయుండి మరియు అతనికి ఆ ప్రణాళికను మరింత మెరుగుగా వివరించగలిగేవారిని, తర్కముతో అది సమంజసమేనని అనిపించే విధంగా చేయగలిగేవారిని పంపించారు.

126 చూడండి, కయీను చేసింది అదే; అతడు తర్కించాడు. కోరహు చేసింది అదే; అతడు తర్కించాడు. తర్కములు చేసేవాడు కాదు.

"మనము తర్కములను పడద్రోస్తాము." మిగతా ఏది ఏమి చెప్పినా గానీ, మనము దేవుడిని నమ్ముతాము. మనము దేవుడిని నమ్ముతాము. దేవుడు చెప్పినదానిని మనము తర్కించము. మీరు దానితో తర్కించలేరు. మీరు దానిని విశ్వాసము ద్వారానే అంగీకరించవలసియున్నారు. మరియు మీకు తెలిసిన దేనిగురించైనా, మీరు ఇక తర్కించాల్సిన అవసరము ఉండదు. ఆయన దానిని ఎలా చేస్తాడో నాకు తెలియదు; నేను కేవలం ఆయన దానిని చేస్తాడని నమ్ముతాను. ఆయన ఆ వాగ్దానమును ఎలా నిలబెట్టుకోబోతున్నాడో నాకు తెలియదు; కానీ ఆయన దానిని చేస్తానని ఆయన చెప్పాడు. నేను దానిని నమ్ముతున్నాను. అది దేవుని వాక్యమైయున్నదని నేను నమ్ముతున్నాననే ఆధారముపై నేను దానిని అంగీకరిస్తాను.

"మంచిది, నీవు దానితో ముందుకు కొనసాగలేవు," అని మీరంటారు. నేను దానితో ఎలా కొనసాగుతానో నాకు తెలియదు, కానీ "దానిని చెప్పు," అని ఆయన చెప్పాడు.

నా బ్యాప్టిస్టు సంఘకాపరి నాతో చెప్పినది నాకు జ్ఞాపకమున్నది, ఇట్లన్నాడు, "ఏంటీ, బిల్లీ, నీవు ఆలయంలోని స్తంభాలకు బోధిస్తావు. ఏంటీ, అటువంటిదానిని ఎవరైనా వింటారని నీవు అనుకుంటున్నావా?"

నేను ఇట్లు చెప్పాను, "దేవుడు ఆ విధంగా చెప్పాడు."

ఇట్లన్నాడు, "ఏడవ-తరగతి విద్యతో, రాజులకు ప్రార్థించడం, మరియు ప్రపంచానికి ప్రకటించడం అనేది నీవు ఏ విధంగా చేయబోతున్నావు?"

127 నేను ఇట్లు చెప్పాను, "నేను దానిని ఏ విధంగా చేయబోతున్నానో నాకు తెలియదు, కానీ, ఆయన దానిని చెప్పాడు, మరియు నాకు అది చాలు." చూశారా? "ఆయన దానిని చెప్పాడు. అది ఎలా జరిగించబడుతుందో నాకు తెలియదు."

అతడు ఇట్లన్నాడు, "నీవు ఏ ప్రపంచము ఎదుట నిలబడి, దైవిక స్వస్థత అనే ఈ అంశముపై మరియు మొదలగువాటిపై మాట్లాడబోతున్నావో, అట్టి ఈ గొప్ప విద్యావంతమైన ప్రపంచము, వారు దానిని నమ్ముతారని నీవు అనుకుంటున్నావా?"

128 నేను ఇట్లన్నాను, "వారు దానిని నమ్ముతారో లేదో అని తెలుసుకోవడం నా పని కాదు." నేనింకా ఇట్లన్నాను, "దానిని బోధించడం నా కర్తవ్యమైయున్నది. ఆయన నాతో చెప్పినది అదేయైయున్నది. ఆయన నాతో ఉంటాడని ఆయన చెప్పాడు, మరియు అది ఏమి చేస్తుందో ఆయన నాకు చెప్పాడు."

మరియు అది ఏమి చేస్తుందని ఆయన చెప్పాడో అది సరిగ్గా దానినే చేసినది. "మొదట, వారి చేతులను పట్టుకో, పిదప నీవు వారి హృదయ రహస్యాలను సైతం ఎరుగుదువు." మరియు నేను దాని గురించి మీకు చెప్పాను, మరియు అది ఆ విధంగానే జరిగినది. అది దానిని ఎలా చేస్తుంది? అది దానిని ఎలా జరిగిస్తుందో నాకు ఇప్పటికీ తెలియదు. అది ఎలా జరిగించబడుతుందనేది నా పని కాదు; అది కేవలం జరుగుతుంది.

129 "ఆ పైకి వెళ్ళి మరియు ఆ పర్వతం మీద కూర్చో, మరియు నేను నిన్ను పోషిస్తాను. నిన్ను పోషించడానికి నేను కాకులను నియమించాను," అని దేవుడు ఏలీయాతో చెప్పినప్పుడు దానిని ఎవరు వివరించగలరు? ఒక కాకి ఏ విధంగా ఒక రొట్టె ముక్కను మరియు ఒక—ఒక చేప ముక్కను కాల్చి, మరియు దానిని ఒక ప్రవక్త దగ్గరకు తీసుకురాగలదు? అది నేను వివరించగలిగే దేనికంటెను మించియున్నది. మీరైనా వివరించగలరని నేను అనుకోవడంలేదు, లేదా ఇంకెవ్వరైనా వివరించలేరు. కానీ ఆయన దానిని చేశాడు. అదే అవసరమైయున్నది. ఆయన దానిని చేశాడు, మరియు దానిని గూర్చిన సత్యము అదేయైయున్నది.

ఆయన దానిని ఎలా చేశాడు, నాకు తెలియదు; అది నా పని కాదు. కానీ ఆయన దానిని చేశాడు. ఆయన భూమిని ఎలా చేశాడు, నాకు తెలియదు; కానీ ఆయన దానిని చేశాడు. ఆయన తన కుమారుడిని ఎలా పంపాడు, నాకు తెలియదు; కానీ ఆయన దానిని చేశాడు. ఆయన మృతులలోనుండి ఎలా లేచాడు, నాకు తెలియదు; కానీ ఆయన దానిని చేశాడు. ఆయన నన్ను ఎలా రక్షించాడు? నాకు తెలియదు; కానీ ఆయన దానిని చేశాడు. అది నిజము. ఆయన నిన్ను ఎలా రక్షించాడు? నేను నీకు చెప్పలేను; కానీ ఆయన దానిని చేశాడు. ఆయన

నన్ను ఎలా స్వస్థపరిచాడు? నాకు తెలియదు; కానీ ఆయన దానిని చేశాడు. ఆయన దానిని చేస్తానని వాగ్దానము చేశాడు, మరియు ఆయన తన మాటను నిలబెట్టుకుంటాడు.

ఇప్పుడు, బిలాము దానిని ఎరిగియుండాల్సినది, మరి అతడు మెరుగుగా ఎరిగియున్నాడు కూడా.

130 గమనించండి, పలుకుబడిగల, ఈ మెరుగైన గుంపు, వచ్చినది, మరియు ఎందులో మెరుగైనది? వారు మెరుగైన బహుమతులను కలిగియున్నారు. మరియు అది మాత్రమే కాదు, వారు అతనికి ఎక్కువ డబ్బును ఇవ్వగలిగారు, మరియు వారు అతనికి, ఉన్నత స్థానమును ఇస్తామని ప్రతిపాదన ఇచ్చారు. "ఇప్పుడు, సంఘసంస్థలో కేవలం ఒక సాధారణమైన సేవకునిగా మాత్రమే కాకుండా, మేము నిన్ను జిల్లా పర్యవేక్షణ అధికారిగా చేస్తాము. చూశారా? నీవు గనుక కేవలం ఆ గుంపు ప్రజలను అక్కడి నుండి వెళ్ళగొడితే, చూడు, మరియు దానిని ఆపివేస్తే, మేము——మేము నీ కొరకు ఏదైనా చేస్తాము." ఓ, వారు అతనికి ఒక గొప్ప స్థానాన్ని ప్రతిపాదన చేశారు. ఇట్లన్నారు, "నీవు ఎంతగా ఆశీర్వదించితే..." ఇట్లు చెప్పాడు, "నీకు తెలుసా, నేను నీకు పదోన్నతి కల్పించడానికి సమర్థుడను." అతడు తనవద్దకు వచ్చే మాటలను ఎక్కడనుండి పొందుకుంటున్నాడో చూడండి, దేశముయొక్క శిరస్సు నుండి పొందుకుంటున్నాడు.

131 మోషే తనవద్దకు వచ్చే మాటలను ఎక్కడనుండి పొందుకుంటున్నాడు? పరలోకపు రాజు నుండి పొందుకుంటున్నాడు. ఒకటి దేవునియొక్క వాగ్దాన వాక్యమైయున్నది, "నేను మిమ్మల్ని వాగ్దాన దేశమునకు తీసుకెళ్తాను, మరియు ఏ మనుష్యుడును మీ యెదుట నిలువజాలడు. నేను మీకు ముందుగా కందిరీగలను పంపి, మరియు వారిని కుడి ఎడమలకు వెళ్ళగొడతాను. మరియు మీరు ఆ దేశమును స్వాధీనపరచుకోబోతున్నారు. నేను వాగ్దాన-...నేను ఇదివరకే దానిని మీకు ఇచ్చాను. వెళ్ళండి, దానిని తీసుకోండి, దానిని స్వాధీనపరచుకోండి; అది మీదే." మరియు ఇప్పుడు, చూడండి, మోషే ఆయన చెప్పేది వింటున్నాడు. మరియు ఈ మనుష్యుడు తన స్వంత హృదయంలో దేని గురించైతే అసూయ కలిగియున్నాడో దానివరకు వచ్చేదాకా అతడు విన్నాడు, మరియు కాబట్టి పిదప అతడు తనయొక్క సార్వత్రిక శిరస్సునొద్దకు వెళ్ళాడు. చూశారా?

132 గమనించండి, ఒక ఉన్నతమైన పదవి. అతడు ఇట్లు చెప్పాడు, "నేను నీకు పదోన్నతి కల్పించగలనని నీకు తెలుసా? నేను నిన్ను ఒక ఉన్నత స్థానానికి మారుస్తాను. నేను నీ కొరకు ఇంకా ఎక్కువ చేస్తాను. నేను నీ జీతం పెంచుతాను. నేను నీకు మంచి జీతం ఇస్తాను." మరియు అతడు వీటన్నిటినీ అతనికి ప్రతిపాదించినప్పుడు, అది అతనికి గ్రుడ్డితనమును కలుగజేసినది.

133 ఈనాడు లోకములో ఎంతమంది బిలాములు ఉన్నారు కదా, ఒక ఉన్నతమైన పదవికి, ఒక మెరుగైన సంఘమునకు, ఏదో ఒక దానిని గూర్చి ఇవ్వబడే మాటకు లొంగిపోయేవారు ఉన్నారు! వాక్యమునకు మరియు దేవునియొక్క కార్యములకు ఒక మనుష్యుని కళ్ళు తెరువబడినప్పుడు... మరియు పలుకుబడిగల, ఆ మంచి వ్యక్తి, దేవునియొక్క సేవకునిగా ప్రారంభమవుతాడు, మరియు అతడు ఒక మంచి సంఘసమూహమును

కలిగియుంటాడు. కొంతకాలం తర్వాత, పరిశుద్ధాత్మ బాప్తిస్మము అతని ఎదుటకు తీసుకురాబడుతుంది; యేసు నామములో బాప్తిస్మము అతని ఎదుటకు తీసుకురాబడుతుంది, మరి అది ఒక లేఖనమైయున్నది మరియు బాప్తిస్మమునివ్వడానికి ఏకైక లేఖనానుసారమైన విధానమైయున్నది. మరియు అది అతని ఎదుటకు తీసుకురాబడినప్పుడు, మరి అతడు దానిని ప్రారంభిస్తే వారు అతణ్ణి కోల్పోబోతున్నారని సంఘశాఖకు తెలిసినప్పుడు, వారు అతనికి ఒక మెరుగైన పదవిని మరియు సంఘములో ఒక మార్పును ప్రతిపాదిస్తారు. చూడండి, మరలా, అదే పాత బిలామీయత్వమైయున్నది, సరిగ్గా ఆదియందు ఉన్నట్లే ఉన్నది.

134 ఇప్పుడు, ఆ బైబిలు గ్రంథమును చదివే ఆ వ్యక్తి, అతడు దానిని చదివినప్పుడు అది సత్యమని చూడకుండా ఉండలేడు. "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ" అనే బిరుదులను ఉపయోగించి ఎవ్వరూ ఎన్నడూ బాప్తిస్మమివ్వలేదు. అది ఒక క్యాథలిక్ మతాచారమైయున్నదే గాని ఒక బైబిలు బోధన కాదు. చివరి అపొస్తలునియొక్క మరణము తర్వాత మూడువందల సంవత్సరాల వరకు, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందడం కాకుండా, బైబిలు గ్రంథములో ఏ వ్యక్తియు మరే విధంగాను బాప్తిస్మము పొందలేదు. క్యాథలిక్ సంఘము దానిని ప్రారంభించినది, మరియు ఆ మిగతావారు దాని వద్దకు వచ్చారు. మరియు తన అధ్యయనంలో కూర్చొని, దానిని చూసే ఏ సేవకుడైనా, అది సత్యమని తెలుసుకుంటాడు, కానీ పేరుప్రఖ్యాతల కోసం, తన పదవిని కాపాడుకోవడం కోసం, ప్రజల మధ్య మంచివాడు అనిపించుకోవడం కోసం, అతడు రాజీపడతాడు.

"మంచిది," మీరు ఇట్లంటారు, "దేవుడు అతణ్ణి దీవించాడు."

135 నిశ్చయంగా, వారిలో కొందరు స్వస్థతా వరములను కలిగియున్నారు, వారిలో కొందరు గొప్ప కూటములను కలిగియున్నారు. మరియు అది వారిని స్థిరముగా హెచ్చరిస్తూనే ఉంటుంది, మరియు మీరైనా లేదా ఏ ఇతర వ్యక్తియైనా ఏమి పొందుకుంటారో అదే జవాబును వారు కూడా దేవునియొక్క వాక్యము నుండి పొందుకుంటారు; దేవుడు మారడు. నా భావమేమిటో గ్రహిస్తున్నారా?

136 బిలాము, ఒక ఉన్నత పదవి కొరకు, ఆలోచించాడు. ఇప్పుడు చూడండి, ఆ మెరుగైన గుంపు వచ్చినప్పుడు, సరి...బిలాము, ఇక్కడ, ఒక వంచనకరమైన మాటను ఉపయోగించాడు. చూశారా? అతడు ఇట్లన్నాడు...ఆ—ఆ మెరుగైన గుంపు తిరిగి వచ్చినప్పుడు, అతడు—అతడు ఇట్లు చెప్పాల్సింది, "నా యొద్ద నుండి వెళ్ళిపోండి! నేను మీకు దేవుని మాటను చెప్పాను. వెళ్ళిపోండి! ఇది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది." అయితే, మీరు చూడండి, బహుమతులు, మరియు మరింత పేరుప్రఖ్యాతులు పొందాలనే కోరిక!

137 ఓ, వారు దానిని చేయడానికి ఎంతగానో ఇష్టపడతారు! "మేము నిన్ను ప్రపంచమంతటికీ పంపిస్తాము. మేము నీకు ఒక ప్రత్యేకమైన విమానమును ఇస్తాము. నీవు గనుక కేవలం దీనిని చేసినట్లైతే మేము ప్రతీచోటా నీ కూటముల కొరకైన ఖర్చులను భరిస్తాము..." ఓ, వద్దు. అహ్-హహ్. చూశారా?

వాక్యము ఏమి చెప్తుందో మనకు తెలుసు. దేవుడు ఏమి చెప్పాడో మనకు

తెలుసు. దేవుని సహాయము ద్వారా, మనము దానితో నిలబడబోవుచున్నాము. చూశారా? ఎటువంటి హామీయైనా అనవసరం, మీరెంత చెల్లించగలిగినా అనవసరం, మరియు మీరు—మీరు *దీనిని, దానిని,* లేదా ఆ మరొకదానిని ఎంతగా ఇవ్వగలిగినా అనవసరం; మాకు **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అన్నది కావాలి, మరియు మొదటిగా ఆయన ఇక్కడ ఏమి చెప్పాడన్నది కావాలి.

"మంచిది, సంఘము ఏమి చెప్పిందంటే అని అంటారు, 'అది తర్వాత విషయం.'"

ఆదిలో దేవుడు ఏమి చెప్పాడో అదే మనకు కావాలి. "మరియు దానికి ఏదైనా కలిపినా లేదా దానిలోనుండి ఏదైనా తీసివేసినా, మీ పేరు సైతం జీవగ్రంథములో నుండి తీసివేయబడుతుంది; దానికి ఒక్క మాటను కలిపినా, లేదా దానిలోనుండి ఒక్క మాటను తీసివేసినా అంతే." ఆయన ఏమి చెప్పాడన్నది మనకు కావాలి; సంఘము ఏమి చెప్పిందో కాదు, డాక్టర్ జోన్స్ ఏమి చెప్పాడన్నది కాదు, ఇంకెవరు ఏమి చెప్పారన్నది కాదు. **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** ఏమి చెప్పినదో మనకు కావాలి, వాక్యము ఏమి చెప్పినదో మనకు కావాలి.

138 అయితే ఇప్పుడు బిలాము, దేవుని సేవకుడని మనము కనుగొన్నాము. మరియు అటువంటి అనేకులు బయలుదేరతారు, మరియు దేవునిచేత అభిషేకించబడతారు, మరియు అనేక విషయాలలో దేవుని వాక్యమును మాట్లాడతారు; కానీ సంపూర్ణ సత్యము విషయానికి వచ్చినప్పుడు మాత్రం, వారు దానిని అంగీకరించరు.

139 ఇక్కడ గమనించండి, ఒక దేవుని ప్రవక్తగా, అతడు అసలు ముందే, అటువంటి ఒక గుంపులో పట్టబడియుండకూడదు. అతడు వారితో వెళ్ళియుండకూడదు. అయితే, గమనించండి, పేరుప్రఖ్యాతల కొరకు, చూడండి, అతని మనస్సాక్షికి నచ్చజెప్పుకోవడం కోసము, అతడు ఇట్లన్నాడు, "మంచిది, రాత్రంతా వేచియుండండి, మరియు నేను మరలా ప్రయత్నిస్తాను." చూశారా, "మరలా ప్రయత్నించడమా"? నీవు దేని కొరకు మరలా ప్రయత్నించాలనుకుంటున్నావ్?

140 ఏమి చెప్పాలో దేవుడు ఇదివరకే అతనితో చెప్పాడు. "నీవు వెళ్ళడంలేదని వారితో చెప్పు," అని దేవుడు చెప్పాడు. అదే ఆయనయొక్క అసలైన మాటయైయున్నది. "నేను వెళ్ళడంలేదు. 'మరియు నీవు వెళ్ళవద్దు. నేను ఆశీర్వదించినదానిని నీవు శపించవద్దు.'" ఇప్పుడు కొంతసేపటి తర్వాత, అది అతనికే ఎలా బెడిసికొట్టిందో గమనించండి. చూశారా? మరియు ప్రతిసారి, అది అలాగే జరుగుతుంది. దేవుడు ఏదైనా చెప్పినప్పుడు, ఆయన భావము అదేయైయున్నది. ఆయన దాని విషయమై తన మనస్సును మార్చుకోడు. ఆయన సరిగ్గా తన వాక్యముతోనే నిలబడతాడు. ఎవరు ఏమి చెప్పినా లెక్కలేదు, ఆయన సరిగ్గా ఆ వాక్యముతోనే నిలబడతాడు.

141 ఇప్పుడు, బిలాము శ్రేష్ఠమైన అవగాహనను కలిగియుండవలసియున్నాడు. అతడు అటువంటి సహచరులనుండి తననుతాను వేరుచేసుకొనియుండాల్సినది. అయితే అందమైన ఆ బహుమతులన్నీ కనిపిస్తున్నాయి మరియు "నేను దానిని చేయగలనని నీకు తెలుసు. నేను బిషప్పును. నేను చేయగోరిందల్లా నేను

చేయగలుగుతాను, మరియు నీవు వచ్చి నా కొరకు దానిని చేస్తే నేను నిన్ను ఉన్నత పదవిలోకి పంపిస్తాను," అని చెప్పిన, ఈ రాజుయొక్క వాగ్దానము కనిపిస్తున్నది.

మరియు "దానిని చేయవద్దు," అని దేవుడు అతనితో చెప్పాడు.

142 మరైనను "మీరు, మీరు రాత్రంతా వేచియుండండి, మరియు నేను—నేను మరలా ప్రయత్నిస్తాను," అని బిలాము చెప్పాడు.

చూడండి, అతడు వాక్యమును కలిగియున్నాడు. దాని గురించి మీరు ఇక ఎంతమాత్రము వాదించాల్సిన పనిలేదు. దేవుడు దానిని చెప్పేశాడు. అటువంటి ఒక గుంపుతో ఉన్నప్పుడు, మీరు గనుక వారిని ఆ విధంగా చేయనిచ్చినట్లైతే, వారు మాటలతో మిమ్మల్ని దేవుని చిత్తమునుండి బయటకు తీసుకెళ్తారు.

143 ఒకసారి యోబు అను పేరుగల ఒక ప్రవక్త యొద్దకు ఒక గుంపు వచ్చినది. వారు అతణ్ణి మాటలతో బయటకు తీసుకురాలేకపోయారు. అతడు ఆ దర్శనమును చూశాడు. సరియైనదేదో అతనికి తెలుసు.

బిలాము దర్శనమును చూశాడు, అయినా కూడా అతడు దానితో నిలబడలేదు.

144 "ఓ, యోబు, నీవు *దీనిని* చేయవలసియున్నది, నీవు దానిని చేయవలసియున్నది," అని అతని సంఘపు గుంపులు ఎంతగా చెప్పినా మార్పులేదు. చివరికి అతని భార్యను కూడా, "నీవు ఒక బుద్ధిహీనురాలు వలె మాట్లాడుతున్నావు," అని అతడన్నాడు. చూశారా? "ప్రభువు ఏమి చెప్పాడో నాకు తెలుసు. ఆయన ఏమి కోరాడో నాకు తెలుసు, మరియు సరిగ్గా దానినే నేను చేశాను." చూశారా, దేవుడు అతనితో ఏమి చెప్పాడో దానితోనే అతడు నిలబడ్డాడు.

145 గమనించండి, బిలాము తన మనసాక్షికి నచ్చజెప్పుకోడానికి ఈ వంచనకరమైన మాటను ఉపయోగిస్తున్నాడు. చూశారా? అతడు ఇట్లన్నాడు, "సరి, నేను—నేను కనుగొంటాను. నేను మరలా ప్రయత్నిస్తాను." ఇప్పుడు, అక్కడే మీరు, ఆ తర్వాతి విషయము నొద్దకు వస్తారు. కేవలం వారి మనస్సాక్షికి నచ్చజెప్పుకోడానికి, మత్తయి 28:19 ని వంచనకరముగా ఉపయోగించుటకు ఇష్టపడే బిలాములు ఈ రాత్రి మనకు ఎంతమంది ఉన్నారు కదా? వారి మనస్సాక్షికి నచ్చజెప్పుకోడానికి మలాకీ 4ను ఉపయోగించగోరేవారు ఎంతమంది ఉన్నారు కదా? కేవలం వారి మనస్సాక్షికి నచ్చజెప్పుకోడానికి లూకా 17:30 ని ఉపయోగించగోరేవారు ఎంతమంది ఉన్నారు కదా? ఈ విషయాలను ఉపయోగించగోరుతూనే, మరైనను, "మంచిది, నేను మీకు చెప్తున్నాను కదా, వారు ఆ విషయంలో అంతా గందరగోళమయ్యారని నేను—నేను నమ్ముతున్నాను" అని చెప్పేవారు ఎంతమంది ఉన్నారు కదా?

146 మరియు పిదప ఇక్కడ బిలాము ఈ విధంగా చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు, "బహుశా దేవుడు గందరగోళమయ్యాడేమో. నేను మరలా ప్రయత్నిస్తాను, చూడండి, ఆయన ఏమి చెప్పాడో చూస్తాను." ఇప్పుడు, ఆయనకు నీ హృదయము తెలుసు. గమనించండి, బిలాము తన స్వంత మనసాక్షికి నచ్చజెప్పుకోడానికి ఈ వంచనకరమైన మాటను ఉపయోగించాడు, ఎందుకంటే, వాస్తవానికి, అతడు ఆ డబ్బును ఆశించాడు. అతడు ఆ హోదాను కోరుకున్నాడు. అతనికి

అది కావాలనుకున్నాడు. అతడు ఆ పనిని కావాలనుకున్నాడు. తనను ఒక ఫలానా-ఫలానా విద్వాంసుడిగా, గొప్పగా చూడాలని, అతడు ఆ స్థానము కావాలనుకున్నాడు. కాబట్టి అతడు——అతడు, "నేను మరలా ప్రయత్నిస్తాను" అని చెప్పాడు.

147 ఓ, ఈ రాత్రి లోకములోని బిలాములను చూడండి, హామీ ఇవ్వబడిన పదవులు, పేరు ప్రఖ్యాతులు! ఓ, మై! వారు దానితో వారి మనస్సాక్షిని మొద్దుబారేలా చేస్తారు. ఎందుకంటే వారియొక్క సంఘశాఖలు, వారు ఇట్లంటారు, "నీవు దానిని చేసినట్లైతే, నీవు బయటకు వెళ్ళడమే. నీవు మంచివాడవని నాకు తెలుసు, మరియు మేము నిన్ను ప్రేమిస్తున్నాము," మరియు అతడు నిజంగా మంచివాడే, "మేము నిన్ను ప్రేమిస్తున్నాము. కానీ నీవు దానిని బోధించకూడదు. నీవు దానిని చేయకూడదని మా——మా సిద్ధాంతము చెప్తున్నది. ఫలానా-ఫలానా విద్వాంసుడు అది ఈ విధంగా ఉన్నదని చెప్పాడు. ఇప్పుడు నీవు గనుక మాతో ఉంటే, నీవు దానిని ఈ విధంగానే నమ్మవలసియున్నది. ఇప్పుడు, నీవు కోరినట్లైతే, నీవు చాలా కష్టకాలం గడిపావని నాకు తెలుసు, సరి, నేను నీకు ఉన్నత పదవి కల్పించగలనేమో, బహుశా వేరే సంఘములోకి బదిలీ చేయగలనేమో చూస్తాను." ఓ, బిలామా! దేవుని చిత్తము నీకు తెలిసినప్పుడు, నీవు దానిని చేయుము! దేవుడు తన మనస్సు మార్చుకోబోవడంలేదు. లేదు.

148 అతనికి దక్కే ప్రతిఫలం కోసం, సత్యాన్ని దాటివేయగలుగుటకు, ఏదో ఒక సాకు కోసం చూశాడు. అతడు ఇట్లన్నాడు, "సరి, నేను——నేను మరలా ప్రయత్నిస్తాను." ఇప్పుడున్న బిలాములను గమనించండి.

149 కాబట్టి ఇప్పుడు గుర్తుంచుకోండి, ఈ గొప్ప ప్రఖ్యాతిగాంచినవారితో, అతని మనస్సాక్షి ఇదివరకే మొద్దుబారిపోయి మరియు మందగించియుండగా, రెండవ రాత్రి అతడు వచ్చినప్పుడు, దేవుడు అతడు వెళ్ళడానికి అనుమతించాడు. ఇప్పుడు, దేవుడు ఎన్నడూ తన మనస్సు మార్చుకోలేదు, అయితే ఆయన అతనికి ఆయనయొక్క అనుమతిపూర్వకమైన చిత్తమును ఇచ్చాడు. "అలాగైతే వెళ్ళు." అయితే అది పని చేయదని అతడు కనుగొన్నాడు.

150 బిలాము హృదయములో ఏమున్నదో దేవుడు ఎరిగియున్నాడు. అతడు ఒక ప్రవక్తయైనప్పటికినీ, అతడు ఆ పరిశుద్ధ-గుండ్రాళ్ళను ద్వేషించాడని ఆయనకు తెలుసు, మరియు అతడు——మరియు అతడు కేవలం...అతడు——అతడు ఎలాగైనా, వారిని శపించాలని కోరబోతున్నాడని ఆయనకు తెలుసు. మరియు దానిని చేయవద్దని దేవుడు అతనికి చెప్పాడు, కానీ అయినను అతడు వచ్చి, మరలా, దానిని చేయగోరాడు, కాబట్టి అతడు వెళ్ళాడానికి దేవుడు అతనికి అనుమతించాడు. "వెళ్ళు," అని దేవుడు చెప్పాడు. ఇప్పుడు, గుర్తుంచుకోండి, ఆయన తన మనస్సును ఎన్నడూ మార్చుకోలేదు.

151 గమనించండి, వారిని శపించాలన్నది అతని కోరికయైయున్నది. మూఢులని అతడు ముద్రవేసిన ఆ ప్రజలను, అతడు వారిని శపించగోరాడు. అతడు ఒక హోదాను కోరుకున్నాడు. అతడు వారితో ఎటువంటి సంబంధమును పెట్టుకోవాలనుకోలేదు, కాబట్టి రాజు కొరకు అతడు ఈ చిన్న పని చేసినట్లైతే, అప్పుడు అతనికి ఉన్నతమైన పదవి ఇవ్వబడుతుందని అతడు అనుకున్నాడు. దేవుడు తన మనస్సునైనా లేదా తన వాక్యమునైనా ఎన్నడూ మార్చుకోలేదు.

అయితే ఆయన అతని హృదయ వాంఛను, నీ హృదయ వాంఛను నీకిస్తాడు. ఆయన దానిని వాగ్దానము చేశాడు. మీకు అది తెలుసా? నీ హృదయ వాంఛను అనుగ్రహిస్తానని ఆయన వాగ్దానం చేశాడు. మరియు దేవుని వాక్యమునే నీ కోరికగా ఉండనివ్వు. ఆయన చిత్తమునే నీ కోరికగా ఉండనివ్వు, నీ స్వంత చిత్తము ఎన్నడూ కాదు. ఆయన చిత్తమే కావాలి! ఆయన...నీవు ఆయనను దేనినైనా అడిగినప్పుడు, ఆయన దానిని నీకు ఇవ్వనట్లైతే, "ప్రభువా, నీకు కృతజ్ఞతలు. మంచిదేదో నీకే తెలుసు," అని చెప్పు.

152 ఆయన, అనగా దేవుడు ఆ ప్రవక్తను అక్కడ అతని దగ్గరకు పంపి, మరియు "నీ ఇల్లును చక్కబెట్టుకో, నీవు మరణించబోతున్నావు," అని చెప్పినప్పుడు, చివరికి రాజైన హిజ్కియాను గమనించండి.

హిజ్కియా గోడవైపు తన ముఖమును త్రిప్పుకొని మరియు ఎంతో వేదనతో ఏడ్చి, మరియు, "ప్రభువైన దేవా, నీవు నా గురించి ఆలోచించాలని నేను——నేను నిన్ను వేడుకుంటున్నాను. నేను యథార్థ హృదయముతో నీ యెదుట నడుచుకున్నాను. నీవు నన్ను ఇంకా పదిహేను సంవత్సరములు బ్రతుకనిమ్మని నేను నిన్ను కోరుతున్నాను," అని అన్నాడు.

153 "మంచిది." దేవుడు ప్రవక్తతో మాట్లాడి, ఇట్లన్నాడు, "తిరిగి వెళ్ళి మరియు నేను అతని ప్రార్థనను ఆలకించానని అతనితో చెప్పు."

మరి అతడు ఏమి చేశాడు? అతడు దేశమంతటికీ అవమానమును తెచ్చాడు. అతడు దేవుని కోపమును ఎంతగా రగిల్చాడంటే ఆయన అతణ్ణి చంపేసియుండేవాడే. అది నిజము. మీకు అది తెలుసు. దేవుని విషయంలో పడిపోయాడు. అతడు గనుక అలాగే కొనసాగి దేవుడు తన కొరకు మొదట కలిగియున్న ఆలోచననే తీసుకొనియుంటే, అది చాలా మెరుగుగా ఉండేది, దేశముకు, రాజుకు మరియు అందరికీ మేలుకరంగా ఉండేది.

అయితే ఆ ప్రవక్త ఇదివరకే అతనితో ఒక విషయమును చెప్పిన తర్వాత అతడు మరలా వెళ్ళి దేవునియొక్క మాటను అతనితో చెప్పాల్సివచ్చినప్పుడు, అది ఆ ప్రవక్తపై కొంచెం కఠినంగా ఉన్నది. కానీ దేవుడు, "వెళ్ళు" అని చెప్పాడు. అయితే, మీరు గమనించండి, అది ఒక అవమానమును తీసుకొనివచ్చినది.

154 బిలాము ఏమి చేశాడు? దేవునియొక్క చిత్తమును ఎరిగిన తర్వాత కూడా, మరైనను, ఎలాగైనా అతడు దానిని చేయబోతున్నాడని, అతడు మొండిగా ఉన్నాడు. మరియు అది ఏమి చేసినది? గమనించండి. ఆయన తన మనస్సును ఎన్నడూ మార్చుకోలేదు. అతని హృదయములో ఏమున్నదో ఆయనకు తెలుసు.

155 మీకు తెలుసా, తోమా, ఒకసారి అతడు అసలు దానిని నమ్మలేకపోయాడు. లేదు, అతడు——అతడు ఇట్లన్నాడు, "కాదు, నేను దానిని నమ్మలేను. నేను నా చేతితో ఆయన ప్రక్కలో తాకగలిగితే, ఆయన చేతికి మేకులు కొట్టబడిన చోట తాకగలిగితే, సరి, అప్పుడు, అప్పుడే నేను——నేను దానిని నమ్ముతాను."

ఆయన ఇట్లన్నాడు, "తోమా, ఇక్కడికి రా. చూశారా? ఇప్పుడు నీ చేతులను ఇక్కడ ఉంచు."

ఇప్పుడు, ఓ, తోమా ఇప్పుడు ఇట్లన్నాడు, "అది నా ప్రభువే మరియు నా దేవుడే."

156 అందుకాయన ఇట్లన్నాడు, “అవును, నీవు చూశావు, మరియు ఇప్పుడు నీవు దానిని నమ్మావు. ఎన్నడూ చూడకయు నమ్మినవారి ప్రతిఫలము, ఎంత గొప్పది కదా!”

కొన్నిసార్లు ప్రజలు వారు భాషలతో మాట్లాడితేనే పరిశుద్ధాత్మను పొందినట్లు అని అనుకుంటారు. భాషలలో మాట్లాడటాన్ని నేను నమ్ముతాను, నిశ్చయంగా. ఆయన ఒక మంచి దేవుడైయున్నాడు; ఆయన నీ హృదయ వాంఛన నీకు అనుగ్రహిస్తాడు. కానీ నీవు ఎంతగా భాషలతో మాట్లాడినా గాని, మరి ఈ వాక్యమును నిరాకరిస్తే, ఎలాగైనా నీవు తప్పియున్నావు. చూశారా? చూశారా, భాషలు మాట్లాడటం ద్వారా నీవు లోపలికి ప్రవేశించలేవు. నీవు ప్రతి మాటను గైకొనడం ద్వారా లోపలికి ప్రవేశిస్తావు. మరదే పరిశుద్ధాత్మయొక్క ఋజువైయున్నది, నీవు దేవుని వాక్యమును నమ్మినప్పుడేయైయున్నది. చూశారా?

157 భాషలతో మాట్లాడటాన్ని నేను నమ్ముతాను. నేను ఈ ఉదయం చెప్పినట్లుగా, నీవు ఒక క్రొత్త భాషలో మాట్లాడేంతగా నీవు పురిగొల్పబడవచ్చని, నేను నమ్ముతాను. స్వయంగా నేను కూడా, మాట్లాడాను, మరియు అది సత్యమని నాకు తెలుసు. అది నిజమేనని నాకు తెలుసు. కానీ నీవు, నీవు దేవునియొక్క ఎన్నుకోబడిన బిడ్డవనుటకు, అది గురుతు కాదు. చూశారా? నిశ్చయంగా, కాదు. ఆయన ఎన్నడూ చెప్పలేదు...

“అనేకులు నా యొద్దకు వచ్చి, ‘ప్రభువా, నీ నామమున నేను ప్రవచించలేదా మరియు ఈ గొప్ప కార్యములన్నిటినీ చేయలేదా?’ అని చెప్పుదురు. అందుకాయన, ‘అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి తొలగిపోండి. నేను మిమ్మును ఎన్నడూ ఎరుగను’ అని అంటాడు.”

158 నీవు భాషలతో మాట్లాడి మరియు పిదప యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందడానికి నిరాకరిస్తున్నావా? ఎక్కడో ఏదో తప్పున్నది. అవును, నిశ్చయంగా; వాటిలో దేనినైనా, దేవుడు ఇచ్చిన ఆ ఆజ్ఞలలో దేనిని చేయకపోయినా అంతే. ఏదో తప్పు ఉన్నది. కేవలం మీ స్వంత మనస్సాక్షిని పరీక్షించుకొని, మరియు బైబిలు ఏమి——ఏమి చెప్పినదో చూడండి. “తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ” నామములో ఎవరైనా బాప్తీస్మము పొందిన ఏదో ఒక చోటును నాకు చూపించండి. చూశారా? అది అక్కడ లేదు. అయితే, మీరు చూడండి, కొన్నిసార్లు మీ మనస్సాక్షికి నచ్చజెప్పుకోడానికి, మీరు ఇట్లంటారు, “మంచిది...”

మీరు ఇట్లంటారు, “వారు ఎలా ఉండాలన్నది దేవుడు స్త్రీలతో మాట్లాడుతాడు, పొట్టి నిక్కర్లు మరియు అటువంటివి వేసుకోవద్దు అని చెప్తాడు, కానీ, మీకు తెలుసా, సంఘకాపరి ఇట్లు చెప్పాడు...” కాబట్టి వారు సులువైన మార్గాన్ని తీసుకుంటారు.

159 దాని గురించి దేవుడు ఇక్కడ ఏమి చెప్పాడో వారికి తెలుసు. చూశారా? నిశ్చయంగా, దేవుడే ఆలాగు చెప్పాడు.

అయితే ఎలాగైనా, వారు——వారు——వారు దానిని చేయగోరుతారు, చూడండి. వారు ఒక సాకును కనుగొనడానికి ప్రయత్నిస్తారు. ఇట్లంటారు “సరి, అది చాలా హాయిగా ఉందని నేను అనుకుంటున్నాను. అది——అది...లేదంటే గాలి ఆడదు...” అవును.

కానీ పురుషులు స్త్రీలకు భిన్నంగా వస్త్రధారణ చేసుకోవాలి అని దేవుడు చెప్పాడు. "పురుషునికి సంబంధించిన వస్త్రములను స్త్రీ ధరించినట్లైతే, అది ఆయన దృష్టికి హేయము." కాబట్టి అది సరికాదు, అవును, మరియు మీరు దానిని చేయకూడదు. లేదండి. చూశారా? కాబట్టి, ఆ కారణంచేత, అది తప్పైయున్నది.

160 అయితే, మీరు చూడండి, "ప్రభువు నాకు దీనిని చేయమని చెప్పాడు," అంటూ, వారు ఒక సాకును కనుగొనడానికి ప్రయత్నిస్తారు. ఆయన చెప్పలేదని నేను అనను, కానీ, చూడండి, అది ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తము కాదు. అది ఆయనయొక్క అనుమతిపూర్వకమైన చిత్తమైయుంటుంది. అది ఏమి చేస్తుందో మీరు చూశారా? అది ఆ గుంపంతటినీ కలుషితం చేస్తుంది. అది ఆ పాళెమునంతా కలుషితం చేసినది.

161 ఇక్కడ గమనించండి, దేవుడు తన మనస్సును, తన వాక్యమును ఎన్నడూ మార్చుకోలేదు. అయితే ఆయన మంచి దేవుడైయున్నాడు, మరియు అది ఆయనయొక్క చిత్తమునకు వ్యతిరేకముగా ఉన్నప్పటికినీ, ఆయన మీ హృదయ వాంఛను మీకు అనుగ్రహిస్తాడు. మీరు దానిని నమ్ముతున్నారా?

చూడండి, దేవుడు మోషేతో, ఈ అభిషేకించబడిన ప్రవక్తతో, "నీవు అక్కడికి వెళ్ళు" అని చెప్పాడు. ఇట్లన్నాడు, "అక్కడికి వెళ్ళి మరియు ఆ బండతో మాట్లాడుము." అది ఇదివరకే కొట్టబడినది.

162 మోషే తన కోపముతో అక్కడికి వెళ్ళి, కర్రను తీసుకొని, మరియు, "తిరుగుబాటుదారులారా, మేము ఈ బండలోనుండి మీకు నీళ్ళు రప్పించవలెనా?" అని అన్నాడు, మరియు ఆ బండను కొట్టాడు. నీళ్ళు రాలేదు. అతడు మరలా దానిని కొట్టాడు; అవి వచ్చాయి. అది దేవుని చిత్తమునకు వ్యతిరేకమైయున్నది. అది బైబిలు గ్రంథములోని ప్రతి ప్రణాళికను బ్రద్దలు చేసినది; క్రీస్తు రెండవసారి కొట్టబడాలి అన్నట్లుగా అది చూపించినది. చూశారా? క్రీస్తు ఒక్కసారే కొట్టబడ్డాడు. అది ప్రణాళిక అంతటినీ బ్రద్దలుచేసినది. అయితే ఆయన అతనికి ఆయనయొక్క అనుమతిపూర్వకమైన చిత్తమును ఇచ్చాడు. పిదప, తర్వాత, అతడు ఇట్లన్నాడు, "చూడండి, మేము మీ కొరకు నీళ్ళు రప్పించాము. అవును, తిరుగుబాటుదారులారా, నేను దానిని మీ కొరకు రప్పించాను!"

163 దేవుడు ఇట్లన్నాడు, "మోషే, ఇక్కడికి రా. ఇక్కడికి రా. పైన ఇక్కడికి రా... నీవు ఒక నమ్మకమైన సేవకుడిగానే ఉన్నావు." (ఆ ఎత్తు చెప్పులు వేసుకున్న స్త్రీ వలె ఉన్నది, "నీవు దాని పైకి ఎక్కావు," చూడండి.) "ఆ దూరాన్న చూడు. వాగ్దాన దేశమును చూస్తున్నావా?"

"ఓ ప్రభువా!"

"కానీ నీవు అక్కడికి వెళ్ళడంలేదు. దిగువున ఇక్కడ ఆ బండ విషయంలో, నీవు నా అనుమతిపూర్వకమైన చిత్తమును తీసుకున్నావు. నిన్ను నీవు మహిమపరచుకున్నావు, చూడండి, మరియు నన్ను కాదు. నిన్ను నీవు పరిశుద్ధపరచుకున్నావు. నీవు నన్ను పరిశుద్ధపరచలేదు. నేను నీకు ఏమి చేయమని చెప్పానో, అటువంటి నా అసలైన వాక్యమును నీవు గైకొనలేదు." అయినప్పటికీ నీళ్ళు వచ్చాయి.

నీవు రోగుల మీద చేతులుంచినప్పుడు, వారు స్వస్థత పొందవచ్చును. నీవు ప్రవచించవచ్చును, లేదా భాషలలో మాట్లాడవచ్చును. కానీ, విషయమేమిటంటే, ఆయనయొక్క అసలైన వాక్యమును గైకొనుము! స్నేహితుడా, దేవుడు తన మనస్సును మార్చుకోడు. నీవు ఆయన ఆజ్ఞను, ఆయనయొక్క చిత్తమును గైకొనవలసియున్నది.

"ఓ, మంచిది, అది శిష్యులకైయున్నది" అని అంటారు.

164 ఆయన మారడు. ఆయన ఇంకనూ ఒక శిష్యుడిని కలిగియున్నాడంటే, అది అదే ఆజ్ఞయౌతుంది. "మీరు సర్వలోకమునకు వెళ్ళి సువార్తను ప్రకటించుడి. నమ్మినవారిని ఈ సూచక క్రియలు వెంబడిస్తాయి". అది ఎన్నడూ మారలేదు. ఆయన మారలేడు.

ఇప్పుడు, "సరే, నేను మీకు చెప్తున్నాను కదా, అది ఈ దినము కొరకు కాదు" అని నీవు చెప్పవచ్చును. ఓ, బిలామీయుడా! మీరు చూస్తున్నారా? చూశారా, దేవుడు మారడు. ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు.

165 కేవలం ఈనాడు బిలామీయులను చూడండి. "ఓ, బైబిలు గ్రంథములో వారు యేసు నామములో బాప్తిస్మము ఇచ్చారని నాకు తెలుసు, కానీ, చూడండి, ప్రజలందరూ..."

ప్రజలు ఏమి చేశారో నేను లెక్కచేయను. "ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున మీరు రక్షించబడలేరు." "యేసుక్రీస్తు నామము ద్వారా తప్ప, పాప క్షమాపణ లేదు." ఏమిటి, నీవు ఎంత మంచివాడవైనా, నీవు ఏమి చేసినా, దానితో దానికి ఎటువంటి సంబంధమూ లేదు. అది దేవునియొక్క అసలైన వాక్యమైయున్నది; మీరు దానితో నిలబడవలసియున్నారు. వ్యూ! మంచిది.

166 "ఆయన వాక్యమునకు విధేయత చూపడం, బలియర్పణ కంటే శ్రేష్ఠమైనది." సౌలు తిరిగి వచ్చిన ఆ సమయాన్ని మీరు గుర్తుంచుకోండి.

167 బిలాము విశ్వాస వరమును కలిగియున్నాడు మరియు దానిని దేవునియొక్క పరిపూర్ణమైన, అసలైన వాక్యము కొరకు ఉపయోగించియుండగలడు.

ఈనాడు రంగములో ఉన్న అనేకమంది, స్వస్థతా వరములను కలిగియున్నవారు అదే కార్యమును చేయగలరు. బయట ఇక్కడున్న అనేకమంది, భాషలతో మాట్లాడేవారు, ప్రవచనాలు చెప్పేవారు, ఒక వరమును కలిగియున్నవారు, దానిని దేవుని రాజ్యము కొరకు ఉపయోగించగలరు, కానీ వారు దానిని చేయరు. వారు...మరియు ఎలాగైనా, దేవుడు వారిని ఆశీర్వదిస్తాడు, అనుమతిపూర్వకమైన చిత్తమును పొందుతారు. అయితే పేరుప్రఖ్యాతల కొరకు, మరియు సుఖభోగముల కొరకు, వ్యక్తిగత లాభాల కొరకు, ఏశావు చేసినట్లుగా, వారి జ్యేష్ఠత్వపుహక్కులను అమ్మివేసుకున్నారు, చూడండి, ఒక సంఘుసంస్థకు అమ్ముడుపోయారు. బిలామువలె, అమ్ముకున్నారు. చూశారా?

ఈ రోజున అనేకులు దానినే చేస్తున్నారు. అది సత్యమని మనకు తెలుసు. వారు తమ జేష్ఠత్వపు హక్కును అమ్మివేస్తారు. హహ్! పరిశుద్ధాత్మను కలిగియున్నామని చెప్పుకుంటూ, స్త్రీలు పొట్టి నిక్కర్లను ధరిస్తారు, పురుషులు వారిని వేదిక మీదకు రావడానికి అనుమతిస్తారు, తలవెంట్రుకలు కత్తిరించుకున్న

స్త్రీలు వేదిక మీద ఉంటారు; వారి ముఖాలకు రంగులు పూసుకొని, మత సంబంధమైన గౌనులను ధరిస్తారు. అదియే సంఘము ఇప్పటివరకు కలిగియున్న అతి పెద్ద అడ్డుబండయైయున్నది.

168 రాజకీయ సంబంధమైన అధికారములలో, రాజ్యసంబంధమైన కాలములో ఇది ఏ సమయమో మీరు తెలుసుకొనగోరితే, యూదులు ఎక్కడున్నారో చూడండి. యూదులు ఎలా ఉన్నారో గమనించండి, ఎందుకనగా వారు ఒక దేశమైయున్నారు. దేశదేశాలు ఎక్కడ నిలబడియున్నవో మీరు తెలుసుకొనగోరితే, యూదులను గమనించండి.

సంఘము ఎక్కడ నిలబడియున్నదో మీరు తెలుసుకొనగోరితే, స్త్రీలను గమనించండి. స్త్రీలలో నైతిక విలువలను గమనించండి, ఎందుకంటే ఆమె సంఘమునకు ఒక సాదృశ్యమైయున్నది. స్త్రీల మధ్య కలుషితాన్ని మీరు చూసినప్పుడు, సంఘములో కలుషితాన్ని మీరు కనుగొంటారు. ఆమె ఏ విధంగా తయారైనదంటే, రంగులు-పూసుకున్న యెజెబెలు వలె అయినది, సరిగ్గా ఆ విధంగానే సంఘము తయారైనది. చూశారా? ఇప్పుడు, అది సత్యమైయున్నది, మరియు అది మీకు తెలుసు. చూశారా? సంఘము ఎక్కడున్నదో మీరు తెలుసుకోవాలనుకుంటే, మీ స్త్రీలలో నైతిక విలువలను గమనించండి. ఎందుకంటే, ఆమె, అనగా సంఘము ఒక స్త్రీయైయున్నది.

దేశముల స్థితిని మీరు తెలుసుకోవాలనుకుంటే, యూదులను గమనించండి.

169 గమనించండి, “వెళ్ళవద్దు,” అనే ఖచ్చితమైన-తుది నిర్ణయమును, వాక్యమును అతడు విన్న తర్వాత, బిలాముతో దేవుడు చెప్పినట్లుగానే ఉన్నది. అవును, అప్పుడు ఆయన అతనితో చెప్పాడు, అతని——అతని హృదయములో, ఏమి చేయాలని ఉన్నదో, ఆయన చూసిన తర్వాత; ఆయన అతనికి తనయొక్క అనుమతిపూర్వకమైన చిత్తమును ఇచ్చాడు, కాబట్టి ఆయన, “వెళ్ళు” అని చెప్పాడు.

170 మరియు మీరు కూడా అదే కార్యమును చేయగలరు. మీరు గనుక సత్యములో నడవగోరనట్లైతే, మీరు వెళ్ళి మరియు ఒక గొప్ప పరిచర్యను కలిగియుండవచ్చును——కలిగియుండవచ్చును. నిశ్చయంగా మీరు కలిగియుండగలరు. అయితే మీరు ఆయనయొక్క అనుమతిపూర్వకమైన చిత్తమును తీసుకుంటున్నారు. మీరు ఆయన వాక్యమును దాటివేస్తున్నారు. ఆయన మిమ్మల్ని అభివృద్ధి చేస్తాడు, నిశ్చయంగా. ఆ---

సరిగ్గా ఆయన బిలాముకు చేసినట్లే చేస్తాడు. అతడు రాణించాడు, కానీ అతడు ఆ ప్రజలను శపించలేకపోయాడు. అతడు దానిని చేయలేకపోయాడు. ఎందుకంటే, అతడు శపించడం మొదలుపెట్టిన ప్రతిసారి, అతడు ఆశీర్వదించాడు. చూశారా, అతడు దానిని చేయలేకపోయాడు. కానీ అతనియొక్క కార్యసాధనములో వర్ధిల్లే విషయానికి వచ్చినప్పుడు, వ్యభిచారము చేయమని, బాలాకు ద్వారా, అతడు ఆ ప్రజలకు బోధించాడు. అతడు ఇశ్రాయేలు పాళెములోనికి వారిని తీసుకొనివచ్చి మరియు వారికి వివాహములు చేయించాడు, ఇట్లన్నాడు, “ఏంటీ, మనమంతా ఒక్కటే. అంతెందుకు, మీరు అదే దేవుడిని ఆరాధిస్తున్నారు. మాకు పైన అక్కడ ఒక ప్రవక్త ఉన్నాడు, మరియు మీకు దిగువున అక్కడ ఒక ప్రవక్త ఉన్నాడు. మరియు మనము మన పితరుల

వలె అదే బల్యర్పణను, అదే యెహోవాను కలిగియున్నాము. ఇప్పుడు, మీరు వచ్చి మాతో ఎందుకని సహవాసము చేయకూడదు?"

బైబిలు ఇట్లు చెప్పినది, "మీరు అవిశ్వాసులతో కలవకండి. వారితో అస్సలు, జోడుగా ఉండకండి. వారు దానిని నమ్మకపోతే, వారి నుండి దూరంగా ఉండండి." చూశారా? "బయటకు వచ్చి, వేరైయుండండి" అని ప్రభువు సెలవిచ్చియున్నాడు, "మరియు నేను మిమ్మల్ని స్వీకరిస్తాను." చూశారా? "వారి అపవిత్రమైన వాటిని ముట్టకండి." అది నిజం. వాక్యమునకు వ్యతిరేకమైన వారి చెత్త, మరియు అటువంటివాటికి, దూరముగా ఉండండి. వాటిని వినకండి.

171 మరియు ఇక్కడ బిలాము అక్కడికి వెళ్ళి మరియు అతడు ప్రజలకు బోధించడం మొదలుపెట్టడాన్ని మనము కనుగొంటాము, మరియు అతడొక తప్పు చేశాడు. మరియు అతడు——అతడు బిలాము మార్గములో పరుగెత్తాడు, అతడు చేసిన విధానములో చేశాడు, బాలాకునకు బోధించాడు, మరియు ఇశ్రాయేలీయులు వ్యభిచరించారు. మరప్పుడు ఇశ్రాయేలు జనాంగమును ఒక తెగులు తాకినది, మరియు ఒక్క దినములోనే వారిలో వేలకొలది మంది చనిపోయారు.

మరియు వారందరు అక్కడ, దేవునియొక్క బలిపీఠము యెదుట ఉండి, ప్రార్థిస్తుండగా, అంతలో ఒక ఇశ్రాయేలీయుడు ఒక మిద్యాను స్త్రీతో వచ్చాడు, ఒక సంఘశాఖ స్త్రీతో వచ్చి, మరియు గుడారము లోపలికి వెళ్ళాడు. మరియు యాజకుని కుమారుడు అక్కడికి వెళ్ళి, మరియు ఒక ఈటెను తీసుకొని వారిద్దరిని చంపాడు. మరి అది దేవునియొక్క ఉగ్రతను నిలిపివేసినది. అది లేఖనమైయున్నదని మీకు తెలుసు. అది నిజమేనా? చూశారా?

172 అయితే ఏమి జరిగినది? బిలాము ఇశ్రాయేలీయులను బలహీనపరచడంలో అతడు విజయం సాధించాడు. అతడేమి చేశాడు? అతడు వారి పాళెమును బలహీనపరచాడు. అతడు వెళ్ళి వారి పాళెమును బలహీనపరచడానికి దేవుడు అనుమతించాడు, మరియు అది ఆ సర్వసమాజమును పాడుచేసినది.

మరియు బైబిలు సత్యము కానట్టి ఒక మతసిద్ధాంతం మొదలైనప్పుడు, అది సర్వసమాజమును పాడుచేస్తుంది. కోరహు వలె, ఎవరో ఒకరు ఒక భిన్నమైన ఆలోచనతో లేచి, మరియు, "సరే, ఇతడు, *అతడు,* ఆ *మరొకరు,* మరియు నేను ఒక భిన్నమైన ఆలోచనను కలిగియున్నాము" అని అంటాడు, అది సర్వసమాజమును పాడుచేస్తుంది. మరియు ఈనాడు సర్వ సంఘసమాజమునకు జరిగింది అదేయైయున్నది. అది నిజము.

173 అతడు చేసినట్లే బోధిస్తున్నారు, కాదేషు-బర్నెయ కొరకు, అనగా వాక్య పరీక్ష కొరకు సర్వసమాజమును బలహీనపరుస్తున్నారు. వారు కాదేషు-బర్నెయాకు చేరుకున్నప్పుడు, అప్పుడు, పాళెము బలహీనమైనది. వారు వెనుకకు తిరిగి వచ్చారు. వారు అలాగే వెళ్ళారు...

గుర్తుంచుకోండి, వారు దేవదూతల ఆహారమును తిన్నారు. వారు ప్రతీ రాత్రి, దేవునియొక్క వాక్యము, ప్రత్యక్షపరచబడుటను కలిగియున్నారు. మరియు వారు ఆహారమును తిన్నారు. వారు బండనుండి నీళ్ళు త్రాగారు. వారందరూ,

అద్భుతాలను చూశారు. వారు మోషేను గమనించారు, మరియు అతని మాటను చూశారు, అతని ప్రవచనాలను, సమస్తమును చూశారు.

మరియు పిదప చివరికి, వారి మధ్యకు వచ్చి తప్పును బోధించినటువంటి, ఈ అబద్ధ బోధకుడు చెప్పేది వారు విన్నప్పుడు, అతడు పాళెమును బలహీనపరిచి, మరియు దాని ద్వారా అభివృద్ధిచెందాడు.

అతడు ఒక మిలియన్-డాలర్ల భవనములను కట్టియుండవచ్చును. అతడు గొప్ప సంఘశాఖలను కలిగియుండవచ్చును. అతడు వేవేలకొలది మందిని చేర్చియుండవచ్చును, మరియు గొప్ప కార్యములను, మహత్తరమైన కార్యములను జరిగించియుండవచ్చును, మరి అతడు ఒక ప్రవక్తయైయున్నాడు. అది సరియే, కానీ, అది దేవుని వాక్యముతో సరితూగనంతవరకు, మీరు దానికి దూరంగా ఉండడం మంచిది.

దేవుడు తన మనస్సును మార్చుకోడు. సరిగ్గా ఆయన వాక్యముతోనే నిలిచియుండండి, ఎందుకంటే చివరకు నిలిచేది వాక్యమేయైయున్నది, వాక్యము వెంబడి వాక్యము. "ఎవడైనను దానినుండి ఒక్క మాటను తీసివేసినా, లేదా దానికి ఒక్క మాటను కలిపినా ఇక అంతే!" అది, ఆ వాక్యముగానే ఉండవలసియున్నది.

174 ఇప్పుడు జాగ్రత్తగా వినండి. వాక్య పరీక్ష వచ్చినప్పుడు, వారు వెళ్ళి మరియు ప్రత్యర్థులు ఎంతో గొప్పగా ఉండటాన్ని చూశారు, వారెన్నడూ చూడనటువంటి అత్యంత బలమైన ప్రత్యర్థులైయున్నారు, ఆ అమాలేకీయులు, వారికంటే పదింతలు పెద్దగా ఉన్నారు. వారు ఇట్లన్నారు, "మేము మిడతలవలె కనబడుతున్నాము. వారి కంచెలు, లేదా వారి పట్టణపు ప్రాకారములు ఎంత వెడల్పుగా కట్టబడ్డాయంటే వారు దానిపై ఒక రథాల పోటీ నిర్వహించవచ్చును, రెండు రథములు, అవి వెళ్ళగలిగేంత వేగముగా వెళ్ళగలవు, వారి పట్టణములయొక్క గోడలపై అవి వెళ్ళగలవు, చూడండి. ఏంటీ, వారి ఈటెలు చాలా, చాలా పొడవుగా ఉన్నాయి. మరియు వారు ఉన్నత దేహులైయున్నారు. ఇంకేంటీ, మనము మిడతలవలె కనబడుతున్నాము. మనము దానిని చేయలేము."

మరియు ఇద్దరు వ్యక్తులు ఆ వాక్యము మీద నిలబడ్డారు, కాలేబు మరియు యెహోషువ, ఇట్లన్నారు, "ఒక్క నిమిషం ఆగండి! ఇరువై లక్షలమంది ప్రజలైన మీరు కేవలం ఒక్క నిమిషం నోరు మూసుకోండి. మనము దానిని చేయడానికి సమర్థులం. చూడండి, వారికంటే మనమే బలవంతులము."

వారు దేనిని ఆధారము చేసుకుంటున్నారు? "నేను మీకు ఆ దేశమును ఇచ్చియున్నాను. అది మీదే," అని దేవుడు చెప్పాడు. మరియు వారు అక్కడే నిలబడ్డారు. అయితే ప్రజలేమో ఇతర జాతులలోనుండి, పెండ్లి చేసుకున్నారు, మరియు వారి మధ్యన అన్ని విధములైన మతవిశ్వాసాలు మరియు ఆచారములు వచ్చి చేరాయి, మరియు వారు కేవలం బలహీనమైపోయి, స్థిరత్వము లేనివారిగా, ఎటువైపు తిరగాలో మరియు ఏమి చేయాలో తోచనివారిగా ఉన్నారు. అవునది నిజం. అక్కడ వాక్య పరీక్ష వచ్చినది.

175 అయినను, ఆయన మీకు అనుమతిని ఇస్తాడు, మీ ఇష్టమును అనుమతిస్తాడు, అనుమతిపూర్వకమైన చిత్తమును జరగనిస్తాడు,

ఎరిగియుండి...మీ హృదయములో ఏమున్నదో ఎరిగియుండి అట్లు చేస్తాడు, అది ఆయనకు తెలుసు.

మీరు ఇట్లంటారు, "సరే, సహోదరుడా బ్రెన్హామ్, నేను ఫలానా-మరియు-ఫలానా దానిని చేస్తాను. అది నన్ను ఇబ్బంది పెట్టదు. దేవుడు ప్రతిరోజు నన్ను ఆశీర్వదిస్తాడు. నేను ఆత్మలో పాడుతాను. నేను ఆత్మలో నాట్యం చేస్తాను. నేను..." దానిని ఆయన అనుమతిస్తాడు. అలాగే కొనసాగండి. అది నిజం. కానీ మీరేమి చేయబోతున్నారు?

176 "నేను పొట్టి నిక్కర్లను ధరిస్తాను, మరియు నేను దీనిని చేస్తాను. అది నన్ను ఇబ్బంది పెట్టదు. నా విశ్వాసము క్రీస్తులో ఉన్నదని నాకు తెలుసు, నేను ధరించేవాటిలో కాదు," అని అంటారు.

కానీ, దాని విషయమై ఏదో ఉన్నదని బైబిలు చెప్పినది. చూశారా? మీరు ఏమి చేస్తారు? బిలాము చేసినట్లే, ప్రతీ ఇతర స్త్రీ ఎదుట, మీరు ఒక అభ్యంతరము కలిగించేవారిగా ఉంటారు. మీ యౌవన అమ్మాయిలకు మీరు ఎటువంటి గతి పట్టిస్తారు? మీరు ఒక గుంపు లోకసంబంధమైన అమ్మాయిలను తయారుచేస్తారు, అది ఖచ్చితంగా నిజం, రంగులు-పూసుకున్న చిన్న యెజెబెలులు. చూశారా?

177 అయితే దేవుడు మిమ్మల్ని అభివృద్ధి చేస్తాడు. "ఏంటీ, ఆయన నన్ను ఆశీర్వదిస్తాడు" అని అంటారు. నేను దానిని సందేహించను. ఆయన బిలామును కూడా, ఆశీర్వదించాడు. చూశారా? ఖచ్చితంగా ఆయన ఆశీర్వదిస్తాడు. మీరు ఆయనయొక్క పరిపూర్ణమైన చిత్తములో కాదు గాని, ఆయనయొక్క అనుమతిపూర్వకమైన చిత్తములో నడుస్తున్నారు. దేవుడు నిన్ను ఆశీర్వదించినంత మాత్రాన, ఆయన తన మనస్సును మార్చుకోడు.

ఆయన ఇశ్రాయేలీయులను సరిగ్గా అక్కడే నలభై సంవత్సరాలుగా ఆశీర్వదించాడు. వారేమి చేశారు? భార్యలను పెళ్ళిళ్ళు చేసుకున్నారు, కుటుంబాలను ఏర్పరచుకున్నారు, బిడ్డలను ముద్దు పెట్టుకున్నారు, వారి దశమభాగాలు చెల్లించారు, అక్కడే జీవించారు. మరియు దేవుడు అరణ్యములో వారిని ఆశీర్వదించాడు, స్థిరముగా, మన్నాతో వారిని పోషించాడు. మరియు వారిలో ప్రతియొక్కరు నశించిపోయారు, ఎందుకనగా వారు ఆయనయొక్క అసలైన, అనుమతి...ఆయనయొక్క అసలైన చిత్తమును, ఆయనయొక్క వాక్యమును ఎన్నడూ గైకొనలేదు. వారు ఆయనయొక్క అనుమతిపూర్వకమైన మార్గమును తీసుకున్నారు.

178 వెళ్ళండి, కానీ, మీరు గుర్తుంచుకోండి, వారు కాదేషు నుండి బయలుదేరినప్పుడు, వారు ఇక ఎంతమాత్రమూ ముందుకు ప్రయాణించలేదు. వారు కేవలం అరణ్యములో, అటూ ఇటూ తిరిగినారు. అసలైతే, వారు, దాని తర్వాత, వారు రెండు రోజుల్లో వాగ్దాన దేశములో ప్రవేశించియుండేవారు. మరి వారు నలభై సంవత్సరములు ప్రయాణము చేశారు, మరియు అసలైన వాక్యము మీద నిలబడినట్టి, యెహోషువా మరియు కాలేబు తప్ప వారిలో ప్రతి ఒక్కరూ చనిపోయారు.

179 ఓ దేవా, మాకు సహాయము చేయుము. దేవుడు తన చిత్తమును మార్చుకోడు. ఆయన తన మనస్సును మార్చుకోడు, అయితే ఆయన మిమ్మల్ని ఆశీర్వదిస్తాడు.

నిశ్చయంగా, ఆయన బిలామును ఆశీర్వదించాడు. మరియు ఆ దిగువన అతడు అక్కడ ఏమి చేశాడు? అతడు సర్వసమాజమును పాడుచేశాడు. చూడండి, మీరు ఆయన చెప్పిన దానిపై నిలబడవలసియున్నారు. ఆయన తన అసలైన ప్రణాళికను ఎన్నడూ మార్చుకోలేదు.

180 ఇప్పుడు మీరు చూడగోరితే, ఈనాడు రంగములోనున్న బిలాములను చూడండి. కేవలం చుట్టూ చూడండి. అభివృద్ధి చెందడం, భాషలలో మాట్లాడటం, నిశ్చయంగా, దేవుని వరమును లాభము కోసం ఉపయోగించడం, ప్రతీది, నిశ్చయంగా జరుగుతున్నాయి. అయితే అది వారి చెడిపోయిన బోధవలన దేవునియొక్క సంఘమంతటిని అపవిత్రపరుస్తుంది. అది నిజం.

ఒకరు నాతో ఇట్లన్నారు, అతడు ఇట్లన్నాడు, "నీవు దీనిని దేనికొరకు చేస్తున్నావు? నీవు దానిని ఎందుకని చేస్తున్నావు?"

"అది సత్యమని నీవు నమ్మవా?" అని నేనన్నాను.

181 "ఓ, అవును. కానీ," అతడు ఇట్లన్నాడు, "ఏమిటో నీకు తెలుసా? అది నీ పని కాదు. నీవు రోగుల కొరకు ప్రార్థన చేయడానికి ఉన్నావు. నీవు ఒక ప్రవక్తవని వారు నమ్ముతున్నారు. ఏంటి, నీవు ఆ స్త్రీలకు, మరియు ఆ పురుషులకు, దీనిని, దానిని, ఆ మరొకదానిని ఎలా చేయాలో బోధించవచ్చు కదా."

"వారు కనీసం అ ఆ ఇ ఈ లనే నేర్చుకోనప్పుడు, నీవు వారికి ఆల్జీబ్రాను ఎలా నేర్పగలవు? హహ్? హహ్? వారు కనీసం ప్రాథమిక విషయాలనే తీసుకోనప్పుడు నీవు వారికి ఆ సంగతులను ఎలా బోధించగలవు?" చూశారా? మీరు వెనుకకు తిరిగి వచ్చి మరియు మీరు ఎక్కడ ప్రారంభించారో, లేదా మీరు ఎక్కడ వదిలిపెట్టారో, అక్కడే మొదలుపెట్టవలసియున్నారు, మరియు దేవునియొక్క ప్రతి వాక్యమును తీసుకోవలసియున్నారు.

182 కేవలం ఈనాడు రంగములలో దానిని చూడండి. బిలాము దేవునియొక్క సంఘములోనికి, ఒక వేశ్యను వివాహము చేసినట్లుగా, దేవునియొక్క సంఘములోనికి ఒక వేశ్యను వివాహము చేసినట్లుగా, ఆ విధముగానే ఈనాడు ఈ అబద్ధ బోధకులు మీకు చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. వారు ఈ సంఘసంస్థలలో ప్రతిదానిని మరియు ఈ ప్రజలను ప్రకటన 17లోని వేశ్యకు వివాహము చేయబోతున్నారు. వారి బిలాము బోధ ఈనాడు అంతటకూ వెళ్ళి, మరియు "మనము ఒక్కటే. మనమంతా క్రైస్తవులమే," అని చెప్తుంది. మరియు యాజకులు మరియు పోపులు, మరియు ఇంకేంటి, అందరూ రాజీపడుతూ దీనిని చేస్తున్నారు.

183 బోధకుడు ఇట్లన్నాడు...నాకు కూడా ఒక పెంతెకొస్తు బోధకుడు తెలుసు, వారందరు, ఇప్పుడు గుండ్రటి కోషేరును ఇవ్వడం మొదలుపెట్టారు. దాని అర్థం, అష్తారోతు, ఆ "చంద్ర-దేవత," ఒక కోషేరు అప్పమైయున్నది. ఇట్లంటారు, "ఒకవేళ అది నీ మనసాక్షిని గాయపరిస్తే, నీ కళ్ళు మూసుకొని దానిని తీసుకో." కళ్ళు మూసుకోవాలా? ఒక గుండ్రని అప్పము, దాని అర్థము ఏమిటి? మనము ఒక విరువబడిన శరీరమును, విరువబడిన, యేసుక్రీస్తును తీసుకుంటున్నాము; ఒక గుండ్రటి చంద్ర-దేవతయైన, అష్తారోతును కాదు, ఇప్పుడు ఆ స్థానము మరియకు ఇవ్వబడినది. మరియు చంద్ర-దేవుని కొరకు, దేవుడు కాదు, దేవత

కొరకు, రోముయొక్క కోషేరు అప్పము ఇంకను గుండ్రముగానే ఉన్నది. మనకు ఒక విరువబడిన కోషేరు ఉన్నది, నిశ్చయంగా. ఓ!

184 కాబట్టి ఇప్పుడు ప్రకటన 17లోని ఆ గొప్ప వేశ్య, మరి ఈ బిలాము బోధకులు వారి యొక్క అబద్ధ సిద్ధాంతముతో, సంఘమును అటువంటి ఒక గందరగోళములోనికి వివాహము చేస్తున్నారు. అయితే అంత్యకాలములో అది తుది పరీక్షకు వచ్చినప్పుడు దానిని గమనించండి, ఇప్పుడు దాని బలహీనతను చూడండి. తొమ్మిది వందల ఎన్నో భిన్నమైన సంఘసంస్థలు ఉన్నాయి, ఒకటి ఒక వైపునకు, మరియు ఒకటి మరొక వైపునకు లాగుతున్నాయి. వారి మధ్య ఎటువంటి ఐక్యత లేదు. మరియు వారు ఐక్యతను తీసుకురాడానికి ప్రయత్నిస్తున్నారు; అయితే దాని వెనుక దేవుని వాక్యము, దేవునియొక్క అసలైన ప్రణాళిక లేదు. వారు ఒక రాజకీయము ద్వారా మరియు ఒక సంఘసంస్థ ద్వారా దానిని చేస్తున్నారు.

దేవుడు తన మనస్సును మార్చుకోడు. ఆయన సరిగ్గా ఆయనయొక్క వాక్యముతోనే నిలబడతాడు. "భూమ్యాకాశములు గతించును గాని, నా మాటలు గతించవు," అని ఆయన చెప్పాడు. అది నిజము. ఆయన సరిగ్గా తనయొక్క అసలైన వాక్యముతో నిలబడతాడు. ఓ, మై!

185 సరిగ్గా వారు చేసినట్లే, మీరు ఇంకను దానికి వ్యతిరేకముగా తర్కించినా గానీ, మరియు కేవలం...చేయవలసినది ఒకే ఒక్కటి ఉన్నది. ఆయన దానిని మార్చడు. కేవలం నమ్మండి. ఎందుకంటే, ఆకాశము మరియు భూమి రెండును గతించును; ఆయనయొక్క వాక్యము ఎన్నడు గతించదు. చూశారా?

186 మీరు దేనిలోనికి వివాహము చేయబడుతున్నారో మీరు చూస్తున్నారా? రాజకీయాలను మరియు తదితరమైనవాటిని, సంఘములో రాజకీయము ద్వారా సంఘమును ఏ విధంగా ఐక్యము చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారో చూస్తున్నారా? మనము క్రీస్తుకు రాజకీయాల ద్వారా జతపరచబడము.

మనము సంఘమునకు, క్రీస్తుకు జతపరచబడేది, పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారాయైయున్నది. మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును మీరు తెలుసుకునే మార్గము ఏమిటంటే, మీలో ఉన్న ఆత్మ దేవునియొక్క ప్రతి వాక్యమును సత్యమైనదిగా గుర్తిస్తుంది. అది నిజము. "ఏలయనగా ఎవడైనను దానిలోని ఒక్క మాటను తీసివేసినా, లేదా దానికి ఒక్క మాటను కలిపినా, జీవగ్రంథములో నుండి అతని భాగము తీసివేయబడుతుంది."

187 అయినను, "అతడు అభివృద్ధి చెందుతాడు," అని మీరంటారు. కానీ అభివృద్ధి వలన మీరు దానిని నమ్మలేరు. మీరు అభివృద్ధిని బట్టి దేవుని అనుగ్రహమును అంచనా వేయలేరు. లోకము కూడా అభివృద్ధి చెందుతుంది. దాని ద్వారా బిలాము అభివృద్ధి చెందాడు.

కానీ, సహోదరుడా, మీరు దేవుని అనుగ్రహమును ఆయనయొక్క వాక్యము ద్వారానే అంచనా వేయగలరు. ఆయన తన వాక్యమును నిలబెట్టుకుంటాడు మరియు అది సత్యమని గుర్తింపజేస్తాడు. కాబట్టి, స్నేహితుడా, గుర్తుంచుకో, నీవు బ్రతికినంతకాలం, దీనిని నీవు ఎన్నడూ మర్చిపోకు: దేవుడు తన మనస్సు మార్చుకోడు. అయినను, ఆయన ఆశీర్వదిస్తాడు. ఆయనయొక్క

అనుమతిపూర్వకమైన చిత్తము చొప్పున వెళ్ళడానికి ఆయన నీకు అనుమతిస్తాడు, కానీ ఆయన తన మనస్సును మార్చుకోడు. ఆయన తన ప్రణాళికను మార్చుకోడు. నీ కోసం, ఆయన తన వాక్యమును మార్చుకోడు. లేదు, అయ్యా.

మారవలసినది నువ్వు. నీవు దేవునియొక్క వాక్యమును నీ అనుభవానికి సరితూగేటట్లు చేయలేవు; నీవు నీ అనుభవాన్నే దేవునియొక్క వాక్యమునకు సరితూగేటట్లు చేయవలసియున్నావు. చూడండి? మీరు ఆ విధంగానే చేయవలసియున్నారు...

"సరి, నేను ఒక మంచి వ్యక్తిని. దేవుడు *దీనిని, దానిని*, లేదా ఆ మరొకదానిని చేస్తాడు," అని మీరంటారు. కానీ నీవు ఆయన వాక్యమును పాటిస్తున్నావా? "ఓ, సరి, నేను నీకు చెప్తున్నా కదా, అది కేవలం...అది కాదు." మంచిది, ఎక్కడో ఏదో తప్పున్నది. దేవుడు చేయబోతున్నాడు...అవును, ఆయన నిన్ను అభివృద్ధి చేస్తాడు. నిశ్చయంగా, ఆయన నిన్ను...

188 ఎవ్వరూ వద్దనలేనంతగా సంఘుశాఖలు వర్ధిల్లుతున్నాయి! వారు తమ గుడారములను, ఆ పెద్ద, చక్కని సంఘములను, మరియు సమస్తమును, దేశమంతటా విస్తరింపజేస్తారు. వారు ధనవంతులైయున్నారు, మరియు డబ్బు కుమ్మరించబడుతున్నది, మరియు ప్రతిచోట నుండి సభ్యులు వస్తున్నారు. "లోకముయొక్క సంపదలు, మరియు చివరకి మనుష్యుల ప్రాణములు కూడా ఆమెలో కనుగొనబడినవని," బైబిలు గ్రంథము చెప్పలేదా, ఆ విషయమంతటికీ, రాజకీయాలకు మరియు సంఘుసంస్థలకు తల్లియైయున్న ఈ పాత వేశ్యలో, ప్రతీది కనుగొనబడినదని చెప్పలేదా?

189 కానీ దేవునియొక్క చిన్న గుంపు, ఆయనయొక్క వాక్యమునకు కేంద్రీకృతమైన, ఆయనయొక్క వధువైయున్నది. ప్రియమైన పరలోకపు తండ్రి మిమ్మల్ని సరిగ్గా అక్కడే స్థిరపరచి ఉంచును గాక. మీరు ఆ వాక్యము నుండి ఎన్నడూ కదలకండి.

మీరు దీవించబడవచ్చును, మీరు...దేవుడు మీ రోగులను స్వస్థపరచవచ్చును. ఆయన జబ్బుతోనున్న మీ బిడ్డను స్వస్థపరచవచ్చును. ఆయన మీ భర్తను, భార్యను స్వస్థపరచవచ్చును. ఆయన మీ తల్లిని, లేదా ఇంకెవరినైనా స్వస్థపరచవచ్చును. ఆయనయొక్క ఆత్మలో మీరు గెంతవచ్చును, మరియు పైకి-మరియు-క్రిందికి నాట్యమాడవచ్చును.

గుర్తుంచుకోండి, వర్షము నీతిమంతుల మీదను మరియు అనీతిమంతుల మీదను, ఒకే విధంగా కురుస్తుంది. కానీ ఆ విత్తనము అక్కడ ఉన్నప్పుడు, అది నియమించబడియుంటుంది లేదా అది నియమింపబడియుండదు. మరియు అది గనుక నియమించబడియుంటే, అది...అది ఒక గోధుమయైనట్లైతే, అది గోధుమలనే ఉత్పత్తి చేయవలసియున్నది. అది గనుక దేవునియొక్క వాక్యమైనట్లైతే, అది దేవునియొక్క వాక్యమునే ఉత్పత్తి చేయవలసియున్నది. అది కానట్లైతే, సరి, అప్పుడు అది కాదు. చూశారా? మీకు అది ఇప్పుడు అర్థమైందా?

190 ప్రభువు మిమ్మల్ని దీవించును గాక. నేను తొమ్మిది గంటలకు ముగిస్తానని నేను ఇక్కడ మీతో చెప్పాను, కానీ ఇదిగో ఇప్పుడు ఇరువై నిమిషములు తక్కువ పది అవుతున్నది. మీలో అనేకమంది, చాలా దూరం వెళ్ళవలసియున్నది. నేను

మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మరియు ఈ విధంగా నేను మిమ్మల్ని ఉంచడానికి కారణం, నేను మీ పట్ల కఠినముగా ఉండాలని కాదు, కానీ నేను మిమ్మలని ప్రేమిస్తున్నాను గనుకనైయున్నది. మరియు నాకు తెలిసినది ఏది కూడా, నేను చెప్పకుండా దాచుకోను; నేను మీకు సత్యమునే చెప్తాను.

191 బయట నేను వెళ్ళే స్థలములలో జరిగే కూడికలలో, నేను ఈ వర్తమానములను ప్రసంగించడాన్ని మీరు ఎన్నడూ వినరు. లేదు, ఈ ఆలయానికి వస్తానని, నేను మీకు వాగ్దానం చేశాను. నేను నా వర్తమానాలను బోధించేది సరిగ్గా ఇక్కడనుండియేయై యున్నది. ప్రభువు నాకు అనుగ్రహించినవాటిని, ఇక్కడ ఇంకా మూడు లేదా నాలుగిటిని కలిగియున్నాను, వాటిపై నేను లేఖనములను కలిగియున్నాను, నేను వాటిని ఇక్కడ కాకుండా వేరే ఎక్కడ బోధించడానికి ధైర్యము చేయను. ఇక్కడనుండే దేవునియొక్క వాక్యము బయలువెళ్ళడం ప్రారంభమైనది. మరియు, దేవుడు దానిని మార్చేవరకు, నేను సరిగ్గా ఇక్కడే ఉండి మరియు సరిగ్గా ఇక్కడే దానిని తీసుకొనివస్తాను. అది నిజం.

అక్కడ బయట కూటములలో, నేను రోగుల కొరకు ప్రార్థిస్తాను, మరియు అటువంటివన్నీ చేస్తాను; మరియు, ఒక వైపు, గొర్రెలు దానిని వినేటట్లు, విషయాలను పరోక్షంగా చెప్తాను. అది దేని గురించి చెప్పబడుతుందో వారికి తెలుసు. మరో విధంగా చెప్పాలంటే, అది కేవలం కొక్కెము మీద ఉన్న ఎరవంటిదే, మీరు చూడండి. ఆత్మ వివేచనలో, దేవుడు ఎరిగియుంటాడని, ప్రజల హృదయములను ఎరిగియుంటాడని, మరియు ఈ కార్యములను చేస్తాడని చూపించడానికి ప్రయత్నిస్తూ నేను సూచనలను చూపిస్తాను. అది కేవలం ప్రజలను కుదపడానికి, ఒక సువార్తపరమైన వరమైయున్నది.

మొదటి విషయమేమిటో మీకు తెలుసా, ఒక టేపు వారి ఇంటిలో పడుతుంది. ఇక, దాంతో తేలిపోతుంది. అతడు ఒక గొర్రెయైనట్లైతే, అతడు దానిని వెంటనే స్వీకరిస్తాడు. అతడు ఒక మేకయైతే, అతడు ఆ టేపును బయటకు తన్నివేస్తాడు. హహ్. ["మరియు, మనల్ని కూడా," అని సహోదరుడు బెన్ బ్రయంట్ అంటున్నాడు.—సంపా.] మీరు చూశారా, అది..."మరియు మనల్ని కూడా," అది నిజమే, బెన్. అది, అది ఖచ్చితంగా వాస్తవం. బెన్ కు కొంత అనుభవమైనది. సరే. మంచిది, అది నిజం.

192 మీరు ఆయనవారైనందుకు మీకు ఆనందంగా లేదా? మీకు సంతోషంగా లేదా? చాలా కాలం క్రితం, మనం ఒక చిన్న పెంతెకొస్తు పాటను పాడుతుండేవారము, ఏదంటే:

ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో
సంతోషంగా ఉంది;
ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో
సంతోషంగా ఉంది;
యేసు గనుక కార్యము చేయకపోతే, నేను ఎక్కడ
ఉండేవాడినో?
ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో
సంతోషంగా ఉంది.

ఓ, ప్రభువు నన్ను బయటకు తీసుకువచ్చినప్పటి నుండి నేను ఆనందంగా ఉన్నాను;
ప్రభువు నన్ను బయటకు తీసుకువచ్చినప్పటి నుండి నేను ఆనందంగా ఉన్నాను;
యేసు గనుక కార్యము చేయకపోతే, నేను ఎక్కడ ఉండేవాడినో?
ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.

ప్రభువు నన్ను బయటకు తీసుకువచ్చినప్పటి నుండి నేను కేకలు వేస్తున్నాను;
ప్రభువు నన్ను బయటకు తీసుకువచ్చినప్పటి నుండి నేను కేకలు వేస్తున్నాను;
యేసు గనుక కార్యము చేయకపోతే, నేను ఎక్కడ ఉండేవాడినో?
ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.

మహిమ! మీకు సంతోషంగా లేదా?

మీకు సంతోషంగా లేదా...

మనం దానిని పాడుదాం.

ప్రభువు నిన్ను బయటకు తెచ్చినందుకు నీకు ఆనందంగా లేదా?
ప్రభువు నిన్ను బయటకు తెచ్చినందుకు నీకు ఆనందంగా లేదా?
యేసు గనుక కార్యము చేయకపోతే, నేను ఎక్కడ ఉండేవాడినో?
ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.

ప్రభువు నన్ను బయటకు తెచ్చినప్పటి నుండి నేను పాడుతూనే ఉన్నాను;
ప్రభువు నన్ను బయటకు తెచ్చినప్పటి నుండి నేను పాడుతూనే ఉన్నాను;
యేసు గనుక కార్యము చేయకపోతే, నేను ఎక్కడ ఉండేవాడినో?
ప్రభువు నన్ను బయటకు తెచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది.

దాని విషయమై మీకు సంతోషంగా లేదా? అలాగైతే మనము వెలుగులో నడిచెదము. ఆ పాట మీకు తెలుసా?

మనము వెలుగులో నడిచెదము, అది అందమైన వెలుగు,

కనికరపు మంచు బిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము;
ఆ వెలుగు రాత్రింబగళ్ళు మన చుట్టూ ప్రకాశిస్తుంది,
ఓ, యేసే, లోకమునకు వెలుగైయున్నాడు.

మీరు దానిని ఇష్టపడటం లేదా? మనము మరలా దానిని పాడుదాము.

మనము వెలుగులో నడిచెదము, అది అందమైన వెలుగు,
కనికరపు మంచు బిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము;
ఆ వెలుగు రాత్రింబగళ్ళు మన చుట్టూ ప్రకాశిస్తుంది,
ఓ, యేసే, లోకమునకు వెలుగైయున్నాడు.

ఇది సూర్యోదయమైయున్నది!

వెలుగు సంబంధులైన భక్తులారా ప్రకటించుడి,
యేసే, లోకమునకు వెలుగైయున్నాడు;
ఆయన నామములోనే సత్యము మరియు కనికరములున్నవి,
యేసే, ఆ వెలుగు...

ఇప్పుడు మనము దానిని పాడుచుండగా మన చేతులను పైకెత్తుదాము.

ఓ, మనము ఈ వెలుగులో నడిచెదము, అది అందమైన వెలుగు,
కనికరపు మంచు బిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము;
రాత్రింబగళ్ళు మన చుట్టూ ప్రకాశిస్తుంది,
యేసే, లోకమునకు వెలుగైయున్నాడు.

ఒకరితో ఒకరు కరచాలనము చేయండి.

ఓ, కనికరపు మంచు బిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము;

మీరు వెలుగుసంబంధులైన పిల్లలైయున్నందుకు మీకు ఆనందముగా లేదా? కుమారుడు లేచియున్నాడు.

...రాత్రింబగళ్ళు మన చుట్టూ ప్రకాశిస్తుంది,

"చిన్నపిల్లలారా, ఒకరినొకరు ప్రేమించుకొనుడి."

ఓ, మనం వెలుగులో నడిచెదము, అది ఒక అందమైన వెలుగైయున్నది...(ఆయన వాక్యము ప్రత్యక్షపరచబడుటయైయున్నది.)
కనికరపు మంచు బిందువులు ప్రకాశవంతముగా ఉన్న చోటుకు వచ్చెదము,
రాత్రింబగళ్ళు సరిగ్గా మన చుట్టూ ప్రకాశిస్తుంది,
అది యేసేయైయున్నాడు, వాక్యముయొక్క వెలుగైయున్నాడు.

మీరందరూ దానిని నమ్ముతున్నారా?

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఆ అందమైన, అందమైన సీయోనుకు సాగిపోతున్నాము;
మనము సీయోనుకు సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

ఓ, మనము సీయోనుకు సాగిపోతున్నాము,

మన దేవుని ఎన్నడూ ఎరుగనివారు
మౌనముగా ఉందురు గాక;
కానీ పరలోకపు రాజుయొక్క పిల్లలు,
కానీ పరలోకపు రాజుయొక్క కుమారులు,
వారి ఆనందాన్ని లోకమంతటా చాటిచెప్పుదురు గాక,
వారి ఆనందాన్ని లోకమంతటా చాటిచెప్పుదురు గాక.

ఏలయనగా మనము సాగిపోతున్నాము...(మహిమ!)
ఆ అందమైన, అందమైన సీయోనుకు సాగిపోతున్నాము;
ఓ, మనము సీయోనుకు సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

ఓ, మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఓ, అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను యొద్దకు పైకి సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

193 మీ చేతిరుమాళ్ళను బయటకు తీయండి. కేవలం ఒక్క నిమిషం, మీ చేతిరుమాళ్ళను బయటకు తీయండి. మనము ప్రభువునకు ఒక అల్లాడింపబడు నైవేద్యమును అర్పించుదాము. అది ఒక పన కాదు, అయితే వారు పౌలుయొక్క శరీరము నుండి, చేతిరుమాళ్ళను మరియు మొదలగువాటిని తీసుకున్నారు, చూడండి.

ఓ, మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఓ, అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను యొద్దకు పైకి సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

ఓ, మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఓ, అందమైన, అందమైన సీయోను;
మనము సీయోను యొద్దకు పైకి సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

194 ఆమేన్! ఓ, అది మీకు మంచి అనుభూతిని కలిగించడంలేదా? రోమా సర్కస్ లోనికి వెళ్ళబోతుండగా, ఆ కొండ పైకి ఎక్కి, మీకు తెలుసు కదా, ఆ చిన్న వాలు దారిగుండా, ఆ సింహాల బోనులోనికి వెళ్తున్న, ఆ పురాతన పరిశుద్ధులను నేను ఊహించగలుగుతున్నాను.

ఓ, మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఈ అందమైన, అందమైన సీయోనుకు సాగిపోతున్నాము;
మనము సీయోనుకు పైకి సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

సీయోను భూములు వేలకొలది మధుర ఫలాలను
సమృద్ధిగా ఇస్తాయి
మనము ఆ పరలోక సింహాసనమును చేరడానికిముందు,
మనము ఆ పరలోక సింహాసనమును చేరడానికిముందు,
లేదా ఆ బంగారు వీధులలో నడవడానికిముందు,
లేదా ఆ బంగారు వీధులలో నడవడానికిముందు అయ్యున్నది.

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
అది అందమైన, అందమైన సీయోను;
మనము సీయోనుకు సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

195 నేను చెప్పేది తిరిగి చెప్పండి:

ప్రభువైన దేవా, నన్ను నేను నీకు నూతనముగా అర్పించుకుంటున్నాను. సమస్తమైన దుర్నీతినుండి నన్ను శుద్ధునిగా చేయుము. నీ వాక్యములో నాకున్న సమస్త సందేహాలనుండి నన్ను శుద్ధునిగా చేయుము. ఈ ఈస్టరు మొదలుకొని, క్రీస్తుయేసులో నన్ను ఒక నూతన సృష్టిగా ఉండనిమ్ము. నా హృదయములో, నీ వాక్యమును, కలిగియుండనిమ్ము. అది నా పాదములకు దీపమై నా త్రోవకు వెలుగైయుండును గాక. ఇప్పటినుండి నేను నిన్ను వెంబడిస్తాను. యేసు నామములో. ఆమేన్.

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
ఓ, అందమైన, అందమైన సీయోను;
మనము సీయోనుకు సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణమునకు సాగిపోతున్నాము.

196 అది మీకు మంచి అనుభూతిని ఇవ్వడంలేదా? మన హృదయములలో మనము మృతులలోనుండి పురిగొల్పబడి, సజీవులుగా చేయబడ్డామని ఎరిగియుండి, మనల్ని మనము నూతనముగా అర్పించుకున్నాము. అది మీకు మంచి అనుభూతిని ఇవ్వడంలేదా? మై, ఓ, మై! తరించిపోని ప్రేమతో, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను.

వినండి. "ఒకరినొకరు ప్రేమించుకోండి. ఏలయనగా మీకు కనబడుతున్న మీ సహోదరుణ్ణి మీరు ద్వేషించి, మరియు మీకు కనబడని దేవుడిని, మీరు ప్రేమిస్తున్నారని చెప్పలేరు." చూశారా? కాబట్టి ఒకరినొకరు ప్రేమించుకోండి.

పిదప, మీరు ఒకరినొకరు సేవించుకొనుచుండగా, మీరు దేవుడిని సేవిస్తారు. అది నిజమేనా? "తమలో పురిగొల్పేశక్తిని కలిగియున్న ఈ మిక్కిలి అల్పులైనవారికి మీరు చేసితిరి గనుక, మీరు దానిని నాకును చేసినట్లే."

"నీవు అక్కరలో ఉండుటను మేమెప్పుడు చూశాము? నీవు చెరసాలలో ఉండగా మేమెప్పుడు నీ యొద్దకు వచ్చాము? ఇవన్నీ మేమెప్పుడు చేశాము?"

"వారికి మీరేమి చేశారో, దానిని మీరు నాకు చేసినట్లే."

197 అది అద్భుతంగా లేదా? నేను ఆయనను ప్రేమిస్తున్నాను, మీరు ప్రేమించడంలేదా?

198 ఓ, మీకు కేవలం మరొక్క నిమిషము ఉందంటే, మనం పాడవలసిన పాట మరొకటి ఉన్నది. ఓ, మంచిది, మనము దానిని తీసుకుందాం. మంచిది, మంచిది, అయ్యా. ఓ! *యేసు నామమును మీతో తీసుకొనివెళ్ళండి.* స్నేహితులారా, దానిని మర్చిపోవద్దు. ఇప్పుడు అందరమూ దానిని పాడుదాము. ప్రతి యొక్కరము, ఇప్పుడు కలిసి, ఒక్క పెద్ద హృదయంతో, దానిని ఆయనకు అర్పించుదాము. మనలో ఉన్నదానంతటితో, దానిని పడుదాము.

యేసు నామమును నీతో తీసుకొనివెళ్ళు,
దుఃఖములో మరియు శ్రమలోనున్న బిడ్డా;
అది నీకు ఆనందమును మరియు ఆదరణను ఇస్తుంది,
నీవు వెళ్ళు ప్రతి చోటుకి దానిని తీసుకొనివెళ్ళు.

శ్రేష్ఠమైన నామము, ఓ ఎంత మాధుర్యము!
భువిలోని నిరీక్షణ మరియు పరలోక ఆనందము;
శ్రేష్ఠమైన నామము, ఓ ఎంత మాధుర్యము!
భువిలోని నిరీక్షణ మరియు పరలోక ఆనందము.

199 ఇప్పుడు గుర్తుంచుకోండి, హింస ఉపద్రవముల వేడి గాలులు వీస్తుండగా, ప్రతి వైపున అపవాది సవాలు చేస్తుండగా, నా కొరకు ప్రార్థించండి, రాత్రింబగళ్ళు మీరు నా కొరకు ప్రార్థిస్తున్నారని నేను జ్ఞాపకముంచుకుంటాను మరియు నేను మీ కొరకు ప్రార్థిస్తాను.

మీ మంచి కాపరియైన, సహోదరుడు నెవిల్ పక్షమున, మరియు సహకార సంఘకాపరియైన సహోదరుడు క్యాప్స్ పక్షమున నిలబడండి. వారి మాట వినండి. వారు మీకు జీవ వాక్యమును బోధిస్తారు. నేను దానిని నమ్ముతున్నాను. నేను దానిని నమ్మనట్లైతే, నేను నిశ్చయంగా వారిని ఇక్కడ కలిగియుండేవాణ్ణి కాదు. ఖచ్చితంగా నేను ఇక్కడ ఉండనివ్వను. వారు వర్తమానము నమ్ముతున్నారని, మరియు వారికి తెలిసినంత ఉత్తమముగా దానితో నిలబడుతున్నారని నేను నమ్ముతున్నాను, మరియు నేను ఆ ఇద్దరిని నమ్ముతున్నాను. వారితో నిలిచియుండండి. తమ ప్రాంతములలో సమావేశములను కలిగియున్న, ఈ ఇతర సహోదరులు, ఈ రాత్రి ఇక్కడ నిలబడినవారు, మీరు గనుక వారి

పరిసరాలలో ఉన్నట్లైతే, వారి పక్షమున నిలబడండి. ఈ రాత్రి, వారు ఇక్కడికి దేనికోసం వచ్చారో మీరు విన్నారు.

యేసు నామమును నీతో తీసుకొనివెళ్ళు,
ప్రతి ఉచ్చు నుండి కాపాడే ఒక కవచముగా తీసుకొనివెళ్ళు;
(దీనిని వినండి.)
శోధనలు నిన్ను చుట్టుముట్టినప్పుడు,
కేవలం ప్రార్థనలో ఆ పరిశుద్ధ నామమును ఉచ్ఛరించు.

శ్రేష్ఠమైన నామము (శ్రేష్ఠమైన నామము), ఓ ఎంత మాధుర్యము! (ఓ ఎంత మాధుర్యము!)
నిరీక్షణ...

ప్రియమైన దేవా, ఈ ప్రజలను స్వస్థపరచుము. తండ్రీ, యేసు నామములో నేను ప్రార్థిస్తున్నాను. ప్రభువా, దానిని దయచేయుమని, నేను ప్రార్థిస్తున్నాను.

...ఓ ఎంత మాధుర్యము!
భువిలోని నిరీక్షణ మరియు పరలోక ఆనందము.

మనము కలుసుకునేవరకు! మనము కలుసుకునేవరకు!
యేసు పాదములచెంత మనము కలుసుకునేవరకు;
మనము కలుసుకునేవరకు! మనము కలుసుకునేవరకు!
మనము మరలా కలుసుకునేవరకు దేవుడు మీకు తోడైయుండును గాక.

ఇప్పుడు మనము తలలు వంచుకుందాము.

[*దేవుడు మీకు తోడైయుండును గాక* అనుదానిని సహోదరుడు బ్రెన్హామ్ గారు రాగం తీస్తున్నారు—సంపా.] ఓ దేవా, మాతో ఉండుము. ప్రభువా, మాకు సహాయము చేయుము.

...మనము యేసు పాదములచెంత కలుసుకునేవరకు!
(మనం కలుసుకునేవరకు!)
మనము కలుసుకునేవరకు, మనము కలుసుకునేవరకు!
మనము మరలా కలుసుకునేవరకు దేవుడు మీకు తోడైయుండును గాక.

200 అది నిజముగా నా ప్రార్థనయైయున్నది. మనము తిరిగి కలుసుకునేవరకు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక! ఇప్పుడు, మన ప్రశస్తమైన సహోదరుడు నెవిల్, అతడు కోరినట్లైతే, ఈ చక్కని సమూహానికి వీడ్కోలునివ్వమని నేను అడుగబోతున్నాను.

మీలో ప్రతియొక్కరినీ, దేవుడు ప్రేమిస్తున్నాడు. మీవంటి ప్రజలను కలిగియున్నందుకు నేను కృతజ్ఞుడనైయున్నాను. నా వర్తమానమును నమ్మడానికి ఎవ్వరూ లేనట్లైతే, నా వర్తమానము వలన ఉపయోగమేమిటి? మరియు ఇక్కడ దాని కొరకు, మనము కలిగియున్న ఈ వర్తమానము కొరకు, మరణించేవారు కూడా ఉన్నారు. మీలో ప్రతియొక్కరికి, దేవుడు సహాయము చేయును గాక. నా ప్రార్థనలు మీతో ఉంటాయి. నా ఆశీర్వాదములు మీలో ప్రతి ఒక్కరికి

తోడుగా ఉంటాయి. ఆ పునరుత్థానములో మీరు ఒక భాగమని మీరు ఎన్నడూ మర్చిపోకుందురు గాక. ఆ పురిగొల్పేశక్తి ఇప్పుడు మీలోనే ఉన్నది. అదంతా పరిష్కరించబడినది. మీరు దేవుని బిడ్డయైయున్నారు.

సహోదరుడు నెవిల్ వీడ్కోలు ఇచ్చేవరకు, మనము తలలు వంచుకుందాము. మరియు దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

65-0418E దేవుడు తన వాక్యవిషయములో
ఎన్నడైనా తన మనస్సు మార్చుకుంటాడా?

బ్రాన్‌హాం టెబర్నకల్

జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

Voice Of God Recordings, India Office
19 (New No: 28) Shenoy Road, Nungambakkam
Chennai 600 034, India
044 28274560 • 044 28251791
india@vgroffice.org

Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోమ్ ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

Voice Of God Recordings, India Office
19 (New No: 28) Shenoy Road, Nungambakkam
Chennai 600 034, India
044 28274560 • 044 28251791
india@vgroffice.org

Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org